

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 256 పేజీలు: 10+4 వెల: 6.50



కౌన్సిల్ విపక్ష నేతగా మధుసూదనాచారి బాధ్యతలు 2

ఎపిలో అత్త, కోడలు గ్యాంగ్ రేప్ 7


## పార్టీలను ఏకం చేసిన

# అలయ్, బలయ్

**తెలంగాణ సాధనకు ఉపకరించిన గొప్ప కార్యక్రమమని ప్రశంసించిన సిఎం రేవంత్**

**గవర్నర్ దత్తాత్రేయ సారథ్యంలో జరిగిన కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సహా పలువురు గవర్నర్లు, కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నేతలు హాజరు**

**అలయ్-బలయ్ ద్వారా సమైక్యత పెరుగుతోందన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్ (గోషామహల్), అక్టోబర్ 13 ప్రభాతవార్త:** తెలంగాణలో అలయ్, బలయ్ గొప్ప అద్భుతమైన సంస్కృతి స ంప్రదాయమని, అప్పట్లో తెలంగాణ సాధన కోసం దత్తన్న అలయ్,బలయ్ పేరుతో అన్ని పార్టీలను ఏకం చేసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.హర్యానా గవర్నర్ దత్తన్న కుమార్తె విజయ్‌లక్ష్మి, నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన అలయ్, బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 19 సంవత్సరాలుగా హర్యానా గవర్నర్ దత్తాత్రేయ విజయ దశమి మరుసటి రోజు నిర్వహించే అలయ్,బలయ్ కార్యక్రమానికి రావడం పలువురు ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు రావడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణప్రజలకు అతిపెద్ద పండుగ దసరా, దసరా అంటే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వస్తాయన్నారు. మా ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా ఆలయ్‌బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన భాధ్యతఅన్నారు.ప్రేమ,సౌభ్రాతృత్వాన్ని పంచే అద్భుతమైన గొప్ప కార్యక్రమన్నారు. తెలంగాణ సంస్కతిని నలు దిశలా వ్యాపించచడానికి, తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యం అయినప్పుడు పోలిటికల్ జెఏసి ఏర్పాటుకు ఆలయ్ బలయ్ స్ఫూర్తిగా ఉపయోగపడిందన్నారు. అంతరించి పోతున్న సంస్కృతి సంప్రదాయాలను ఆలయ్ బలయ్ ద్వారా దత్తన్న పునరుద్ధరించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతోపాటు వివిధ రాష్ట్రాలకె చెందిన >>2



హైదరాబాద్‌లో ఆదివారం 'అలయ్-బలయ్'లో గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, బండారు దత్తాత్రేయ, సిఎం రేవంత్ తదితరులు

## రెవెన్యూలో 5 వేల

# కొత్త కొలువులు!

**నేరుగా నియామకాల విధానం అమలు**

**వీఆర్వో వ్యవస్థ రద్దుతో తలెత్తుతున్న సమస్యలు**

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా మరో 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రెవెన్యూ శాఖలో ఈ ఉద్యోగాలను కల్పించాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ పోస్టుకు జూనియర్ రెవెన్యూ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ సెక్రటరీ వంటి కొన్ని పేర్లను పరిశీలిస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 10 వేల 54 రెవెన్యూ గ్రామాలు ఉండగా, సగం గ్రామాలకు ఈ రెవెన్యూ అధికారులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో 5వేల మందికి కొత్తగా ఉద్యోగాలు రానున్నాయి. ఇంకో సగం పోస్టులను ఇప్పటికే ఉన్న ఉద్యోగులతో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. కొత్త ఉద్యోగాలు కల్పించడంతో పాటు గత ప్రభుత్వ హయాంలో గ్రామ స్థాయిలో విచ్ఛిన్నమైన రెవెన్యూ వ్యవస్థను తిరిగి గాడిన పెట్టనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు.దీంతో ఆదిశగా ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత >>7



**ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొ. జిఎన్ సాయిబాబా**

# కన్నుమూత

**మృతదేహం నేడు ఆస్పత్రికి అప్పగింత**

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13 ప్రభాతవార్త:** ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, ఉద్యమకారుడు, విద్యావేత్త, రచయిత జి.ఎన్.సాయిబాబా (54) హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. అంతర్గత రక్తస్రావం, పొత్తి కడుపులో వాపుతో బాధపడుతున్న ఆయనకు బిపి పడిపోయి ఎంత ప్రయత్నించినా సాయిబాబా కోలుకోలేకపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిబాబా మరణంలో ధాతృత్వాన్ని నిరూపించుకొంటూ రెండు కళ్ళను ఎల్వీ ప్రసాద్, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రులకు సమర్పించారు. అభిమానుల సందర్శనార్థం మౌలాలిలోని నివాసంలో భౌతికకాయం ఉంచారు. సోమవారం భౌతికకాయాన్ని గాంధీ ఆస్పత్రికి ఇవ్వనున్నారు. నక్సల్స్ లో సంబంధాలు, దేశంపై యుద్ధం చేస్తున్నారన్న >>7

## 20 వేల మె.వా కాలుష్యరహిత

# విద్యుదుత్పత్తికి శ్రీకారం

**పవర్ ప్లాంట్లను ప్రారంభించిన డి.సిఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి**

**వ్యవసాయానికి రూ. 73 వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**



అశ్వారావుపేటలో పవర్‌ప్లాంటును ప్రారంభించిన డి.సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ప్రకృతి వనరులను వినియోగించుకొని కాలుష్యరహితంగా 20వేల మెగావాట్‌ల విదు ్యత్ ఉత్పత్తికి కసరత్తు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఫైనాన్స్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని పామాయిల్ కర్మాగారంలో రూ.36.5కోట్ల వ్యయంతో నిర్మించిన 2.5మెగావాట్‌ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మొట్టమొదటి దసరా పండుగ ఇది అని ప్రజు మంచి విజయాలు పొందే విధంగా ప్రభుత్వం తరపున అండగా ఉంటామని అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ. 73వేల కోట్లు కేటాయించిన ఏకైకరాష్ట్రం తెలంగాణమాత్రమేనని అన్నారు. సౌరవిద్యుత్ ఉత్పత్తికి పైలెట్ ప్రాజెక్టుకింద గ్రామాలను ఎంపికచేస్తామని వెల్లడించారు.అనంతరం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు మాట్లాడుతూ పామాయిల్‌కు పుట్టినిల్లు అశ్వారావుపేట అని అన్నారు. నాడు మాజీ ముఖ్య మంత్రి దివంగత ఎన్‌టిఆర్ 1986లో పామాయిల్ మొక్క నాటగా నేడు దశ దిశలా వ్యాపించిందని అన్నారు. టన్ను పామాయిల్ ధర రూ.20వేలు ఉండేలా దృష్టి పెడతామని అవసరమైతే రాష్ట్రాల అధి నేతలతో కలిసి కేంద్రం దగ్గరకి వెళతామని అన్నారు. ఈ సభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపి బలరామ్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, చైర్మన్‌లు జంగా రాఘవరెడ్డి, మువ్వా విజయబాబు, ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో మరో

# జిఎస్‌టి స్కాం!

**తప్పుడు పత్రాలతో రూ.288 కోట్లు కాజేసిన 350 కంపెనీలు**

**జగిత్యాల కేంద్రంగా సాగిన గోల్‌మాల్**

**సూత్రధారి అయిన జిఎస్టీ సలహాదారు అరెస్టు**

**డీలర్ల నుంచి రూ. 11 కోట్లు రికవరీ**

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిఎస్‌టికి సంబంధించి మరో కుంభకోణం వెలుగు చూసింది. గత జులై నెలలో వెలుగు చూసిన 1400 కోట్ల రూ పాయల స్కాంపై విచారణ ఇంకా ఓ కొలిక్కి రాకముందే తాజాగా జగిత్యాల కేంద్రంగా 288కోట్ల రూపాయల స్కాం రట్టయ్యింది. తప్పుడు పత్రాలతో ఇన్‌పుట్ టా ్యక్స్ క్రెడిట్‌ను 350 కంపెనీల డీలర్లు దోచేశారు. కంపెనీలు తెరిచి, వ్యాపారం చేయకుండానే వ్యాపారాలు చేసినట్లు, కాగితాలపై కాకిలెక్కలు చూపి ఈ మొత్తాన్ని స దరు కంపెనీల డీలర్లు నొక్కేయగా దీనికంతటికి జగిత్యాలకు చెందిన జిఎస్‌టి ట్యాక్స్ కన్సల్టంట్ ఒకతను సూత్రధారిగా జిఎస్‌టి అధికారులు తేల్చారు. సదరు వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు ఈ మొత్తం వ్యవహారంపై పోలీసు శాఖ విచారణ చేబట్టింది. ఈగోల్‌మాల్ వ్యవహారంలో సర్కారు >>2








# మళ్లీ నగరబాట..

**దసరా వేడుకలు ముగియడంతో ప్రయాణికులు తిరుగుముఖం**

**విజయవాడ, వరంగల్ హైవేలపై భారీగా ట్రాఫిక్ జాం**

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి పల్లె నుంచి నగరం బాట పడుతున్నారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు పల్లెలకు తరలి వెళ్లారు. సోమవారం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నుంచి సొంతూళ్ల నుంచి హైదరాబాద్ నగరానికి బయల్దేరిన ప్రయాణికులతో హైవేలతో భారీగా రద్దీ ఏర్పడింది.

ముఖ్యంగా టోల్‌గేట్ల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్‌గేట్ వద్ద ఆదివారం సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో వరంగల్ హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జాం అయింది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టోల్‌గేట్ సిబ్బందితో వాహనదారులు వాగ్వాదానికి దిగడంతో ఆ ప్రాంతంలో పరిస్థితి గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాలు వేగంగా కదిలేలా ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వస్తున్న వాహనాలతో హైవే నిండిపోయింది.

కాగా, ఈ రద్దీ ఆదివారం రాత్రి వరకూ కొనసాగే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, దసరా పండుగ అనంతరం తిరిగి నగరానికి చేరుకునే ప్రయాణికుల కోసం టీజీ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. దసరా పండుగకు ముందుగానే తిరుగు ప్రయాణానికి రిజర్వేషన్ చేసుకుంటే టికెట్ ధరలో 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో ప్రజలు రానుపోను ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకున్నారు. డిస్కౌంట్ రిజర్వేషన్ సదుపాయం సోమవారం వరకు వర్తిస్తుందని టీ ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## గన్‌తో కాల్చుకొని ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

**మహబూబాబాద్ నెహ్రుసెంటర్,అక్టోబర్13,ప్రభాతవార్త:** గన్‌తో కాల్చుకొని స్థానిక గోపాల్‌నగర్ కాలనీకి చెందిన ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్‌మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కలెక్టరేట్‌లో స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న 1990బ్యాచ్‌కు చెందిన ఏ.ఆర్ హెడ్‌కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్ బార్యభర్తలవిబేదాలతో మనస్తాపం చెంది గన్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. అతనికి బార్య వరలక్ష్మి, కుమారుడు సుశాంత్ ఉన్నారు. కాగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.


ఖమ్మం జిల్లాలో మరో కానిస్టేబుల్ ఆత్మహత్య 2

మాజీ మంత్రి, ఎన్సీపి నేత సిద్ధిఖి హత్య 5

ఆఫ్రికా దేశాలలో రాష్ట్రపతి ముర్ము పర్యటన 7



కౌన్సిల్ చైర్మన్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారికి అభినందనలు తెలుపుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

## కౌన్సిల్ విపక్ష నేతగా మధుసూదనాచారి బాధ్యతలు

### శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు13:** బిఆర్ఎస్ నేత,ఎమ్మెల్సీ మధుసూదనాచారి శాసనమండలి ప్రతిపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మధుసూధనాచారికి అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, అసెంబ్లీ కార్యదర్శి డా.వి.నరసింహాచార్యులు, అంతకు ముందు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువలతో సత్కరించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కూడా హాజరై మధుసూదనాచారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాసనమండలి తొలి చైర్మన్ స్వామిగౌడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరై మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ మధుసూదనాచారి ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీలను ఏకం చేసిన అలయ్, బలయ్

>> గవర్నర్లు హరిబాబు,విజయ్‌శంకర్,గుర్మిత్‌సింగ్,మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి,రాష్ట్రమంత్రులు పొన్నంప్రభాకర్,దుద్దిల శ్రీధర్‌బాబు,పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, డాక్టర్.కె.లక్ష్మన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు కొదండరామ్, గొరెంటి వెంకన్న,సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కళాకారులు తమ ఆట పాటలతో ఆలంరించారు.ముందుగా ఆలయ్,బలయ్ కార్యక్రమానికి ప్రారంభినికి ముందు అంబాళీ సేవించారు.గవర్నర్లు, ప్రజా ప్రతినిధులు, మం త్రులు, ప్రజా సంఘాల నాయకులను కండు వాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రేటర్‌హైదరాబాద్ బిజెపి ఫ్లోర్ లీడర్ గొంటి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

**అలయ్ బలయ్ ద్వారా సమైక్యత పెరుగుతుంది: మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు**

దత్తన్న ఆద్వర్యంలో దాదాపు 19సంవత్సరాల నుంచి ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమని మాజీ రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో నిర్వహించిన ఆలయ్‌బలయ్ కార్యక్రమాన్ని దత్తన్న కుమార్తె విజయలక్ష్మి ముందుండి నడిపించడం హర్షణీయమన్నారు.ఆలయ్,బలయ్ ద్వారా మనుషుల మధ్య సమైక్యత,సోదర భావం పెరుగుతుందన్నారు.పండుగలకు ఆధ్మాత్మికతతో పాటు సామాజిక ప్రాముఖ్యత కూడా పెరుగుతుందని వెంకయ్యనాయుడు అన్నారు.

**మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి: దత్తన్న**

ఆలయ్,బలయ్ కార్యక్రమానికి వస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకున్నారని హర్యానా గరవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.రేవంత్‌రెడ్డి ఆత్మవిశ్వాసంతో ఎదిగిన వ్యక్తి అని,జెడ్‌పిటిసి నుంచి సిఎం స్థాయికి వచ్చారని కొనియాడారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పర అవగాహనతో పని చేయాలని సూచించారు.

**నాయకుల ప్రసంగంలో మార్పులు రావాలి: కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి**

ఆలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. తమ పార్టీల ఏజెండాలు ప్రజలకు చెప్పుకోవచ్చునని, కాని తర్వాత బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కొరకు పని చేయాలన్నారు.ప్రజలు అసహ్యాంచుకోనేలా మాట్లాడకుండా ఉండాలన్నారు. నాయకుల ప్రసంగాల్లో భాషల్లో మార్పు రావాలన్నారు.

## ఖమ్మం జిల్లాలో మరో కానిస్టేబుల్ ఆత్మహత్య

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ భూక్య సాగర్ (34) మృతిచెందారు. ఇందుకు సంబంధించి తన చావుకు కారణంగా ఇద్దరు ఎస్సైలు, ఓ పార్టీకు చెందిన నాయకుడు అంటూ ఓ సెల్ఫీ సూసైడ్ వీడియో తీశాడు. గతంలో బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో వివిద కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి మాయమైంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు గంజాయి మాయమైన సమయంలో స్టేషన్ అధికారిని విచారించకుండా తనపై నిందవేశారని ఆరోపించారు. ఈ ఘటనలో కీలకంగా అప్ప టిలోబూర్గంపహాడ్ ఎస్సైగా విధులు నిర్వహిం చిన అధికారి, స్థానిక ఓపార్టీకు చెందిన నాయ కుడు కలిసి గంజాయి వ్యాపారం చేశారని, అదేవిధంగా ఆ ఎస్సై బదిలీ అనంతరం కలిసి మరో ఎస్సై ఆ నాయకుడికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో వారంతా తప్పిం చుకుని కానిస్టేబుల్ అయిన నాపై కేసు నమో దు కావడంతో సస్పెండ్ చేయడం జరిగిం దన్నారు. దీంతో మనస్థాపానికి గురైన కానిస్టే బుల్ సాగర్ దసరా పండుగ పూల ఆత్మహ త్యయత్నంచేసుకున్నాడు.కాగా కుటుంబసభ్యు లు అతనిని ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడు సాగర్ గ్రామం ఏన్కూరు. భార్య తేజశ్విని, పాప, బాబు ఉన్నారు.

## 24న జాతీయ జెండాతో పాటు యుఎన్ జెండా కూడా ఎగురవేయాలి

### ప్రధానిమోడీ స్నేహపూర్వక సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 13: ఐక్యరాజ్యసమితి వ్యవస్థాపక దినోత్సవం అయిన ఈనెల 24 వతేదీ ప్రతి ప్రభుత్వ భవనం ప్రైవేటు సంస్థలు అన్ని భవనాలపైనా జాతీయ పతాకంతోపాటు ఐక్యరాజ్యసమితి పతాకాన్ని ఎగురవేయాలని భారతప్రధాని నరేంద్రమోడీ విజ్ఞప్తిచేసారు. 1945లో ఏర్పాటయిన ఐక్యరాజ్యసమితి 78 ఏళ్లప్రస్థానంలో ఎన్నో సమస్యలు సవాళ్లతో పాటు విజయాలు కూడా సాధించింది. ఐక్య రాజ్యసమితి ఆవిర్భావానికి ఆనాడు చైనా ఫ్రాన్స్ సోవియట్‌యూనియన్, బ్రిటన్, అమె రికా ఇతర ప్రముఖ దేశాలన్నీ ఒప్పందంపై సంతకాలుచేసాయి. సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని కార్యాలయాలపైనా జాతీయ జెండాతోపాటు ఐక్యరాజ్యసమితి జెండాను కూడా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# మరో జిఎస్‌టి స్కాం!

>> సొమ్మును కాజేసిన డీలర్ల నుంచి 11 కోట్ల రూపాయలను రికవరీ చేశారు. జగిత్యాలకు చెందిన ఓ జిఎస్‌టి ట్యాక్స్ కన్సల్టెంట్ 32బోగస్ సూట్‌కేస్ కంపెనీలను సృష్టించి ఈ గోల్‌మాల్ వ్యవహారాలకు తెరలేపాడని పోలీసులు గుర్తించారు. ఉమ్మడి కరీంనగర్‌లో పేరున్న జిఎస్‌టి కన్సల్టెంట్‌గా వున్న సదరు వ్యక్తి వద్దకు జిల్లా వ్యాప్తంగా అనేక మంది నిత్యం వస్తుంటారు. ఇందులో కొత్తగా వ్యాపారాలు ప్రా రంభించాలనుకునే వారు, అనేక కారణాలతో వ్యాపారాలను మూసి వేయాలనుకునేవారు వుంటారు. ఈ క్రమంలో వ్యాపారుల నుంచి ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, వారి వ్యాపార వివరాలను, కంపెనీల పేర్లను తీసుకునే జిఎస్‌టి కన్సల్టెంట్ ఆ తరువాత తనకు నచ్చినట్లుగా వీటిని మార్చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యాపారా లను మూసివేస్తున్నట్లు తెలిపే వారి వివరాలను మార్చి డొల్ల కంపెనీలకు వీటిని జతచేసి జిఎస్‌టి వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయడం ద్వారా జిఎస్‌టి కన్సల్టంట్ నేరానికి తెరలేపాడు. ఎక్కడా క్షేత్రస్థాయిలో వ్యాపారాలు నిర్వహించకుండానే కాగితాలపై లావాదేవీలు నిర్వహించినట్లు చూపించి జిఎస్‌టి వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేవాడు. ఇలా మొత్తం 32 బోగస్ కంపెనీలను సృష్టించి వాటి ద్వారా అత్యధిక జిఎస్‌టి స్లాట్ కలిగివున్న సిమెంట్, ఐరన్ వ్యాపారం చేసినట్లు కాగితాలలో చూపిం చాడు. దీని తరువాత తన బోగస్ సంస్థల ఖాతాలలో జమా అయిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మొత్తాన్ని ఎపి, కర్నాటక, మహా రాష్ట్ర, ఒడిషా, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన 350 మంది వ్యాపారులకు సదరు జిఎస్‌టి కన్సల్టంట్ బదిలీ చేశాడు. వీరిలో 302 మంది తెలంగాణకు చెందిన వారు కాగా 48 మంది మరో ఐదు రాష్ట్రా లకు చెందిన వారుగా పోలీసుల విచారణలో తేలింది. కాగా జగిత్యాల కేంద్రంగా సాగిన 288 కోట్ల రూపాయల ఈ స్కాం 2022 అక్టోబరు నుంచి 2023 డిసెంబర్ వరకు సాగిందని పోలీసులు గుర్తించారు. ఇదే సమయంలో ఈ స్కాం బయటకు రాకుండా వుండేందుకు స్థానిక జిఎస్‌టి అ ధికారులకు సదరు కన్సల్టంట్ లంచాలు ఇ చ్చాడని పోలీసుల విచారణలో వెలుగు చూసింది. ఇదే సమయంలో సదరు కన్సల్టంట్ ఈ గోల్‌మాల్ సాఫీగా సాగేందుకుగానూ ఐటిసి 02 ఫార్మ్‌ను వాడినట్లు తేలింది. ఈ గోల్‌మాల్‌లో 32 కంపెనీలు 288 కోట్ల రూపాయల సర్కారు సొమ్మును కాజేయ గా ఇందులో ఆర్మూర్ కేంద్రంగా అత్యధికంగా 120 కోట్ల రూపాయల బదిలీ జ రిగిందని తేలింది, మిగిలిన మొత్తాన్ని హైదరబాద్‌లోని పంజాగుట్ట, చార్మినార్, సరూర్‌నగర్‌ల నుంచి బదిలీ అయిన ట్లు తేలింది. కాగా ఈ కేసులో 150 సంస్థలు, 17 మంది డీలర్ల బ్యాంకుల ఖాతాలను పోలీసులు జప్తు చేశారు. ఈ కేసులో సదరు జిఎస్‌టి ట్యాక్స్ కన్సల్టంట్‌ను పోలీసులు అరెస్టు చేయగా అతనికి సహకరించిన వారి గురించి ఆరా తీయసాగారు. కాగా దీనిపై జిఎస్‌టి అధికారులు డిజిపి జితేందర్‌కు ఒక లేఖ రాస్తూ ఈ గోల్‌మాల్‌కు సంబంధించి లోతుగా విచారణ చేయాలని, ఇందులో తమ వారి పాత్రపైనా నిగ్గు తేల్చాలని కోరారు.

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన విజయదశమి వేడకల్లో విల్లు ఎక్కుపెట్టిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ



## వారం - వర్జ్యం

తేది : 14-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.6.42, ద్వాదశి రా.3.42
శతభిష రా.12.42
వర్జ్యం : ఉ.9.24-10.52
దు.మ.12.25-1.12
(2) మ.2.46-3.33
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎక్కువై చికాకుపెడతాయి.

**మిథునం:** అనవసర వివాదాలు పోతాయి. శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు.

**కర్కాటకం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకొంటారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. మంచికి వెళితే చెడు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

**కన్య :** బంధువుల నుండి ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలకు స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** కొన్ని అపవాదులు భరించాల్సి వుంటుంది. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైన ఆత్మస్థైర్యంతో అధిగమిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** మాటకు విలువ పెరుగుతుంది. కొత్త విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

### Results of 13/10/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 974410
2nd Prize Rs.7000/- 22044
3rd Prize Rs.3500/-
01199 11218 23087 25014 38674
49903 73820 85447 95384 97109
4th Prize Rs.200/-
0439 0578 1037 2578 2648
2714 3057 4031 4177 5542
5th Prize Rs.100/-
1463 1943 3913 5407 5571
6259 6826 7329 7811 9506
6th Prize Rs.50/-
0037 2724 4002 5732 7472 8917
0387 2838 4038 6168 7644 9038
[illegible]
1239 3111 4314 6446 7983 9456
1375 3116 4321 6517 8211 9480
1486 3289 4358 6537 8322 9501
1570 3373 4427 6611 8337 9588
1584 3467 4439 6616 8353 9608
1781 3476 4569 6664 8415 9653
1816 3500 4720 6689 8421 9677
2126 3528 4734 6842 8451 9743
2265 3606 4774 6844 8585 9802
2321 3816 4838 6946 8758 9986
2417 3906 5046 7203 8806
2469 3977 5426 7291 8902

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 770410
2nd Prize Rs.7000/- 22313
3rd Prize Rs.3500/-
16560 23016 30209 34759 36043
40444 46175 71211 91094 94788
4th Prize Rs.200/-
0359 3109 4240 4826 4867
5812 6003 7240 9348 9521
5th Prize Rs.100/-
0184 0747 1152 2645 3957
5379 5390 5573 6022 8648
6th Prize Rs.50/-
0134 2073 3598 5006 6543 8637
0152 2141 3642 5026 6967 8759
[illegible]
0990 2470 3772 5257 7297 9253
1035 2849 3782 5273 7367 9255
1341 2890 3856 5290 7524 9400
1371 3003 4224 5480 7821 9452
1494 3012 4289 5582 7843 9662
1546 3103 4358 5792 7896 9720
1570 3227 4360 6045 8080 9787
1644 3249 4520 6110 8154 9831
1841 3366 4536 6122 8204 9879
1892 3418 4854 6249 8296 9970
1929 3524 4858 6257 8321
2007 3573 4973 6323 8492

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 556266
2nd Prize Rs.7000/- 92054
3rd Prize Rs.3500/-
05936 27303 34044 37741 44275
47539 70130 81493 92558 94760
4th Prize Rs.200/-
1347 3389 3929 5420 6188
7185 8214 8872 9583 9825
5th Prize Rs.100/-
0716 1088 3467 5318 6916
7450 7753 8480 9308 9360
6th Prize Rs.50/-
0099 1392 3141 5671 7397 8628
0110 1411 3397 5820 7518 8780
[illegible]
0687 1949 4418 6177 7993 9251
0843 2004 4455 6315 8097 9333
0844 2028 4477 6339 8137 9351
0905 2085 4729 6438 8215 9523
0996 2445 4830 6459 8223 9644
1000 2539 4999 6485 8249 9682
1024 2566 5086 6629 8309 9858
1028 2623 5256 6764 8401 9915
1054 2718 5294 6796 8463 9928
1089 2861 5565 6800 8559 9946
1103 2879 5575 7193 8576
1229 2886 5644 7320 8589

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 945612
2nd Prize Rs.7000/- 13459
3rd Prize Rs.3500/-
05773 23415 58088 62745 65163
72298 74925 84308 90810 95452
4th Prize Rs.200/-
0587 0991 2185 3609 3664
5146 5236 5988 7392 9487
5th Prize Rs.100/-
0094 0164 1499 2339 5257
5614 6108 8336 9261 9970
6th Prize Rs.50/-
0016 1728 3465 5456 6617 8089
0082 1821 3640 5457 6671 8249
[illegible]
0813 2053 3836 5986 6972 8894
0901 2069 3925 6022 7241 8983
0929 2196 3959 6089 7467 9004
0995 2353 4745 6134 7496 9156
1028 2468 4853 6193 7515 9211
1117 2491 4939 6197 7614 9297
1209 2616 4941 6201 7708 9422
1296 2673 5133 6328 7713 9631
1300 2797 5164 6346 7733 9731
1341 2904 5334 6354 7854 9738
1578 3046 5353 6401 7871
1724 3066 5354 6545 7916

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 22171
3rd Prize Rs.3500/-
03455 24075 25920 37308 48350
48370 49120 81267 83891 90233
4th Prize Rs.200/-
0143 0185 2381 3297 4711
5761 6179 6243 7714 8372
5th Prize Rs.100/-
1989 2080 3151 4796 4930
6333 6787 7113 7886 9877
6th Prize Rs.50/-
0210 1483 2548 4837 6287 8056
[illegible]
0567 1867 2883 5340 6832 8607
0697 1877 3089 5401 6963 8719
0712 1895 3118 5416 7005 8780
0754 2009 3289 5577 7240 9160
0899 2024 3601 5689 7244 9194
1146 2041 3720 5794 7281 9293
1207 2048 3807 5800 7374 9397
1222 2103 4114 5845 7509 9511
1277 2246 4204 5847 7549 9578
1402 2311 4528 5984 7805 9811
1468 2523 4732 6022 7922
1478 2530 4799 6134 8054

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 236945
2nd Prize Rs.7000/- 34970
3rd Prize Rs.3500/-
02654 03489 20373 20801 29073
30180 54165 58357 68446 94113
4th Prize Rs.200/-
0256 0452 0466 1369 6181
8194 8214 8283 8652 9113
5th Prize Rs.100/-
0004 0348 0963 3783 4293
6100 8677 8773 9567 9923
6th Prize Rs.50/-
0014 1242 3052 5091 6911 8444
[illegible]
0273 1728 3481 5454 7118 8687
0286 1731 3553 5477 7252 8712
0292 1998 3581 5490 7253 8788
0334 2007 3701 5729 7294 9088
0391 2171 4041 5852 7355 9180
0410 2277 4220 6072 7774 9375
0488 2313 4275 6469 7894 9669
0726 2383 4623 6532 8138 9704
0841 2614 4748 6595 8142 9860
0998 2729 4788 6613 8318 9975
1067 2846 4826 6788 8395
1108 3014 5007 6826 8422

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 825430
2nd Prize Rs.7000/- 36099
3rd Prize Rs.3500/-
09879 21951 30964 31711 53525
63101 66520 70140 70725 71697
4th Prize Rs.200/-
0544 1279 1873 2022 2266
3156 3334 4730 6964 8965
5th Prize Rs.100/-
0264 1250 1446 4816 6494
6888 7119 7858 8041 9197
6th Prize Rs.50/-
0333 1938 3915 5037 6666 8368
[illegible]
0787 2485 4358 5585 7063 9162
0957 2563 4409 5614 7113 9224
1028 2578 4417 5668 7182 9233
1056 2583 4478 5709 7375 9349
1071 2951 4482 5751 7387 9353
1299 2972 4661 5988 7581 9637
1431 3096 4701 6032 7624 9689
1510 3339 4750 6282 7668 9785
1520 3344 4752 6368 7669 9929
1616 3529 4757 6382 8070 9976
1653 3540 4848 6553 8120
1796 3660 4907 6611 8262

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 356427
2nd Prize Rs.7000/- 85443
3rd Prize Rs.3500/-
00434 04441 23292 25824 34114
40309 48395 59601 76824 92446
4th Prize Rs.200/-
0560 2994 3126 4089 4197
5794 7727 7999 9007 9680
5th Prize Rs.100/-
0677 1154 1298 2950 5911
6597 7058 7370 9385 9908
6th Prize Rs.50/-
0033 2202 3912 5384 7109 8572
[illegible]
0264 2683 4368 5938 7664 9178
0410 2729 4468 6220 7723 9182
0562 2787 4541 6222 7777 9226
0570 3131 4770 6323 7791 9366
0885 3272 4790 6340 7836 9480
0956 3288 4816 6413 8015 9532
1093 3329 4924 6462 8219 9590
1270 3433 5024 6623 8322 9715
1400 3529 5151 6747 8402 9736
1840 3672 5227 6952 8412 9792
2112 3717 5335 7005 8480
2120 3778 5336 7108 8517

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 492583
2nd Prize Rs.7000/- 42867
3rd Prize Rs.3500/-
09700 19546 19853 20093 23601
63204 66384 68597 91895 98304
4th Prize Rs.200/-
0313 0799 0858 1318 1373
3354 3514 4767 6206 8217
5th Prize Rs.100/-
3451 4091 4146 4327 4566
5509 6294 7304 7759 8220
6th Prize Rs.50/-
0241 1742 3561 4872 6600 8361
[illegible]

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 165299
2nd Prize Rs.7000/- 45508
3rd Prize Rs.3500/-
16500 37783 39121 46527 65042
67549 75843 76311 80190 93854
4th Prize Rs.200/-
1196 1889 2808 3426 4247
6720 8069 8597 9907 9943
5th Prize Rs.100/-
0242 0944 1878 2662 3952
4344 4762 8491 9007 9862
6th Prize Rs.50/-
0126 2341 3529 5289 7185 8979
[illegible]

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 685145
2nd Prize Rs.7000/- 84370
3rd Prize Rs.3500/-
13645 24676 31330 43211 58054
61337 68723 72303 75573 94366
4th Prize Rs.200/-
0946 1752 4164 4693 4889
5654 5944 6599 7429 7665
5th Prize Rs.100/-
0519 1264 1643 2243 3741
3746 5599 6722 7592 8749
6th Prize Rs.50/-
0007 1192 3496 5575 7147 8381
[illegible]

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 795514
2nd Prize Rs.7000/- 79535
3rd Prize Rs.3500/-
16749 21321 35883 49704 64320
74135 88765 89233 93491 96435
4th Prize Rs.200/-
2109 3063 4352 4465 4511
6223 7348 8845 9496 9926
5th Prize Rs.100/-
0624 1034 3217 4309 5336
8216 8378 8730 9750 9879
6th Prize Rs.50/-
0082 1951 3672 5444 7490 8799
[illegible]

## THE GOVERNMENT OF BODOLAND

### Results of 12/10/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 444255
2nd Prize Rs.7000/- 15318
3rd Prize Rs.3500/-
08118 15808 32599 35893 52567
56670 59418 83544 86704 97874
4th Prize Rs.200/-
0203 0639 1065 1353 4194
4978 5459 5636 5648 7599
5th Prize Rs.100/-
1247 1787 2390 2404 4432
4964 5383 5626 8293 9924
6th Prize Rs.50/-
0078 1243 2633 5103 6709 8356
0152 1431 2827 5106 6861 8447
[illegible]
0441 1621 3384 5317 7653 8902
0463 1654 3471 5343 7714 9146
0534 1760 3568 5425 7725 9305
0599 1959 3628 5463 7742 9319
0615 2008 3975 5528 7837 9473
0760 2036 4035 5555 7864 9607
0855 2038 4292 5643 7868 9662
0915 2424 4335 5916 7952 9719
1000 2426 4352 5969 8017 9729
1066 2439 4413 6149 8139 9791
1099 2507 4703 6415 8297
1196 2620 4749 6559 8317

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 054563
2nd Prize Rs.7000/- 78859
3rd Prize Rs.3500/-
07792 29573 32541 52113 53524
71048 72833 87312 87675 99412
4th Prize Rs.200/-
0075 1028 2258 5884 5998
6950 7640 7998 8160 8966
5th Prize Rs.100/-
0386 0979 3593 3648 6493
6948 7381 7590 8118 8978
6th Prize Rs.50/-
0214 1672 2840 4888 6735 8560
0228 1856 3032 5023 6780 8771
[illegible]
0517 1976 3291 5573 7228 8927
0606 1984 3408 5625 7229 8933
0653 2143 3419 5644 7299 9034
0723 2152 3514 5771 7342 9038
0749 2177 3715 6117 7423 9116
0851 2283 3752 6217 7553 9124
1008 2433 3753 6256 7696 9259
1030 2443 3815 6285 7774 9285
1160 2522 3922 6553 8026 9319
1433 2546 3983 6557 8111 9598
1480 2745 4428 6663 8485
1625 2749 4837 6714 8534

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 957258
2nd Prize Rs.7000/- 60585
3rd Prize Rs.3500/-
12135 22472 28448 38200 56726
58015 59780 61505 65619 66300
4th Prize Rs.200/-
0135 1602 1751 3198 3369
4240 5560 6631 7172 8180
5th Prize Rs.100/-
0116 0375 0765 2584 3543
5769 6728 8395 8876 9723
6th Prize Rs.50/-
0097 1972 3494 4537 6435 8292
0105 2152 3500 4581 6439 8457
[illegible]
0930 2312 3799 4875 6610 8918
0996 2402 3832 5088 7224 8924
1052 2498 3873 5098 7253 8936
1084 2553 3888 5187 7369 9015
1115 2580 3951 5302 7399 9430
1125 2618 4075 5309 7575 9559
1200 2623 4157 5687 7620 9569
1381 2750 4232 5712 7713 9606
1424 2821 4323 6123 7726 9715
1498 2848 4365 6195 8084 9962
1527 2910 4379 6234 8154
1553 3281 4535 6257 8234

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 138152
2nd Prize Rs.7000/- 12110
3rd Prize Rs.3500/-
06627 29429 31350 43291 53851
77475 79749 91460 94649 97317
4th Prize Rs.200/-
1255 1698 3943 4248 4925
5798 6237 6756 6810 9260
5th Prize Rs.100/-
1139 1580 1784 3711 3801
5795 6470 8620 8868 8883
6th Prize Rs.50/-
0108 1887 4184 5157 6586 8231
0168 1890 4226 5185 6635 8358
[illegible]
0429 2150 4416 5259 7083 9214
0798 2289 4527 5350 7094 9281
0981 2898 4667 5541 7149 9316
1028 2936 4767 5620 7303 9383
1082 2943 4771 5648 7407 9395
1097 3452 4820 5736 7701 9448
1273 3475 4890 5889 7815 9521
1500 3493 4928 5924 7863 9762
1560 3568 4942 5953 8062 9869
1561 3699 4996 6070 8171 9952
1640 3848 5075 6272 8181
1754 3945 5100 6486 8183

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 062192
2nd Prize Rs.7000/- 16174
3rd Prize Rs.3500/-
03596 10134 19912 26341 52287
54853 75307 88770 95605 96439
4th Prize Rs.200/-
0454 1340 2345 2707 3237
4004 4659 5316 5496 6871
5th Prize Rs.100/-
0864 1982 2399 2477 2757
3806 4061 6318 7680 9212
6th Prize Rs.50/-
0046 1449 3276 4693 6535 8306
[illegible]
0634 2005 3475 5395 7255 8744
0640 2144 3511 5508 7275 8775
0649 2467 3797 5697 7280 9132
0780 2513 3830 5708 7396 9194
0833 2539 3891 5812 7455 9319
0835 2703 3929 5842 7594 9404
1173 2764 3989 6045 7610 9451
1316 2811 4108 6051 7819 9620
1331 2842 4157 6061 7961 9847
1358 3068 4226 6070 7987 9941
1399 3233 4486 6156 8185
1424 3275 4675 6172 8264

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 193683
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
01515 22081 24382 26300 37801
44183 54521 58581 88623 89850
4th Prize Rs.200/-
2918 3481 3766 3955 4775
4872 5270 6430 7290 9163
5th Prize Rs.100/-
1238 1890 2149 2160 2699
3711 4053 5822 6917 9859
6th Prize Rs.50/-
0111 2129 3854 4853 6183 8702
[illegible]
0824 2953 4142 5166 6783 9027
1164 3191 4171 5399 7125 9146
1241 3263 4174 5425 7181 9169
1265 3274 4330 5437 7309 9170
1295 3388 4427 5445 7460 9208
1360 3415 4487 5607 7486 9398
1407 3418 4524 5649 7559 9441
1615 3476 4572 5874 7709 9644
1690 3480 4700 5907 7883 9748
1758 3552 4739 6087 8056 9974
1989 3672 4749 6099 8152
2042 3797 4768 6152 8690

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 277749
2nd Prize Rs.7000/- 91266
3rd Prize Rs.3500/-
10319 22425 36161 38602 47346
47844 60547 68928 83075 98476
4th Prize Rs.200/-
1317 1708 2088 4269 6925
6970 7958 8107 9108 9399
5th Prize Rs.100/-
0715 1425 1872 2525 2783
3065 7754 8021 8551 9280
6th Prize Rs.50/-
0285 2680 4541 5862 7444 9003
[illegible]
1090 3400 4972 6519 7788 9150
1228 3461 5019 6677 7857 9225
1257 3488 5028 6702 7897 9334
1681 3674 5142 6752 7927 9414
1698 3893 5211 6764 8161 9442
1703 4000 5294 6791 8189 9535
1798 4110 5357 6868 8347 9552
1891 4408 5437 6903 8356 9660
2231 4424 5614 7004 8404 9702
2283 4433 5741 7298 8635 9779
2426 4449 5745 7373 8731
2533 4481 5787 7420 8957

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 743312
2nd Prize Rs.7000/- 76841
3rd Prize Rs.3500/-
03457 11853 26641 30168 42447
44179 65230 69183 71719 75996
4th Prize Rs.200/-
0288 0659 0712 4288 4575
4989 7903 8528 8815 9975
5th Prize Rs.100/-
0389 0995 1633 2610 2755
4321 4578 8070 8493 9951
6th Prize Rs.50/-
0002 2276 4186 6214 7351 8428
[illegible]
0691 2899 4595 6514 7852 8663
0720 2925 4769 6593 7896 8711
1038 3040 4909 6783 8020 8852
1373 3146 5049 6845 8074 8883
1399 3438 5135 6920 8089 9008
1417 3550 5436 6934 8098 9020
1613 3622 5726 6957 8127 9113
1624 3923 5988 6966 8146 9153
1848 3976 6019 7029 8178 9471
1920 4012 6079 7119 8225 9541
1936 4092 6085 7307 8241
2268 4112 6095 7341 8273

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 487994
2nd Prize Rs.7000/- 46705
3rd Prize Rs.3500/-
05224 17906 26201 41669 44894
45049 55234 55800 91401 97736
4th Prize Rs.200/-
0139 0490 1231 1624 3094
3715 4423 8603 8765 9252
5th Prize Rs.100/-
2095 3152 3577 5576 6446
6514 6541 7370 9948 9956
6th Prize Rs.50/-
0318 1448 3686 5385 6542 8081
[illegible]

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 386699
2nd Prize Rs.7000/- 04562
3rd Prize Rs.3500/-
17502 17677 26364 29377 31599
45465 58403 58535 70665 70702
4th Prize Rs.200/-
0102 0835 2467 4192 4754
5125 6669 8733 8966 9976
5th Prize Rs.100/-
0775 1113 3420 4174 5665
6694 7791 7966 8842 8922
6th Prize Rs.50/-
0009 1465 2886 4188 6054 7894
[illegible]

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 527908
2nd Prize Rs.7000/- 83270
3rd Prize Rs.3500/-
13527 24474 39505 47619 51937
66885 69621 75634 89064 96310
4th Prize Rs.200/-
0218 1207 3373 4230 5013
5051 8824 9602 9784 9928
5th Prize Rs.100/-
0158 0432 1208 3231 5571
6252 7001 7250 8157 9506
6th Prize Rs.50/-
0061 1981 3302 4543 6563 8500
[illegible]

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 494376
2nd Prize Rs.7000/- 34343
3rd Prize Rs.3500/-
12663 24679 39652 44044 53203
61149 74591 81246 85639 94699
4th Prize Rs.200/-
0382 0446 2207 2666 3324
3613 4545 6350 6499 8248
5th Prize Rs.100/-
1778 4753 4755 4777 6327
7339 8182 8332 8564 9925
6th Prize Rs.50/-
0135 1471 4033 5991 7468 8297
[illegible]

# సిఎం రాకతో కొడంగల్‌లో దసరా సందడి

## భారీ ఏర్పాట్లతో ఘనస్వాగతం పలికిన స్థానికులు

## ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు

## నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**కొడంగల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాకతో కొడంగల్ ప్రాంతం సందడిగా మారింది. దసరా పండుగను పురస్క రించుకొని ప్రతి సంవత్స రం దసరా మరుసటిరోజు సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు రావడం అనవాయితీ. ఆ క్రమంలో శనివారం రాత్రి స్వంత గ్రామం వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి నుంచి రోడ్డుమార్గన కొడంగల్‌కు చేరుకోవడంతో కార్యకర్తలు, నాయకులు, రేవంత్ అభిమానులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచే కొడంగల్‌లోని సిఎం నివాసం జన సంద్రంగా మారింది. నియోజకవర్గ నలుమూలలతో పాటు పక్క నియోజకవర్గాలైన తాండూర్, పరిగి తదితర ప్రాంతాల నుంచి కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి రావడంతో సిఎం నివాసం జనంతో కిక్కిరిసిపోయింది. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన స్టేజీపై సిఎం కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు కరచాలనం చేస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కాగా సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి దగ్గరుండి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శనివారం రాత్రి సిఎం తన నివాసానికి చేరుకోగానే కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్ పూలబొకేతో ఘనస్వాగతం పలికారు. సిఎం పర యటన సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధిస్తూ ఎక్కడికక్కడే ట్రాఫిక్‌ను నియం త్రించారు. అదనపు ఎస్పీతోపాటు డిఎస్పీలు, సిఐలతోపాటు సిఎం పర్య టన బందోబస్తులో 500 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణం లోని ప్రధాన కూడళ్లతోపాటు సిఎం నివాసానికి వెళ్లేదారిని తమ ఆధీనంలోకి తీసుకొని పటిష్ట బందోబస్తు నిర్వ హించారు. సిఎం కొడంగల్ పర్యటన నేపథ్యంలో తాండూర్, పరిగి, షాద్‌నగర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మనో హర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం హెలికాప్టర్‌లో సిఎం హైదరాబాద్‌కు వెళ్లారు.

ఈ సందర్భంగా సిఎంను కలిసిన వారిలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొ రేషన్ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పిసిసి సభ్యులు ఎండి యూసుఫ్, కృష్ణంరాజు, కొడంగల్ నయ్యూం, దాము, ఆసీఫ్‌ఖాన్ తదితరులున్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మహిళలు



## రాజకీయ నేతల విమర్శలు రెచ్చగొట్టేలా ఉండకూడదు: మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాజకీయ నేతల భాష హద్దులు దాటకుండా ఉండేందుకు పార్టీలన్నీ కలసి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం తెలంగాణ ఉద్యమంలో అలయ్ బలయ్ ఒక బలమైన వేదికగా నిలిచిందన్నారు. తెలంగాణ హైదరాబాద్ సంస్కృతికి ఈ కార్యక్రమం అద్దం పడుతుందనీ, దసరా పండుగ తరువాత ఆనందంగా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాజకీయ నేతల భాష హద్దులు దాటొద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన మాటలు నిజమనీ, అది భాష అయినా, మతం అయినా, విమర్శ అయినా రెచ్చ గొట్టేలా ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అలయ్ బలయ్ వంటి వేదికలు అలాంటి చెడు సంప్రదాయాలకు చెక్ పెడతాయనీ, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగాలని ఈసందర్భంగా పొన్నం ఆశాభావం వ్యక్తం చేశారు.

## మన్నె క్రిశాంక్‌కు మెయిన్‌హార్ట్ సంస్థ లీగల్ నోటీసులు జారీ

### ఆ నోటీసులకు భయపడం: క్రిశాంక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** బిఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు మెయిన్‌హార్ట్ సంస్థ లీగల్ నోటీసులు జారీ చేసింది. మూసీ ప్రాజెక్టు కన్సల్టెన్సీ విషయంలో నిరాధార ఆరోపణలు చేశారంటూ నోటీసుల్లో పేర్కొంది. దురుద్దేశంతో తమ కంపెనీ ప్రతిష్ట దెబ్బతినేలా ఆరోపణలు చేశారని మెయిన్‌హార్ట్ సంస్థ తెలిపింది. క్రిశాంక్ తన వ్యాఖ్యలను 24 గంటల్లోపు ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని, ఎక్స్‌లో పెట్టిన పోస్టులను తొలగించాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ పరంగా న్యాయ చర్యలకు వెళ్తామని మెయిన్‌హార్ట్ సంస్థ హెచ్చ రించింది. మెయిన్‌హార్ట్ సంస్థ ఇచ్చిన నోటీసులపై బిఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పం దించారు. మూసీ కాంట్రాక్ట్‌పై ఎక్స్ పోస్టులను తొలగించే ప్రశ్న ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. నోటీసుల విషయమై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో చర్చించినట్లు పేర్కొన్నారు. సింగపూర్ కంపెనీ ఇచ్చిన నోటీసులకు బిఆర్‌ఎస్ లీగల్ సెల్ సమాధానం ఇస్తుందని తెలిపారు. రూ. 3వేలకోట్ల కుంభకోణంలో మెయిన్‌హార్ట్‌కు పాకిస్థాన్ రెడ్ వారెంట్ నోటీసులు జారీ చేసింది నిజం కాదా? మెయిన్‌హార్ట్‌ను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిషేధించింది నిజం కాదా? అని క్రిశాంక్ ప్రశ్నిం చారు. మూసీ మాస్టర్‌ప్లాన్ తయారీ కాంట్రాక్టును వెయిన్‌హార్ట్‌కు అప్పగించడంపై క్రిశాంక్ మరోసారి విమర్శలు గుప్పించారు.

## అత్యధిక అప్పుల్లో తెలంగాణ వాసులే టాప్

### నంబరు 2లో ఆంధ్రప్రదేశ్

### నాబార్డు ఆల్ ఇండియా ఫైనాన్షియల్ సర్వే వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యధికంగా అప్పుల్లో ఉన్నది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులేనని నాబార్డ్ (నేషనల్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్) ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే వెల్లడించింది. మొదటి స్థానంలో తెలంగాణ ఉండగా, రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఇందులో తెలంగాణ 92 శాతం, ఆంధ్రప్రదేశ్ 86 శాతం కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన సర్వేలో వీటి వివరాలను వెల్లడించింది. తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,29,599 రూపాయల చొప్పున అప్పు ఉన్నట్లు పేర్కొంది. ఇదే నివేదికలో జాతీయ సగటు 90,372 రూపాయలుగా ఉంది. రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య 79 శాతం నుండి 92 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో జాతీయ సగటు 52 శాతంగా ఉంది. అలాగే తెలంగాణలో ఒక్కో కుటుంబంలో సగటు సభ్యుల సంఖ్య 3.8 నుండి 4.1 కి చేరినట్లు తెలిపింది. ఇదే నాబార్డు 2016-17 సంవత్సరంలో విడుదల చేసిన సర్వేలో ఈ సంఖ్య 3.8గా ఉంది. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే 3.5 నుండి 3.7కు చేరింది. ఈ క్రమంలో జాతీయ సగటు 4.3గా ఉంది. కాగా వ్యవసాయ రుణాలు తీసుకున్న కుటుంబాలు 73 శాతం ఉండగా, అదే క్రమంలో జాతీయ సగటు 42 శాతంగా ఉంది. ఈ విషయంలో ఏపి, టిజి తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

## దగా పడుతున్న సోయా రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దళారులు, వ్యాపారుల చేతుల్లో సోయా రైతులు దగాకు గురవుతున్నారు. వానాకాలం మార్కెట్ సీజన్‌లో సోయా మద్దతు ధర క్వింటాలుకు 4,852 రూపాయలు కాగా, వ్యాపారులు మాత్రం 3,500 రూపాయల నుండి గరిష్టంగా 4 వేల రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో తాము భారీగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు. కొన్ని చోట్ల అయితే మరింత తక్కువ ధరకు అడుగుతున్నారని అంటున్నారు. ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాల్లో సోయా సాగు చేశారు. తద్వారా 2.60 లక్షల టన్నుల సోయా దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రధానంగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సోయాను రైతులు సాగు చేశారు. మరోపక్క ఈ మార్కెటింగ్ సీజన్‌లో కేంద్రం రాష్ట్రం నుండి 56,550 టన్నుల సోయాను తీసుకునేందుకు నిర్ణయించింది.

# కుల గణన సర్వే కాంగ్రెస్‌కు టైంపాస్ వ్యవహారం

## గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైంది?

## ఆ నివేదికలు ఎందుకు బయటపెట్టడం లేదు?

## స్థానిక సంస్థల ఎన్నికలను జాప్యం చేసేందుకు సర్వే పేరుతో డ్రామాలు

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ పార్టీ టైంపాస్ రాజకీయాలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను జాప్యం చేసేందుకు ఈ డ్రామాలు ఆడుతుందని మండిపడుతుందని అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో కులం సహా అన్ని వివరాలు సేకరించిందన్నారు. ఆ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని మండిపడ్డారు. సమగ్ర కుటుంబ సర్వే ఉండగా, మళ్లీ కులగణన పేరుతో ఈ డ్రామాలు ఎందుకు అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు, రుణమాఫీ విషయంలో ప్రజలంతా కాంగ్రెస్ పట్ల తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ఘోరంగా ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ పార్టీకుల గణన పేరుతో టైంపాస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమానికి విచ్చేసిన బండి సంజయ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమైం దన్నారు. చిత్తశుద్ధితో చేయడం లేదని, స్థానిక సంస్థలను ఆలస్యంగా నిర్వహించడానికి తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తుందని అన్నారు. కుటుంబ సర్వేలో కుల గణన సహా అన్ని వివరాలను పొందుపరిచారు అన్నారు ఆనాడు వేరే దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ ప్రజలను సైతం రప్పించి నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఏమైంది? ఆ సర్వేలో ఏముంది? బిఆర్‌ఎస్ ఎలాగు ఆ నివేదికను బయటపెట్టలేదు? కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఎందుకు బయటపెట్టడం లేదు? కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు మధ్యనున్న చీకటి ఒప్పందమేమిటి అని ప్రశ్నించారు. ఆ చీకటి ఒప్పందంలో భాగంగానే నివేదికను బయట పెట్టడం లేదా అన్నారు ఆ నివేదిక ఉండగా మళ్లీ కులగణన సర్వే పేరుతో రూ.150కోట్లు కేటాయించి 60 రోజుల గడువు పెట్టడంఎందుకు అన్నారు. నేటికి తెలంగాణ ప్రజల కులం మారుతుందా అన్నారు. ఈ డ్రామాలు ఎందుకు ఎందుకు ఆడుతున్నారు. కాంగ్రెస్ నేతల తీరును చూస్తుంటే కులగణన ఓ ఫేక్ అనిపిస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామన్న బయం పట్టుకుందన్నారు. ఆరుగ్యారెంటీలపై ప్రజలు నిలదీస్తున్నారని తెలిసి కుల గణన పేరుతో టైం పాస్ చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. దత్తాత్రేయ పేరు వినగానే హోలి, అలాయ్ బలాయ్ కార్యక్రమాలు గుర్తుకు వస్తాయన్నారు. హోలి పండుగరోజు దత్తాత్రేయ హోలి ఆడితే మూడు నెలల పాటు రంగు పోదన్నారు. అలాయ్ బలాయ్ పేరుతో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు హాజరై తెలంగాణ సంస్కృతి, హిందూ సంస్కృతి మరిచిపోకుండా అలాయ్‌బలాయ్ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలని కోరుతున్నా అన్నారు.

## ఇజ్రాయెల్‌కు అమెరికా బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరగడంతో తన మిత్ర దేశం ఇజ్రాయిల్ రక్షణకు అమెరికా మరో అడుగు ముందుకేసి సి ఆ దేశ రక్షణకుగానూ అత్యాధునిక బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను అందజేసేందుకు నిర్ణయించింది. ఈ వ్యవస్థ పనిచేసేందుకు అమెరికా సైనికులు సైతం ఇజ్రాయిల్‌కు వెళ్లనున్నారు. ఇజ్రాయిల్‌పై అక్టోబర్ ఒకటవ తేదీన ఇరాన్ బాలిస్టిక్ మిసైల్‌లతో దాడులకు దిగడం తెలిసిందే. దీని తరువాత పశ్చిమాసియాలో పరిస్థితు లు ఒక్కసారిగా మారిపోవడం విదితమే. దీని తరువాత ఇజ్రాయిల్ ఎదురు దాడికి దిగుతుందని అందరు భావించినా అమెరికా విజ్ఞప్తి మేరకు సంయమనంగా వున్న ఇజ్రాయిల్‌పై ఇరాన్ మళ్లీ దాడులకు దిగే వీలుందని నిఘా వర్గాలు సమాచారం అందించాయి. దీంతో ఇజ్రాయిల్ రక్షణకు బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను సమకూర్చాలని అమెరికా నిర్ణయించి ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయసాగింది. అమెరికా వినియోగించే థాడ్ (టెర్మినల్ హై ఆల్టీట్యూడ్ ఏరియా డిఫెన్స్) ను ఇజ్రాయెల్‌కు అందనుంది. ఈ వ్యవస్థ టెల్‌అవీన్ కేంద్రంగా పనిచేయనుంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మరోసారి దాడిచేస్తే దీనికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ కూడా దాడులకు పాల్పడే వీలుందని నిఘా వర్గాలు అమెరికాకు సమాచారం అందించాయి. దీంతో ఇజ్రాయిల్‌పై భవిష్యత్తులో ఎలాంటి బాలిస్టిక్ మిసైల్ దాడులు జరిగినా వాటిని తి ప్పికొట్టేందుకు అమెరికా తాను వాడుతున్న అధునాతన బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఆ దేశానికి అందజేసేందుకు నిర్ణయించింది. దీంతో పాటు పశ్చిమా సియాలో తమ మిత్రదేశాలకు వెన్నుదన్నుగా వుండేందుకు పేట్రియాట్ బెటాలియన్లను మరింత పెంచాలని అమెరికా నిర్ణయించింది. ఇరాన్ నుంచి వేగంగా వచ్చే బాలి స్టిక్ మిసైళ్లను కొత్తగా అందుబాటులోకి వచ్చే బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అంతే వేగంతో నాశనం చేస్తుంది. ఈ వ్యవస్థను థాడ్ అభివృద్ధి చేసింది. 2019 లో ఇరాన్ సౌదీ అరేబియా చమురు క్షేత్రాలపై దాడులకు దిగడంతో అప్పట్లోనే థాడ్ వ్యవస్థను అమెరికా మొహరించింది. ఇప్పుడు ఈ వ్యవస్థలో భాగంగా బాలిస్టిక్ మిసైల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను ఇజ్రాయిల్‌కు పంపేందుకు నిర్ణయించిన అమెరికా ఇందులో భాగంగా మూడు వేల మంది సైనికులను కూడా పంపనుంది, అరబ్ దేశం యుఎఈ ఇప్పటికే థాడ్ వ్యవస్థను అమెరికా నుంచి కొనుగోలు చేయడం గమనార్హం.

## ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ కొట్టుమిట్టాడుతోంది. ప్రధానంగా 246 కోట్ల రూపాయల వ్యయంతో రావిర్యాలలో నిర్మించిన విజయ డెయిరీ మెగా యూనిట్ నిర్వహణ కష్టాలు పెద్ద తలనొప్పిగా పరిణమించాయి. నీటి సౌకర్యం లేకపోవడంతో ఈ ప్లాంటును నడిపించేందుకు అవసరమైన నీటి కోసం నెలకు 80 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలియవచ్చింది. మరో పక్క ఈ విజయ యూనిట్‌లో వినియోగించే విద్యుత్‌కు నెలకు కోటి రూపాయలకు పైగా బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా యూనిట్ స్థాపనకు తీసుకొచ్చిన రుణం తాలూకా కిస్తీలు, వాటి వడ్డీలు వచ్చే నెల నుండి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణాల నిమిత్తం నెలకు 2 కోట్ల రూపాయల వరకూ చెల్లించడం తప్పనిసరి కానుంది. ఇక ప్లాంటు నిర్వహణ, సిబ్బంది వేతనాలు తదితర వాటికి అదనంగా ఖర్చు పెట్టాలిన వస్తోంది. లాలాపేట్‌లోని విజయ డెయిరీ రోజుకు 4.5 లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేసి మార్కెట్‌కు పంపుతుండగా, దీన్ని నడుపుతూనే రావిర్యాల యూనిట్ ద్వారా రోజుకు 5 నుండి 8 లక్షల లీటర్ల పాల ఉత్పత్తులు తయారు చేసే అంచనాలతో ఏర్పాటు చేసినా, ఇప్పటి వరకూ కేవలం 3 లక్షల లీటర్ల ఉత్పత్తులను మాత్రమే తయారు చేస్తుండటంతో సంస్థలకు నష్టాలు పెరుగుతున్నాయని అధికారులే అంగీకరిస్తున్నారు.

## కలుషితనీరు తాగి ఒకరు మృతి

### 50 మందికి అస్వస్థత.. అధికారుల నిర్లక్షమే కారణం

**నారాయణఖేడ్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని సం జీవన్‌రావుపేటలో కలుషితనీరు తాగడం వల్ల ఒకరు మృతి చెందగా మరో 50 మంది అస్వ స్థతకు గురయ్యారు. వారంరోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మంచినీటి సమస్య నెలకొంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. వారం రోజుల నుంచి మిషన్ భగీరథ, పంచాయతీ కార్యదర్శి, మండల స్పెషల్ అధికారులకు నీటి సమస్య గురించి వివరించినా పట్టించుకోలేదన్నారు. మండల స్పెషల్ అధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, నిర్లక్ష్యం వల్లనే గ్రామంలో నీరు రాకుండా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. బోరంచలో ఫిల్టర్‌బెడ్‌లో భారీ వర్షాల కారణంగా మరమ్మ తులు చేయడం వల్ల మిషన్ భగీరథ నీరు ఆగి పోయిందని గ్రామస్థులు తెలిపారు. హన్మంతరావు పేట నుంచి మంచినీటి సరపరా అయ్యే లైన్ బంద్ కావడంతో వారంరోజుల నుంచి నీళ్లు లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బావిలో నీరు కలుషితమయ్యాయని ఆ నీటినే గ్రామస్తులు తాగగా వారిలో ఒకరు మృతి చెందారు. పరిస్థితి విష మించడంతో అస్వస్థతకు గురైన వారికి నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. గ్రామసమీపంలోని చెరువు నుంచి బావిలో నీరు ఊరడంతో ఆ బావి నుంచే వాటర్ ట్యాంకుకు కలెక్షన్ ఇవ్వడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



పాడుబాడిన బావి

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి పరామర్శ**

గ్రామస్తులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టరు పటోళ్ల సంజీవరెడ్డి గ్రామానికి చేరుకుని హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయించారు. ఎవరికి ఇబ్బందులు లేకుండా చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అస్వస్థతకు గురైన వారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## పత్తికి గడ్డు కాలం

### ఈ వానకాలంలో తగ్గిన సాగు

### ఐదేళ్లుగా పడిపోతున్న దిగుబడి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తికి గడ్డు కాలం ఏర్పడింది. రాష్ట్రంలో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా పత్తి సాగు తగ్గిపోయింది. ఇప్పటికే గత నాలుగేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తి చేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యం కాదు కదా, కనీసం సాధారణ విస్తీర్ణం కంటే కూడా భారీగా తగ్గిపోయింది. రాష్ట్రంలో పత్తి సాధారణ విస్తీర్ణం 50.48 లక్షల ఎకరాలు కాగా, దీని కంటే మించి 60 లక్షల ఎకరాలకు పైగా పత్తిని సాగు చేయాలని నిర్దేశించింది. అయితే ఈ ఖరీఫ్ సీజనులో కేవలం 43.76 లక్షల ఎకరాలకు మాత్రమే పత్తి సాగు పరిమితమైంది. ఇది సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 86.67 శాతం మేర మాత్రమే సాగు చేయడం జరిగింది. గత ఏడాది ఇదే సీజనులో 45.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. దాని కంటే ఈ సారి దాదాపు 1.50 లక్షల ఎకరాలు తగ్గింది. అదే 2022లో 49.96 లక్షల ఎకరాల్లో వేశారు. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా రాష్ట్రంలో పత్తి సాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీ రంగు పురుగు ప్రభావం తదితర కారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5 క్వింటాళ్లు కూడా రాలేదని అధికారులు లెక్క తేల్చారు. 2022-23లో 33 లక్షల బేళ్ల పత్తి దిగుబడి కాగా, 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయ్యింది. ఒక బేలుకు 5.50 క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఈ విధంగా తెలంగాణలో గత నాలుగేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే 6.76 లక్షల ఎకరాలు తగ్గిపోగా, వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యం కంటే ఏకంగా 16.24 లక్షల ఎకరాలు భారీగా కోతపడింది.

# ప్రమాదంలో రైల్వే భద్రత

## బాలాసోర్ తరహాలో తమిళనాడులో ఘోర రైలు దుర్ఘటన

## లూప్‌లైన్‌లోని గూడ్స్‌ను ఢీకొన్న దర్భంగా ఎక్స్‌ప్రెస్

## వేగం 75 కిలోమీటర్లు ఉండడంతో తప్పిన ప్రాణనష్టం



**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** భారత రైల్వే భద్రత ప్రమాదంలో పడింది. ఒకటి కాదు రెండు కాదు వరుసగా అనేక ప్రమాదాలు ఒకే తరహాలో జరుగుతున్నా రైల్వే శాఖ మొద్దునిద్ర వీడడం లేదు. 2023 జూన్ 2న ఒడిశాలోని బాలాసోర్ బహనాగ్ ప్రాంతంలో హౌరా నుంచి చైన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగి వున్న గూడ్స్‌రైలును ఢీకొని పట్టాలు తప్పడం ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వస్తున్న మరోరైలు పట్టాలు తప్పిన కోరమండల్ రైలును ఢీకొనడంతో 400 మందికిపైగా మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. తాజాగా ఈ నెల 11న రాత్రి ఎనిమిదిన్నర గంటలకు మైసూరు నుంచి గుజరాత్‌లోని దర్భంగా వెళుతున్న భాగమతి ఎక్స్‌ప్రెస్ తమిళనాడులోని పొన్నేరి.. కవరైపెట్టై వద్ద మెయిన్‌లైన్‌లో వెళ్లాల్సి ఉండగా లూప్‌లైన్‌లో ఆగి వున్న గూడ్స్‌రైలును ఢీకొనడంతో 13 బోగీలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో భాగమతి వేగం 75 కిలో మీటర్లే వుండడం, ముందు భాగంలో అన్నీ అధునాతన ఎసి బోగీలు ఉండడంతో ప్రాణనష్టం తప్పిందని నిపుణులు చెబుతున్నారు.

బ్రిటీష్ కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు ఎన్నో మార్పులు, మరెన్నో ఆవిష్కరణలు వచ్చినా రైలు సర్వీసులపై ప్రజల మమకారం నేటికీ చెక్కు చెదర లేదంటే అందుకు అనేక కారణాలున్నాయి. కానీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక కూడా రైల్వేలో మానవ తప్పిదాలతోపాటు సిగ్నలింగ్ వ్యవస్థ గాడి తప్పుతుండడం వల్ల వరుసగా ప్రమాదాలు జరుగుతుండడం శోచనీయం. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా బహనాగ్ రైల్వేస్టేషన్ వద్ద 2023 జూన్ రెండో తేదీ రాత్రి సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యం వల్ల హౌరా నుంచి చైన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లూప్‌లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొని పట్టాలుతప్పడం, ఇదే సమయంలో ఎదురుగా బెంగళూరు నుంచి హౌరా వస్తున్న మరో రైలు కోరమండల్ రైలును ఢీకొనడంతో 400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

ఈ దుర్ఘటనలో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో చాలా మందిని గుర్తించక పోవడంతో రైల్వే శాఖ సామూహిక అంత్యక్రియలు నిర్వహించింది. రైలుప్రమాదాలను నివారించేందుకు కొత్తగా అందుబాటులో తీసుకువచ్చిన కవచ్ అనే వ్యవస్థ అనేక రద్దీ వున్న ప్రాంతాల్లోనూ అమలు కాకపోవడం గమనార్హం. బహనాగ్ తరహాలోనే శుక్రవారం రాత్రి తమిళనాడులోని కవరైపెట్టై స్టేషన్ వద్ద (ఇది ఎపిలోని నెల్లూరు జిల్లాకు సమీపంలో ఉంది) లూప్‌లైన్‌లో ఆగి వున్న గూడ్స్ రైలును ఢీకొంది.

భాగమతి ఎక్స్‌ప్రెస్‌కు కోరమండల్ తరహాలోనే మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు సిగ్నల్ వున్నా ఇదిమాత్రం లూప్ లైన్‌లో వెళ్లి ఆగివున్న గూడ్స్‌ను ఢీకొంది. దీనిపై రైల్వే శాఖ విచారణ చేబట్టింది. కుట్ర కోణం నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు రంగంలో దిగి కవరైపెట్టై స్టేషన్‌లోని సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించి అక్కడి అధికారులను విచారించారు. ఒక్క బహనాగ్, కవరైపెట్టై మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు మరి కొన్నిచోట్ల కూడా జరగడం గమనార్హం. బహనాగ్ ఘటనకు బాధ్యులుగా కొందరిని అరెస్టు చేసినా ఆ తరు వాత ఇటువంటి ఘటనలను ఆపలేకపోయారు. తమిళ నాడులో ప్రయాణీకుల అదృష్టం బాగుండడడంతో అందరు ప్రాణాలతో బయటపడ్డారు. రైలు వేగంగా వెళ్లి వుంటే బహనాగ్ తరహాలోనే భారీ ప్రాణ నష్టం జరిగి వుండేదనడంలో సందేహం లేదు. ఇక దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మానవ తప్పిదం వల్ల అనేక ప్రమాదాలు జ రిగాయి. ఇందులో కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఓ ఎక్స్‌ప్రెస్ రైలును ఎంఎంటిఎస్ రైలు ఢీకొనడం ఈ ఘటనలో ఎంఎంటిఎస్ లోకో పైలట్ మరణించాడు. ఈ దుర్ఘటనకు ఎంఎంటిఎస్ రైలును నడిపిన డ్రైవర్ చంద్రశేఖర్ తప్పిదం కారణమని ప్రాథమికంగా తేలింది. ఈ ఘటనకు ముందు తెలంగాణలోని అనేక చోట్ల పలు రైళ్లు ఎదు రెదురుగా వచ్చి చివరి నిమిషంలో ఆగిపోయిన ఉదంతాలు, డ్రైవర్ లేకుండానే కొన్ని రైళ్లు పరుగులు పెట్టిన ఘటనలు అనేకం ఉన్నాయి.

**THE KUPPAM RURAL ELECTRIC CO - OP. SOCIETY Ltd., KUPPAM**
CHITTOOR DIST, ANDHRA PRADESH PIN-517425

**"e" Procurement -Tender 1st Recall Notice**

The KRECS Ltd., Kuppam, Chittoor Dist., A P intends to procure the Electrical Line materials, Transformers and Single phase meters **through "e" procurement.** The interested Bidders may visit and download the Bid Documents through **www.apeprocurement.gov.in from 15.10.2024, 23:00 Hrs.** For further details contact Ph.9440625616 & e-Mail: kuppamresco@yahoo.com

***Sd/- Project Engineer/Tech***

వార్త

నజాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయితీ, జాతీయపతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-జార్జి బెర్నార్డ్ షా

# భారత్‌పై ట్రంప్ అక్కసు!

భారత్‌తో మాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని చెపుతూనే భారత్‌పై తరచూనోరుపారేసుకునే దేశాల నేతలు ఇటీవలి జాబితాలో పెరిగిపోతున్నారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు తోడూ గతంలో అండగా నిలిచి విముక్తి పోరాటంలో చేయూతన్చిన వారిపైనే ఇపుడు ఆదేశం కాలుదువ్వుతున్న సంగతి తెలిసిందే. ఇక చైనా సంగతి అందరికీ తెలిసిందే. అమెరికాను వ్యతిరేకించే దేశాలన్నీ భారత్‌ను ఒకవిధంగా చూసీచూడనట్లే వ్యవహరిస్తాయి. వ్యవహరిస్తున్నాయి కూడా అదేమంటే వాటిపై అమెరికా విదిస్తున్న ఆంక్షలు ఇందుకు ప్రధాన కారణంగాచెపుతారు. అయితే భారత్ మాత్రం ఎప్పుడూ తమదేశప్రయోజనాలే తమకు ముఖ్యం అంటూ ముందుకువెళుతోంది. ఆదిశగానే అటు ఐక్యరాజ్యసమితిలో అయినా మరెక్కడయినా ఇదే స్పష్టంచేస్తున్నది. యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌పట్ల అయినా పాలస్తీనా గాజా యుద్ధానికి సంబంధించి ఇజ్రాయెల్ పట్ల అయినా అదే వైఖరి అని చాటిచెప్పింది. అయినా కూడా భారత్‌పై నోరుపారేసుకోవడం ఇటీవలి కాలంలో మాల్దీవులు కూడా చేరి ఆ తర్వాత నాలుక్కరుచుకుని తప్పుతెలుసుకుంది. అన్నింటికంటే ఇపుడు దిగుమతులపై భారీ సుంకాలు వడ్డిస్తోందని భారత్‌పై ఇటీవలి కాలంలో అపవాదులు పెరిగిపోయాయి. వాటిలో అమెరికన్ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థి రిపబ్లికన్‌నేత మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ముందువరుసలో ఉన్నారు. అధ్యక్షుడుగా ఉన్న కాలంనుంచే ఆయన తమ ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు వసూలుచేసే దేశాలపై తాము కూడా రెసిప్రోకల్ టాక్స్ విధిస్తామని ప్రకటించారు. సరిహద్దులోని మెక్సికో, అటు చైనా, ఇటు భారత్ మరికొన్ని దేశాలపై ఈ సుంకాలు అమలు చేసి చూపించారు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో తరచూ మితిమీరిన విశ్వాసంతో మాట్లాడుతున్న ట్రంప్ తాను అధికారంలోకి వస్తే భారత్‌పై రెసిప్రోకల్ ట్యాక్స్ మళ్లీ విధిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ఈ ప్రకటన చేయడానికి కారణాలు లేకపోలేదు. ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా భారతీయ మూలాలున్న మహిళా నేత ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ పోటీకి నిలబడ టమే. ఇందుకోసమే ఆమెపై పైచేయి సాధించడానికి అన్ని రకాలుగా అస్త్రాలు ప్రయోగిస్తున్నారు. ఆఫ్రో ఏసియన్ మహిళగా కమలా హ్యారిస్‌కు ప్రవాస భారతీయుల్లో అత్యధిక పేరు ప్రతిష్టలున్నా. సుమారు 25లక్షలమందికి పైగా ఉన్న భారతీయుల ఓట్లు ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో కీలకం అవుతాయి. ఆదిశగానే ఇపుడు హ్యారిస్‌వైపు ప్రవాసులు వెళ్లినా అమెరికన్లు ఇతర విదేశీయులను తన వైపు తిప్పుకోడానికి ఈ విధానం అనుసరిస్తున్నట్లు ఎన్నికల పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అన్ని దేశాలకంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తోందని, చైనా అయితే 200శాతం దిగుమతి సుంకాలు వసూలు చేస్తోందని ఆరోపించారు. అమెరికాను మళ్లీ సుసంపన్న దేశంగా మారుస్తానని, ఇందుకోసం అవసరమైన అన్ని మార్గాలు విధిగా అనుసరించక తప్పదని ఆయన చెపుతున్నారు. అమెరికా ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉందని, గట్టెక్కించేందుకు గ్రేట్ అమెరికాకూడా ఇలాంటి సుంకాలు వేస్తే తప్పేముంటుందని ఆయన చెపుతున్నారు. చైనా,భారత్‌లతోపాటు బ్రెజిల్ కూడా ఎక్కువ ఛార్జిలు వసూలుచేస్తోందని ఇది ఎంత మాత్రం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. గతంలో హార్లే డేవిడ్‌సన్ ప్రతినిధులు తనవద్దకు వచ్చి ప్రత్యేకించి చెప్పారని, ఆదేశంలో యూనిట్ పెట్టండని చెప్పానని, అంతవరకూ సుంకాలను భారీగా వసూలు చేయవద్దని చెప్పాలని తనను కోరిన అంశాన్ని ఎన్నికల్లో తనకు ప్రచారాస్త్రంగా మలుచుకున్నారు. ప్రవాస భారతీయుల ఓట్లు సంగతి అటుంచితే అమెరికా ఫస్ట్, అమెరికన్లుఫస్ట్ అన్న నినాదంతో మొదటిసారి ఎన్నికైన ట్రంప్ ఇపుడు మళ్లీ అదే నినాదంతో ముందుకువస్తున్నారు. ఇటీవల జరుగుతున్న సర్వేల్లో ఉక్రెయిన్, గాజా పాలస్తీనా యుద్ధాలను నిలువరించాలంటే కమలా కంటే ట్రంప్ బెటర్ అన్న అభిప్రాయాలు వ్యక్తం కావడంతో ట్రంప్ ఇక మరింత దూకుడుగా ముందుకు పోతున్నారు.ఆర్థికంగా అమెరికాను సంక్షోభంనుంచి బైట పడేసేందుకు ఒక్క సుంకాలు పెంచితే సరిపోతుందా? ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఉన్న బిలియనీర్లనుంచి సంపదపన్ను వసూలుచేయ కూడదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నా ట్రంప్ మాత్రం తన ప్రచారంలో ముందునుంచి భారత్‌పట్ల చులకనభావంతోనే వ్యవహరిస్తున్నట్లు ఆయన ప్రచారశైలి తెలియజేస్తోంది. గతంలో కూడా రష్యానుంచి ఆయుధాలను కొనుగోలుచేసే వారిపైనా ఆంక్షలు ఉంటాయని భారత్‌ను పరోక్షంగా హెచ్చరించిన సంగతి తెలిసిందే. చమురు, రక్షణరంగ ఆయుధ దిగుమతుల్లో భారత్‌కు రష్యా అతిపెద్ద భాగస్వామి అని ప్రపంచదేశాలన్నింటికీ తెలుసు. ట్రంప్ హెచ్చరికలనుసైతం పక్కనపెట్టి రష్యానుంచి అత్యాధునిక క్షిపణులను కొనుగోలు చేసింది. పైకి మాత్రం మోడీ తనకు మంచి స్నేహితుడని, మోడీతో తనకు ఎంతో సహకరించాడని చెపుతున్న ట్రంప్ ఆర్థిక అంశాలకు వచ్చేసరికి భారత్‌పైనా పన్నులు వేసేస్తామని చెప్పడం దేనికి సంకేతం? భారత్‌పై ఎలాంటిప్రభావం చూపిస్తుంది? ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా భారత్‌తో ఎలా ఉంటుంది? విధివిధానాలేమిటి అన్న ప్రశ్నలు ఇప్పటినుంచే గుప్పుమంటున్నాయి. ఎన్నికల పరంగా ట్రంప్ వచ్చినా రాకపోయినా డెమొక్రాట్లు, ఇటు ఎన్డీయేల మధ్య కొనసాగుతున్న సహకారమే అమెరికా పట్ల ఉంటుందన్నది నిర్వివాదాంశం. అమెరికాతో వ్యూహాత్మక సంబంధాలను మరింతగా పెంచుకోగలమని తరచూ భారత్ చెపుతూనే వచ్చింది. ఇపుడు ఎన్నికల ప్రసంగాల్లో ట్రంప్ భారత్‌పై కుహనాప్రేమను మాత్రమే కురిపిసున్నట్లు ఆయన ప్రసంగాలు స్పష్టం చేస్తున్నాయి. ఈదశలో రెండుదేశాలమధ్య సంబంధాలపై ఏవిధమైన ప్రభావం చూపిస్తుందన్నదే ఇపుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

కష్టాలు అనేవి కలకాలం ఉండవు. క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు స్థిరచిత్తులై నిలవండి.



గోల్డ్‌స్మిత్

చెడు మంత్రి వల్ల రాజు, చెడు సహవాసం వల్ల మంచి అలవాట్లు, చరిత్రహీనత వల్ల సంపదలు నాశనమవుతాయి.



ఇబ్సన్

## ప్రజావాక్కు



### మద్యనిషేధం లేనట్టేనా?

**అప్పుడెప్పుడో** ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సంపూర్ణ మద్యనిషేధాన్ని అమలు చేసి తెలుగింటి ఆడపడుచులు తమ కుటుంబాలతో సంతోషంగా గడిపేలాచేశారు.ఆతరువాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎన్టీఆర్ ఎంతో చక్కగా అమలు చేసిన మద్యపాన నిషేధాన్ని ఎత్తివేశారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరిపారు.ఆయన హయాంలో తాగడానికి నీళ్ల దొరక్కపోయినా ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడుపడితే అప్పుడు మద్యంమాత్రం దొరికేదని మాట వినిపిస్తుండేది.జగన్ మోహన్‌రెడ్డి హయాంలోను మద్యానికి కొదవ లేకుండాపోయింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చారు. కాని దాన్నిఆయన నిలబెట్టుకోలేకపోయారు. చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆవెంటనే రాష్ట్రంలో నూతన మద్యంవిధానం తీసుకొచ్చారు.

-మిథునం, హైదరాబాద్

### తిరుమలలో విఐపి సంస్కృతి తీసేయాలి

**అత్యంత** జన సామర్థ్యం కలిగిన తిరుపతిలో విఐపి బ్రేక్‌లు భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఐదు వందలు పెట్టి టికెట్ కొన్న భక్తులు కూడా ఈ విఐపి బ్రేక్ వల్ల నాలుగైదు గంటలు లైన్లో నిలపడ్డారని ఇటీవల టీవీలో చూసి ఎంతోమంది ఆవేదనకు గురయ్యారు. ఇక సామాన్య భక్తుల పరిస్థితిమరీఘోరం.ఉచిత దర్శనానికి ప్రముఖుల ఆగమనం ఎంతో ఇబ్బందులకు గురవుతుంది. కావునా ఇకనైనా టిటిడి బోర్డు తిరుమలలో విఐపిదర్శనం విధానాన్ని తొలగించాలి. లేదా ప్రత్యామ్నాయంగా వారానికి ఒకరోజుకేవలం విఐపిలకు దర్శనమనే నూతన విధానాన్ని అమలు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### దేవాలయాల భూములను కాపాడాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈ కారణంగా దేవాలయాలు తమ పూజాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి.భూముల రక్షణకోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి.ఇలాంటి చట్టా లు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం.

-కె.రామరాజు, నల్గొండ జిల్లా

### తస్మాత్ జాగ్రత్త

ఏదైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని పాలన చేయడం, హామీలు నెరవేర్చటం ఆపార్టీ తరం కాదని పదవుల కోసం వీళ్లతో వాళ్లు కొట్టుకుంటారని ప్రభుత్వం పడిపోతుందని ఇలా ఎన్నో విమర్శలు చేస్తాయి ప్రతిపక్షాలు. ఒకవేళ అవేవి జరక్క ఇచ్చిన హామీలనే కాక ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ జనరంజక పాలన చేస్తున్నా వారు ఊరికే ఉండరు. చేస్తున్న ప్రతిపనిలోనూ వంకలు పెడుతూ ప్రభుత్వాన్ని తిడుతుంటారు. ప్రతిపక్షంలో కూర్చోలేక ఎలాగోలా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుంటారు. నాయకుల మధ్య విబేధాలు సృష్టించడం,అవినీతి జరుగుతోందని దుష్ప్రచారం చేయడం వంటి పనులు నిసిగ్గుగా జరుపుతుంటారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సనాతన ధర్మం అందరికి సంబంధించింది

సనాతన ధర్మం అనగానే ఇదేదో హిందువులకు మాత్రమే సంబంధించినదని నమ్మేవారనేకమంది. సనాతన ధర్మం అంటే ప్రేమ, దయ, సౌభ్రాతృత్వం, ఇతరులకు హాని కలిగించకుండా ఉండటం, అన్ని మతాలవారితో కలిసి మెలసి సోదర భావంతో ఒకే సమాజంలో జీవనం చేయడమన్నమాట. ఇందులో మత ప్రస్తావన ఏమాత్రం లేదు.భారత రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సెక్యూలరిజంకు ఇదే సరైనఅర్థం. ఈ వాస్తవాన్ని తెలుసుకోకపోవడం వలన మతాల కులాల మధ్య మనస్పర్థలు ఏర్పడుతున్నాయి. హిందువులలో కొట్టవచ్చినట్టు కనిపించే అనైక్యత వల్ల ఇతర దేశస్తులు వందల సంవత్సరాలు మనదేశాన్ని శాసించి పాలించారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇదే అంశాన్ని తిరుపతి లడ్డు కల్తీ వివాదాన్ని ప్రస్తావించడం జరిగింది. సనాతన ధర్మం ప్రపంచ ప్రజలందరికి సంబంధించినది.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### వీరి జోక్యం ఏంటి?

**ఆధ్యాత్మిక** ప్రాంతాలలో ఏదైనా తప్పు జరిగితే పీఠాధిపతులు, దేవస్థానం ఉద్యోగుల కన్నా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు ఎక్కువగా స్పందిస్తున్నారు.ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తప్పు మీదంటే మీదని అధికార ప్రతిపక్ష పార్టీల వారు ఒకొర్నొకరు తిట్టుకుంటూ నానా చెండాలం చేస్తున్నారు. వీరి మధ్య జరుగుతున్న కొట్లాటల మూలంగా దేవుడు ఉండే పవిత్ర ప్రదేశాలు రాజకీయ రంగు పులుముకుని కలుషితమవుతున్నాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సర్దుబాటు చార్జీలు ప్రజలకు పెనుభారం!

**బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వ సంస్థలు అప్పులు చేస్తున్నాయి. అధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేయటం, పెద్ద కంపెనీల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయలేకపోవటం, ప్రభుత్వ పెద్దల, నిరంకుశ అధికారుల అవినీతి విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు కారణం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చే బాధ్యత ప్రభుత్వాలే వహించాలి. అందుకు ప్రజలపై భారం వేయకూడదు. సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్ద మొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలురాబట్టటం, కరెంట్ శౌర్యాన్ని, అధికారుల అవినీతిని అరికట్టటం, దిగుమతులను ఆపి, పూర్తిగా దేశీయ బొగ్గును వినియోగిస్తే విద్యుత్ సంస్థల అప్పులు తీర్చవచ్చు. ఇలాంటి విధానాలు చేపట్టకుండా, ప్రజలపై సర్దుబాటు చార్జీల భారం వేయటం ప్రజా వ్యతిరేకం.**

బొల్లిముంత సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు భారీగా పెరగనున్నాయి. అందుకోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు, ఇంధనవిద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు చార్జీల (ట్రూ అఫ్ చార్జీలు) ప్రతిపాదనలను సిద్ధం చేశాయి. ఈ సర్దుబాటు భారం 8,113 కోట్లుగా ఉంది.2022-23 సంవత్సరంలో ఇంధన కొనుగోలు వ్యత్యాసాలను సరిదిద్దటం కోసమే ఈ సర్దుబాటు చార్జీల ప్రతిపాదనగా చంద్రబాబు ప్రభుత్వ 'డిస్కం' అంటున్నది. గృహ వినియోగదారులపై 2,191 కోట్లు, వాణిజ్య వినియోగదారులపై 669 కోట్లు, వ్యవసాయంపై 1,901 కోట్లు, పరిశ్రమలపై 547 కోట్లు, ఇతరులపై 55 కోట్లు ఈ సర్దుబాటు భారం పడుతుంది. రిటైల్ విద్యుత్ సరఫరాకు సంబంధించి డిస్కంల ద్వారా జరిగిన లావాదేవీల్లో వచ్చిన నష్టాల సర్దుబాటుకుగానూ ప్రజల నుండి అదనపు వసూళ్లకు ఈ ట్రూ ఆఫ్‌చార్జీలు తెచ్చారు. 2014-19మధ్య చంద్రబాబు పాలనలో జరిగిన విద్యుత్ నష్టాలను తీర్చటానికి వైసీపీ ప్రభుత్వపాలనలో ప్రజలనుంచి19,603 కోట్ల వసూలుకు డిస్కంలు అనుమతి కోరగా, ఏపీఈఆర్‌సీ 3,103కోట్లకు అనుమతించింది. ఇప్పుడు కూటమిప్రభుత్వం అదే విధంగా జగన్ పాలనలో జరిగిన నష్టాలను పూడ్చటానికి ట్రూ ఆఫ్‌చార్జీలు ప్రజల నుంచి వసూలు చేయనుంది. అందులో భాగమే జెన్‌కో విద్యుత్ చార్జీల పెంపుప్రతిపాదన. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలు నష్టాలు,అప్పుల్లో కూరుకుపోయాయి.2014లో చంద్రబాబు ప్రభుత్వంఏర్పడే నాటికి డిస్కంల నికరనష్టం 4,315 కోట్లు కాగా, 2019లో టిడిపి ప్రభుత్వం దిగిపోయే నాటికి 20వేల కోట్లకు చేరుకున్నాయి. జెన్‌కో, ట్రాన్స్‌కో,డిస్కంల అప్పులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు, పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు మార్చి 2014నాటికి 29,551 కోట్లు కాగా, చంద్రబాబు దిగిపోయే నాటికి 86,215 కోట్లకు పెరిగాయి. చంద్రబాబు పాలనలో పెరిగిన అప్పు 56,663 కోట్లు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వ పాలనలో ఈ అప్పు 1,22,518 కోట్లకు చేరుకుంది.పెరిగిన అప్పు 36,303 కోట్లు. భారతదేశంలో బొగ్గుకు, థర్మల్ విద్యుత్ సంస్థలకు విడదీయరాని సంబంధం ఉంది.దేశంలో బొగ్గు గనులు అపారంగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో ఇంధన ఉత్పత్తిలో బొగ్గు వాటా 70 శాతం పైగా ఉంది. 1973లో బొగ్గు గనులను జాతీయం చేశారు. అప్పటి నుంచి ప్రభుత్వ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. దేశంలో 31,900 టన్నుల బొగ్గునిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వ శాఖ తెలిపింది. 2019-20లో 73.08 కోట్ల టన్నులు, 2020-21లో 71.60 కోట్ల టన్నుల బొగ్గు తవ్వకాలు జరిగాయి. మిగిలి ఉన్న బొగ్గు నిల్వలు దేశ అవసరాలకు సరిపోతుంది. ప్రభుత్వరంగ సంస్థ కోల్‌ఇండియా 2019లో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం బొగ్గులో 80 శాతం పైగా ఉత్పత్తి చేసింది. 2లక్షల,70వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది.500బిలియన్ రూపాయలకు పైగా పన్నులు, రాయల్టీల రూపంలో కేంద్ర, రాష్ట్ర,స్థానిక ప్రభుత్వాలకు చెల్లించింది. ఇది కేంద్ర ప్రభుత్వ వార్షిక ఆదాయంలో 3శాతం. 53 శాతానికి పైగా విద్యుత్ ఉత్పత్తి బొగ్గుద్వారానే జరుగుతున్నది. దేశంలో అవసరమైన బొగ్గు ఉన్నా, దాన్ని విద్యుత్



ఉత్పత్తి సంస్థలకు అందించే చర్యలు తీసుకోకుండా అధిక ధరలకు బొగ్గు దిగుమతి వల్ల విద్యుత్ సంస్థలు నష్టపోతున్నాయి. ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీజెన్‌కో) పరిధిలో పలు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. మొత్తం 41.628 మిలియన్ యూనిట్ల విద్యుత్ జరుగుతుంటే అందులో అత్యధిక భాగం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ సంస్థలదే. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అత్యంత కీలకం. ఆంధ్రప్రదేశ్‌కు సొంత బొగ్గు గనులు లేకపోవటంతో ఒడిశా,మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ బొగ్గు దిగుమతి చేసుకుంటున్నది. బొగ్గు గనులు కేటాయించాలని 2019 వైసీపీ ప్రభుత్వ ప్రధాని మోడీకి లేఖ వ్రాసినా, ఇప్పటికీ స్పందన లేదు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరం మేరకు బొగ్గు నిరంతరం లభించక వాటి సామర్థ్యం మేరకు విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోతున్నాయి. ఫలితంగా అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయటం, విద్యుత్ చార్జీలు పెంచటం రాష్ట్ర ప్రభుత్వాల విధానంగా ఉంది. ఇది ప్రజలపై ఆర్థిక భారం వేయటమే. దేశ అవసరాలకు సరిపడా బొగ్గునిల్వలు ఉన్నా, వాటిని తవ్వి తీయకుండా కేంద్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ సంస్థలకు బొగ్గు కొరతను సృష్టించింది. బొగ్గు కొరత పేరుతో విదేశాలనుంచి పెద్ద ఎత్తున దిగుమతులు చేసుకుంటున్నది. ఈ దిగుమతులపై ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఆ మేరకు ప్రకటన కూడా చేసింది. బొగ్గు దిగుమతుల ద్వారా కొన్ని సంస్థలు అనుచిత లబ్ధి పొందుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గు ధర పెరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్టం 2003 కింద అసాధారణ అధికారాలు ఉపయోగించి దిగుమతి బొగ్గును తప్పనిసరిగా కొనుగోలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వటం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. దిగుమతి బొగ్గు ఆధారంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాలని ఆదేశాలు ఇవ్వటం, దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లు దిగుమతి బొగ్గు మిశ్రమాన్ని 4నుంచి పది శాతానికి పెంచాలని 2022 జూన్ లోపు విదేశీ బొగ్గుకొనుగోలు చేయకపోతే, దేశీయ బొగ్గుసరఫరాలో 15 శాతం కోత విధిస్తామని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక చేసింది. బొగ్గు వినియోగంలో మోడీ ప్రభుత్వ నిబంధనల వల్ల విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం పడి నష్టపోతున్నాయి. సింగరేణి సంస్థ తెలంగాణ థర్మల్ విద్యుత్ సంస్థలకు టన్ను బొగ్గును 4వేల లోపు ఇస్తుంటే, ఆదానీ గ్రూపు టన్ను బొగ్గు ధర 24,500. ఈ ధరకు 31లక్షల టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి కోసం ఆదానీ గ్రూపుతో జగన్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది విద్యుత్ సంస్థలపై పెనుభారంగా మారింది. బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వ సంస్థలు అప్పులు చేస్తున్నాయి. అధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేయటం, పెద్ద కంపెనీల నుంచి విద్యుత్ బకాయిలు వసూలు చేయలేకపోవటం, ప్రభుత్వ పెద్దల, నిరంకుశ అధికారుల అవినీతి విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు కారణం. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చే బాధ్యత ప్రభుత్వాలే వహించాలి. అందుకు ప్రజలపై భారం వేయకూడదు. సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్ద మొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలురాబట్టటం, కరెంట్ శౌర్యాన్ని, అధికారుల అవినీతిని అరికట్టటం, దిగుమతులను ఆపి,పూర్తిగా దేశీయబొగ్గును వినియోగిస్తే విద్యుత్ సంస్థల అప్పులు తీర్చవచ్చు.ఇలాంటి విధానాలు చేపట్టకుండా, ప్రజలపై భారం వేయటం ప్రజా వ్యతిరేకం. ●

# ఆక్రమణ దారుల్లో హైడ్రాతో హడల్


ఆర్. భాస్కర్‌రెడ్డి

ఒక బృహత్తర లక్ష్యంతో భావితరాల ఉపయోగార్థం ముఖ్యంగా హైదరాబాద్ ప్రజల సంరక్షణార్థం కొరకు ఆస్తుల రక్షణ, పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ పకడ్బందీగా అమలు చేసే ఉద్దేశంతో హైడ్రాను ఏర్పాటు చేసి త్వరితగతిన ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం హైడ్రా ద్వారా భూములను స్వాధీనం చేసుకుంటుంది. ఇది అన్ని వర్గాలు స్వాగతించవలసిన విషయం. ఈ ఆక్రమణ నిర్మాణాలను గమనిస్తే ఎక్కువగా రాజకీయ నాయకులు చేసినవి లేదా వారి అధినాయకులు చేసినవే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతుంది. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలను నమ్మించి వారి ద్వారా సొమ్ము చేసుకున్న భూములుగా కనబడుతున్నాయి. విచిత్రంగా అన్ని రాజకీయ పార్టీల నుండి అన్ని రకాల వర్గాల ప్రజల నుండి మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తీసుకునే చర్యలను స్వాగతిస్తున్నారు. గతంలోనే తెలంగాణ హైకోర్టు మూసీ నది నాలాల వెంట దాదాపు 30వేల నిర్మాణాలు వెలిశాయని వాటిని తొలగించి అక్కడ నివసించే ప్రజలకు పునరావాస చర్యలు తీసుకోవాలని, అప్పుడే వరదలు తగ్గుముఖం పడతాయని, నాళాలు సురక్షితంగా ఉంచాలని ప్రభుత్వానికి సూచించింది. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం వాటిపై సరైన దృష్టి పెట్టిన దాఖలు లేవు. వర్షాకాలం వచ్చిందంటే హైదరాబాదు నగర జీవనం అష్టకష్టాలు పడుతూ జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్లన్నీ జలాశయాలను తలపిస్తూ విపరీతమైన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. భారీ వర్షాలు పడిన సందర్భంలో ఎప్పుడూ ఎక్కడ, ఏ ప్రమాదం సంభవిస్తుందో అనే సందేహం, భయం ఉత్పన్నమవుతుంది. వీటన్నింటి అనర్థాలకు నాళాలు, చెరువులు, కుంటలు, కబ్జా చేసిన పుణ్యఫలమే అని అందరికీ తెలుసు. ఈ మధ్యకాలంలో నాలాలలో పాఠశాల విద్యార్థులు పడి చనిపోయిన ఉదంతాలు చాలా జరిగాయి.కానీ ఏడు దశాబ్దాలుగాసినిమా సన్నివేశాల లాగా చూస్తూ ఉన్న ప్రభుత్వ పాలన శాఖలు కబ్జా కోరల నుండి రక్షణ కల్పించకపోగా ఆక్రమణదారులకు రక్షణగా నిలిచి పర్యవేక్షణ చేశాయి. ఆక్రమణలు,కబ్జాలే కాక అనేక సమస్యలకు నిలయంగా మారిన కూడా హైదరాబాద్ ఒక విశ్వనగరంగా వర్ధిల్లుతుంది.అనేకరకాల మతాల, కులాల, ప్రాంతాల, భాషల, వివిధ దేశాల ప్రజలు కలిసిమెలిసి బతుకుతూ బహుళ సంస్కృతిని ఏర్పరిచినారు. హైదరాబాద్ నగరానికి అనేక పేర్లు ఉన్నాయి. కానీ చెరువుల నగరం, తోటల నగరం అనే పేరు కూడా ఉండేదని చారిత్రకంగా అవగతం అవుతుంది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అధ్యయనం ప్రకారం హైదరాబాద్ నగరంలో సుమారు 140 పెద్ద, చిన్న సరస్సులు ఉన్నాయి. మరో 834 నీటి ట్యాంకులు, 25ఎకరాల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్నాయి. కానీ హుడా సరస్సుల పరిరక్షణ ప్రణాళిక, కింద 2018మే నాటికి కేవలం 169 సరస్సుల రికార్డులను మాత్రమే నిర్వహిస్తుంది. అనగా నగరంలోని నీటి వనరులు, ఇతర నీటి వనరుల ఉపరితల వైశాల్యం తగ్గుతూ వస్తుంది. అలాగే నగరంలో రియల్ ఎస్టేట్ లేదా పట్టణీకరణ వేగవంతమైన వృద్ధి వలన వేలాది ట్యాంకులు అంతరించిపోయాయి. బ్రాండ్ హైదరాబాద్ పేరును నిలబెట్టుకోవడానికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, ప్రభుత్వ భూమి ఆక్రమణలకు తావులేకుండా చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేలా, పరిశ్రమలను నెలకొల్పేలా, ప్రజాపాలన అందించేలా, ప్రభుత్వం పారదర్శకంగా, జవాబుదారీతనంగా నిర్ణయాలు తీసుకోవాలి. వీటిని నెరవేర్చడానికి హైడ్రా తోడ్పాటు అందిస్తుందని ఆశలు చిగురిస్తున్నాయి.కానీ ఇది వానాకాలంవరకే పరిమితం కాకుండా రాజకీయ కోణంలో చూడకుండా 365 రోజులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. ఏడుదశాబ్దాలుగా ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించడానికి ఒక మంత్రివర్గ ఉప సంఘం నియమించి కబ్జాదారుల నుండి విడిపించుకోవాలి. అలాగే ఆస్తుల సంరక్షణకే పరిమితం కాకుండా విపత్తుల నిర్వహణ బాధ్యత కూడా హైడ్రాపై ఉన్నందున నగరంలో అనుమతులు లేని నిర్మాణాలపైన ఉక్కుపాదం మోపాలి. ●

# ఆత్మహత్యల నివారణపై అవగాహన అవసరం

ఐ.ప్రసాదరావు

కుటుంబాన్ని సురక్షితంగా, సంతృప్తికరంగా పూర్తి చేసే విధంగా మానవుడు తన జీవితాన్ని కొనసాగించాలి. అయితే జీవితంలో వచ్చే చిన్న,చిన్న సమస్యలను ఎదుర్కొనే శారీరక మానసిక సామర్థ్యాన్ని కోల్పోయి క్షణికా వేశంలో ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను ఆత్మహ త్యల రూపంలో ముగింపు పలుకుట అత్యంత బాధాకర మైన విషయం. ప్రతి సంవత్సరం 8లక్షల మంది వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకొనుట జరుగుతుంది అని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ సంస్థల నివేదికలు చెబుతున్నాయి. ప్రతి 40 సెకన్లకు ఒక ఆత్మహత్య అనగా రోజుకు 3000మంది ప్రాణాలు విడుస్తున్నారు. ప్రతి ముగ్గురు మగవారి ఆత్మహత్యలలో 1 మహిళ ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలు వివిధ కారణాలతో తన జీవితంలో రెండు లేక మూడు సార్లు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు, మధ్య వయస్సు కలిగిన వారు 15 నుంచి 45సంవత్సరాల మధ్య ఉన్న వారు ఎక్కువగా ఆత్మహత్య చేసుకొంటున్నారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, కుంగుబాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, గృహహింస, వివక్షత, అవమానం భరించ లేక, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, మత్తు బానిసలు, ప్రేమ విఫలం, భావావేశం తదితర కారణాల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్యలలో ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్‌లాండ్ లోని "లెసితో" దేశం అగ్రస్థానంలో ఉండగా, మన భారతదేశం 2019 గణాంకాలు ప్రకారం 12.70 శాతం అనగా సంవ త్సరానికి 2 లక్షల మందికి పైబడి ఆత్మహత్య మరణాలతో ఆసియాలోనే ప్రథమ స్థానంలో ఉండుట ఆందోళన కలి గించే అంశం. సామాజిక సమస్యగా, సీరియస్ అంశంగా పరిగణించి, నివారణ చర్యలు చేపట్టాలి. 18నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన వారు ఒక్క 2019లో 48,000 మరణించుట బాధాకరమైన విషయం. 18 సంవత్సరాల వయస్సు గలవారు9.6 శాతంగా, 18 నుంచి 30 వారు 48.77 శాతంగా, 30 నుంచి 45వారు 44.29 శాతంగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర 13.4శాతం, తమిళనాడు 10.3 శాతం, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, కర్ణాటక ఈ ఐదు రాష్ట్రాలు కలిపి దేశంలో ఆత్మహత్యల్లో 50.9శాతం ఈ రాష్ట్రాల్లోనే జరగటం గమనార్హం. 77శాతం ఆత్మహత్యలు పేద, మధ్య ఆదాయ వర్గాల ప్రజలు చేసుకుంటున్నారు. అదే సమయంలో ధనిక వర్గాల వారు కూడా 24.5 శాతం ఆత్మహత్య చేసుకొనటం జరుగుతుంది. సౌత్ ఈస్ట్ ఆసియా, వెస్ట్ పసిఫిక్ ప్రాంతాల్లో ప్రజల మరణాల్లో 26 శాతం ఆత్మహత్యలే. మన భారతదేశం ఆత్మహత్యల నివేదికలో 12వ స్థానంలో 12.70 శాతంతో ఉండుట గమనార్హం. రకరకాల మార్గాల ద్వారా ఆత్మహత్యలు చేసుకుంటుంటే, వాటిలో పురుగుమందులు (పెస్టిసైడ్స్) తీసుకుని సుమారు 20శాతం మందిప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆత్మహత్య చేసుకొనుటలో ముందు వరుసలో ఉంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం సగటున 2526 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆత్మహత్య చేసుకొను వారిలో రోజువారీ వేతన జీవులు 22.4 శాతం, గృహిణులు 17.1 శాతం, విద్యార్థులు 7.6



శాతం, నిరుద్యోగులు 9.6 శాతం ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతోంది. పుదుచ్చేరి, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు ప్రాంతాలు కూడా ఆత్మహత్యలకు నిలయం అవుతున్నాయి. 2019లో మనదేశంలో రైతులు 10,281 మంది ఆత్మహత్య చేసుకొనుట జరిగింది. 2016 గణాంకాలు ఒకసారి పరిశీలిస్తే 2,30,314 మంది ఆత్మహత్యలు కఠోర వాస్తవం. ఇదే సమయంలో ప్రపంచ వ్యాప్తంగా 12లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెబుతోంది. సగటున ప్రతి పదివేల మరణాల్లో మనదేశంలో 1.4శాతం ఆత్మహత్యలే. ఒక విధంగా చెప్పాలంటే, యుద్ధాలు, హత్యలు, మరణాల కంటే ఈ ఆత్మహత్యలే ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రతి 20మంది ఆత్మహత్యా ప్రయత్నాల్లో ఒకరు ప్రాణం కోల్పోవటం జరుగుతుంది. ఆత్మహత్య ప్రయత్నం కూడా మన దేశంలో నేరంగా పరిగణిస్తారు. ఎంతటి సమస్యనైనా తన విచక్షణా జ్ఞానంతో పరిష్కారం కోసం ఆలోచనలు చేయాలి. ముఖ్యంగా మానసిక ఒత్తిడి (స్ట్రెస్)ని జయించాలి. శారీరక మానసిక సామర్థ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి. ధ్యానం, యోగా, క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మాధ్యమాలు సక్రమంగా వాడాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, ప్రవర్తన పట్ల మరింత శ్రద్ధ చూపాలి. స్నేహితుల వలె చక్కటిసలహాలు సూచనలుఇవ్వాలి. మార్కులు, ర్యాంకు, గ్రేడ్‌ల కొరకు అధికంగా ఒత్తిడి చేయరాదు. తల్లిదండ్రులు తమ అభిలాషలు, లక్ష్యాలు బలవంతంగా పిల్లలపై రుద్దరాదు. జీవితంలో వచ్చు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొనే విధంగా నైతిక, మానవతా విలువలు తెలియపరచే కథలు చెప్పాలి. తెలంగాణాలో ఇటీవల ఉద్యోగాల కోసం కొంతమంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. ఇటువంటి నిర్ణయాల వైపు ప్రయాణం చేయరాదు. ప్రభుత్వాలు కూడా ఉద్యోగ ఖాళీల భర్తీకి "జాబ్‌క్యాలెండర్" రిలీజ్ చేస్తూ నిష్పక్షపాతంగా, మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయాలి. యువత కూడా ఉద్యోగ ఉపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను, నేటి సమాజానికి అవసరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలి. దానికి అనుగుణంగా విద్యాలయాల్లో కూడా సిలబస్, సదుపాయాలు కల్పించాలి. సంక్షేమ పథకాల అమలుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో, అంతకంటే ఎక్కువగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటవల్ల మరింత తలసరి ఆదాయం పెరిగి అభివృద్ధిలో ముందుకు సాగుతారు అని ప్రభుత్వాలు గ్రహించాలి. కుటుంబ వ్యవస్థలో కూడా అనురాగం, ప్రేమ,ఆప్యాయతలు పెరిగే విధంగా ఇంటి పెద్దలు, తల్లిదండ్రులు చూసుకోవాలి. ఇంట్లో ఉన్నా, పక్కపక్కనే ఉన్నా టి.వి.లు, సెల్‌ఫోన్ చూస్తూ కాలంగడుపుతూ ఉండటం వలన కుటుంబ సభ్యుల మధ్య కూడా అనుబంధాలు బలహీనమై, ఒంటరితనం పెరిగి మానసిక రుగ్మతలకులోనై ఇబ్బంది పడుతున్నారు. విజయం సాధించినప్పుడు అభినందనలు ఎలా చెబుతారో... ఓటమి పాలైనప్పుడు మరింత ధైర్యం చెబుతూ,వెన్నంటే నడవాలి. ధైర్యంనింపాలి.భరోసా కల్పించాలి.అప్పుడే 15 నుండి 25 సంవత్సరాల మధ్యకాలంలో చేసుకునే యువత ఆత్మహత్యలు తగ్గించగలం. వృద్ధులు, పెద్దల పట్ల మరింత శ్రద్ధచూపాలి.ఆర్థిక స్వావలంబనకే ఎక్కువమంది ప్రాధాన్యత ఇస్తున్న నేటికాలంలో బంధాలు బలపరచుకునే విధంగానూ ఆలోచనలుచేయాలి. ●

# మాజీ మంత్రి, ఎన్సీపినేత సిద్ధిఖీ హత్య

## కుమారుని కార్యాలయంలో ఉండగా కాల్పులు జరిపిన దుండగులు

## ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సిద్ధిఖీ మృతి

## తామే హత్య చేసినట్లు ప్రకటించిన లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్

## ఇద్దరు నిందితుల అరెస్టు



**ముంబయి, అక్టోబరు 13:** ఎన్సీపీ అజిత్‌వర్గం సీనియర్‌నాయకుడు సీనియర్ నేత సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీని హతనయచేసింది తామేనని లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌ప్రకటించింది. సిద్ధిఖీని శనివారం సాయంత్రం ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా పలువురు దుండగులు ఆతడిపై కాల్పులకు పాల్పడ్డారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందారు.

ఈకేసులో అరెస్టు అయిన హరియా నాకు చెందిన కర్నైల్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన వారమని వెల్లడించినట్లు ఇప్పటికే పోలీసులు తెలిపారు. మూడో నిందితుడయిన యూపికి చెందిన శివ కుమార్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సిద్ధిఖీని హత్యచేయడానికి నిందితులు కొన్ని నెలలుగా ప్రణాళికలు రచించారని, ఆయన కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సిద్ధిఖీ నివాసం, కార్యాలయాలపై నిఘా పెట్టారని తెలిపారు. ఈ హత్య చేసినందుకుగాను ఒక్కొక్కరికి బిష్ణోయ్‌గ్యాంగ్ రూ.50వేల అడ్వాన్స్, మారణాయుధాలు ఇచ్చినట్లు తమ విచారణలో తేలినట్లు ముంబయి పోలీసులు తెలిపారు. బాంద్రా ఈస్ట్‌లోని షూటింగ్ స్పాట్‌లో వీరు సుమారు నెలరోజుల పాటు రెకీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బాలివుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పులఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఇది ట్రైలర్ మాత్రమే ముందుంది అసలు సినిమా అంటూ ఆనాడు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ పోస్టుపెట్టారు. తాజా ఘటన నేపథ్యంలో సల్మాన్ ఇంటివద్ద భద్రతను కూడా రెట్టింపు చేసారు. 15రోజుల క్రితమే బాబాకు ప్రాణహాని ఉందని ఆతడి సన్నిహితులు చెప్పడంతో ఆయనకు వైకేటగిరీ భద్రత కల్పించినట్లు పోలీసులు తెలిపారు. భద్రత ఉన్న నాయకుడికే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రతిపక్షనేతలు ఆందోళన వ్యక్తం చేసారు.

ఎన్సీపీనేత సిద్ధిఖీ హత్యఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ హత్యచాలా బాధాకరమైన అంశమని ఈ విషాద సమయంలో ఆయన కుటుంబసభ్యులకు మద్దతుగా ఉంటామని, మహారాష్ట్రలో శాంతిభద్రతలు పూర్తిగా విచ్ఛిన్నం అయ్యాయని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.



# కమలా హ్యారిస్ ఆరోగ్యం భేష్

## ఉపాధ్యక్షురాలి వ్యక్తిగత వైద్యుని ధ్రువీకరణ

**వాషింగ్టన్, అక్టోబరు 13:** అమెరికా ఉపాధ్యక్షురాలు డెమొక్రాట్ల అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్ ఆరోగ్యంభేష్ అని అధ్యక్షురాలిగా విధులు నిర్వర్తించేందుకు ఫిట్‌గా ఉన్నారని ఆమె వైద్యుడు జాషువా సిమన్స్ వెల్లడించారు. హారిస్ దేశాధ్యక్షురాలిగా పనిచేసేందుకు శారీరకంగా మానసికంగా ఫిట్‌గానే ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు హారిస్ మెడికల్ హిస్టరీ ప్రస్తుత స్థితికి సంబంధించి రెండుపేజీల లేఖను విడుదలచేసారు. యుఎస్ ఆర్మీ కల్నల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ సిమన్స్ తాను మూడున్నరేళ్లుగా హ్యారిస్‌కు వైద్యుడుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. 59ఏళ్ల కమలా హ్యారిస్ ఆరోగ్యంగాచురుకైన జీవన శైలిని కొనసాగిస్తున్నారని ఆలేఖలో వివరించారు. తన విధులను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఫిట్‌నెస్ ఆమె కలిగి ఉన్నారన్నారు. కమలా హ్యారిస్‌కు అలర్జీ సమస్య ఉందని దీనికోసం ఆమె అలెర్జీ ఇమ్యునోథెరపీ చేయించు కుంటున్నారన్నారు. కొన్నేళ్లుగా ట్రంప్ తన ఆరోగ్యానికి సంబంధించి పరిమితంగానే సమాచారం విడుదల చేస్తూ వస్తున్నారు. జులైలో తనపై హత్యాయత్నం జరిగినపుడు చెవికి బుల్లెట్ గాయం అయిన తర్వాతకూడా చాలా తక్కువ సమాచారమే ఇచ్చారు. ఈ నేపథ్యంలో తనవైద్యుడు రిలీజ్‌చేసిన లేఖను హ్యారిస్ ప్రచార అస్త్రంగా ఉపయోగించుకుని తన ప్రత్యర్థి ట్రంప్‌ను మరింత ఇరకాటంలోకి నెట్టే అవకాశంఉంది.



# ఖర్గే కుటుంబానికిచ్చిన ఐదెకరాలు తిరిగి ఇచ్చేందుకు నిర్ణయం

## కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న ముడా స్కాం

**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలో ముడా స్కాం ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కుటుంబం కీలక నిర్ణయం తీసుకుంది. ఖర్గే కుటుంబానికిచెందిన సిద్ధార్థ విహార్‌ట్రస్ట్‌కు గతంలో కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్‌బోర్డు కేటాయించిన ఐదు ఎకరాల భూమిని తిరిగిఇచ్చేయాలనినిర్ణయించుకున్నారు. ప్రస్తుతంముడా స్కాంపై విచారణజరుగుతున్న నేపథ్యంలో ఖర్గే కుటుంబం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రాహుల్ ఖర్గే నేతృత్వంలోని సిద్ధార్థ విహార్‌ట్రస్టుకు గతంలో కర్ణాటక ప్రభుత్వం బగలూరులోని హైటెక్ డిఫెన్స్ అండ్‌ఏరోస్పేస్ పార్క్ హార్డ్‌వేర్ సెక్టార్‌లో ఐదు ఎకరాలబూమిని మంజూరు చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. ప్రభుత్వం అధికార దుర్వినియోగంచేస్తోందని బిజెపినేత అమిత్ మాలవీయ విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వం ఐదెకరాల భూమిని సిద్ధార్థ విహార్ ట్రస్టుకు కేటాయించింది. ట్రస్ట్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే ఆయన అల్లుడు రాధాకృష్ణ, కుమారుడు రాహుల్ ఖర్గే మొదలైనవారు ట్రస్టీలు. ఈస్థలం కేటాయింపుల్లో అవకతవకలు అవినీతిజరిగిందని ఆరోపిస్తూ దినేష్ కల్లహళ్లి అనే వ్యక్తి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లోత్‌కు అధికారికంగా ఫిర్యాదుచేసారు. కాగా ఈ విషయంపై కర్ణాటక పరిశ్రమల శాఖమంత్రి ఎంబిపాటిల్ మాట్లాడుతూ రాహుల్ ఖర్గే దరఖాస్తుప్రకారం అర్హతలు పరీక్షించిన తర్వాతనే మెరిట్ ఆధారంగా భూమిని కేటాయించినట్లు వెల్లడించారు. కర్ణాటక రాజకీయాల్లో ఇపుడు ముడా స్కాం ప్రకంపనలు రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ స్కాంలో చిక్కుకున్న సీఎం సిద్ధరామయ్యపై తాజాగా ఈడీ మనీలాండరింగ్‌కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే.



# ఉత్తరాఖండ్‌లో రైల్వేట్రాక్‌పై సిలిండర్

**డెహ్రాడూన్, అక్టోబరు 13:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న ఘటనలు తీవ్ర అందోళన కలిగిస్తున్నాయి. ఉత్తరఖాండ్‌లోని రూర్కీ సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఎల్పీజీ సిలిండర్‌కనిపించడం కలకలం రేపింది. వెంటనే గూడ్స్ రైలు లోకోపైలట్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఉత్తర రైల్వే సిపిఆర్‌ఒ అధికారి వివరాల ప్రకారం లలాండౌర్, ధంధేరా స్టేషన్లమధ్య ఉదయం 6.35 గంటలకు ఈఘటన వెలుగు చూసింది. గూడ్స్ రైలు స్టేషన్ సమీపానికి వస్తుండగా లోకోపైలట్ పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసారు. సిలిండర్‌ను ఘటనా స్థలానికి దూరంగా తీసుకెళ్లిపరి శీలించగా అది ఖాళీది అని తేలింది. స్థానిక పోలీసులు జీఆర్‌పి అధికారులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంబించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. యుపిలోని లలిత్‌పూర్‌లో రైల్వే ట్రాక్‌పై ఇనుపరాడ్లను ఉంచి రైలుపట్టాలు తప్పించేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. అలాగే కాన్పూర్‌లోని రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను గుర్తించడంతో పెద్దప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో ఆర్మీసిబ్బందితో ఉన్న రైలును పేల్చేందుకు కుట్రలుజరిగాయి. రైల్వేట్రాక్‌పై ఉంచిన పేలుడు పదార్థాలు అధికారులు గుర్తించారు. గుజరాత్‌లోని బొటాడ్‌లో పట్టాలపై ఇపుపముక్కను ఉంచిన ఇద్దరు వ్యక్తులను అధికారులు అరెస్టుచేసారు. వరుస ఘటనల నేపథ్యంలో లోకోపైలట్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రమాదాలనునివారించగలిగారు. ఆర్పీఎఫ్, జీఆర్‌పి పోలీసులు రైల్వేట్రాక్‌లపై నిఘా పెంచారు.

# ఆర్జీకర్ వైద్యులకు పెరుగుతున్న మద్దతు

## మరో 77 మంది డాక్టర్లు మూకుమ్మడి రాజీనామాకు హెచ్చరిక

**కోల్‌కత్తా, అక్టోబరు 13:** ఆర్జీకర్ ఆసుపత్రి వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్‌ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయంచేయాలంటూ జూనియర్ వైద్యులుచేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు అపూర్వమద్దతు లభిస్తోంది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన సుమారు 200 మందికిపైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావం ప్రకటించి మూకుమ్మడి రాజీనామాలుచేయగా తాజాగా మరో 77 మంది వైద్యులు అందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు కల్యాణ్ జెఎన్ఎం ఆసుపత్రికి చెందిన 77 మంది వైద్యులు పశ్చిమ బెంగాల్ ఆరోగ్యవర్సిటీ రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో తమ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈనెల 14వ తేదీవరకూ అంటే సోమవారం వరకూ గడువు ఇచ్చామని ఈలోగా డిమాండ్లు పరిష్కరించకపోతే తమ విధులు నిలిపివేస్తామని హెచ్చరించారు.

జూనియర్ డాక్టర్ల నిరవధిక నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడంతోపాటు వారి ఆరోగ్యం క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తంచేస్తూ ఈనిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో వెల్లడించారు. అలాగే పనిచేసే చోట తాము ఎదుర్కొంటున్న మానసిక ఇబ్బందులు ప్రస్తుత పరిస్థితుల్లో పనిచేయలేకపోవడం వెనుక ఉన్న కారణాలను సైతం ప్రస్తావించారు. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. బాధితురాలికి న్యాయంచేయడంతో పాటు ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగంను తక్షణమే తొలగించడంపనిచేసే చోట భద్రతా చర్యలు తీసుకోవడం వంటి డిమాండ్లను అక్టోబరు 14లోగా పరిష్కరించాలని లేదంటే అధికారికంగా తాము మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

ఇదే అంశంపై ఇప్పటికే పలు వురు వైద్యులు మూకుమ్మడి రాజీనామాలు పంపించగా అవి చెల్లవని ప్రభుత్వం ప్రకటించింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వ్యక్తిగతంగా వైద్యులు రాజీనామాలు చేయాలని సూచించింది.

# మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' ప్రత్యేకం



**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలోని రాచనగరి మైసూరు దసరా ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ఎంతో పేరుంది. దాదాపు 400 యేళ్ల చరిత్ర వీటి సొంతం. ఈ యేడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి వేలాది మంది పర్యాటకులు తరలివచ్చారు. మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' అనే సంప్రదాయ కుస్తీపోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పురాతన కాలం నుంచి ఆచారంగా వస్తున్న 'వజ్రముష్టి కళగ' పోటీల్లో జెట్టి వర్గానికి చెందిన వారు పాల్గొంటారు. మైసూరు రాజభవనం ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో.. తమ పోరాట నైపుణ్యాలను ప్రదర్శించారు.

మైసూరు, బెంగళూరు, చామరాజనగర్, చెన్నపట్న ప్రాంతాలకు చెందిన నలుగురు నైపుణ్యం కలిగిన మల్లయోధుల మధ్య ఈ పోరు సాగుతుంది. దీఇన మూలాలు మహాభారత కాలంలో ఉన్నాయి. అప్పట్లో శ్రీకృష్ణుడు ఈ పోటీలు నిర్వహించినట్లు ఇతిహాసాలు చెబుతున్నాయి. అయితే, ప్రస్తుతం ఇది రాష్ట్రంలోని రాజ కుటుంబాల్లో ఓ సంప్రదాయంగా మిగిలిపోయింది. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం గజరాజులతో జంబూ సవారీ నిర్వహించారు. ఈ యేడాది అక్టోబరు 3న ప్రారంభమైన దసరా ఉత్సవాలు సంబూ సవారీతో ముగిశాయి.

మైసూరు దసరా ఉత్సవాలు ప్రథమంగా క్రీ.శ. 1610లో ఆరంభమయ్యాయని, వడయార్ పాలకులు ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారని చరిత్ర చెబుతోంది. క్రీ.శ.1659లో ఆనాటి దొడ్డ దేవరాజు చాముండేశ్వరి దేవాలయాన్ని పునరుద్ధరించి, కొండపైకి వెళ్లటానికి మెట్లు నిర్మించినట్లు శాసనాల్లో లిఖితమైంది. ఈ ఉత్సవాల్లో చాముండేశ్వరీదేవిని తొమ్మిది అవతారాలలో అలంకరించి పూజలు చేయడం అనవాయితీ. చారిత్రక ఆధారాలను బట్టి చాముండేశ్వరి పుణ్యక్షేత్రాన్ని 12వ శతాబ్దంలో హోయసల పాలకులు నిర్మించారు. ఈ ఆలయ గోపురాన్ని దాదాపు 17వ శతాబ్దంలో విజయ నగర పాలకులు నిర్మించారట. 1659లో మూడువేల అడుగుల కొండ శిఖరానికి వెయ్యి మెట్లతో మార్గాన్ని ప్రారంభించారు. మైసూరు సామ్రాజ్యాన్ని పరిపాలించిన ముస్లిం పాలకుడు హైదర్‌అలీ చాముండేశ్వరి అమ్మవారికి అనేక ఆభరణాలు, వస్త్రాలు సమర్పించారని, ఈ సంప్రదాయాన్ని ఆయన కుమారుడు టిప్పుసుల్తానన కూడా కొనసాగించారని చరిత్ర కథనం. నవరాత్రి ఏడో రోజు చాముండీదేవి ఆలయానికి సకల ఆభరణాల్ని అలంకరించటం సంప్రదాయం. ఆ రోజు రాత్రి నుంచి 12 రోజులు సర్వాభరణాలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరిస్తారు. భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా, సంగీత, సాహిత్య, సాంస్కృతిక సంప్రదాయాలకు కూడా ఈ దసరా ఉత్సవాలు వేదికలవుతాయి.

# చెత్తకుప్పలో పడిన చిన్నారిని దత్తత తీసుకున్న ఎస్ఐ దంపతులు

**ఘజియాబాద్, అక్టోబరు 13:** తల్లి ఒడిలో బోసి నవ్వులుకురిపిస్తూ ఇంటికి కళగా ఉండే పసికందు చెత్తకుప్పలో గుక్కపట్టి ఏడుస్తుండటం అందరినీ కలిచివేసింది. ఘజియాబాద్‌లో ఈచిన్నారి ఏడ్పులు విన్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి కుటుంబీకుల ఆచూకీకోసం ఎన్ని ప్రయత్నాలుచేసినా వివరాలు రాలేదు.

దీనితో చిన్నారిపరిస్థితినిచూసి చలించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్రసింగ్ దంపతులు దత్తతతీసుకోడానికి ముందుకు వచ్చారు. 2018లో తమకు వివాహం అయినా ఇప్పటికీ పిల్లలులేరని, విజయదశమినాడు స్వయంగా దుర్గమ్మే ఈ చిన్నారి రూపంలో తమ ఇంటికి వచ్చిందని సంతోషించారు. చిన్నారి దత్తతకోసం ఎస్ఐ ఆతడి భార్య రాశి చట్టప రమైన ప్రక్రియను ప్రారంభించారని ఇన్‌స్పెక్టర్ అంకిత్‌చౌహాన్ తెలిపారు. ప్రస్తుతం శిశువు ఆ దంపతుల సంరక్షణలోనే ఉందని తెలిపారు.

# దుర్గాపూజామండపం వద్ద కాల్పులు: నలుగురికి తీవ్ర గాయాలు



**పాట్నా, అక్టోబరు 13:** దుర్గాపూజా మండపం వద్ద కాల్పుల ఘటన దుమారం రేపింది. బైక్‌లపై వచ్చిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులుజరిపారు. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మండపం వద్దకు చేరుకున్నారు. బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం తెల్లవారుజామున అర్వాలోని దుర్గాపూజా పాండల్‌వద్దకు గుర్తుతెలీని వ్యక్తులు రెండు బైకులపై వచ్చారు. అక్కడున్నవారిపై గన్స్‌తో కాల్పులుజరిపి పారిపోయారు. దీనితో అక్కడున్న స్థానికులు భయపడి పరుగులుతీసారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాండల్‌వద్దకు చేరారు. కాల్పుల్లో గాయపడిన వారిని 19 ఏళ్ల అర్మాన్ అన్సారీ, 26 ఏళ్ల సునీల్‌కుమార్ యాదవ్, 25 ఏళ్ల రోషన్‌ఖుమార్, సిపాహి కుమార్‌గా గుర్తించారు. అర్మాన్ వీపు, సునీల్ ఎడమచేయి, రోషన్ కుడిమోకాలికింద, సిపాహి నడుముపై కాల్పుల గాయాలయ్యాయి. వీరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అం దిస్తున్నారు. మరోవైపు కాల్పుల ప్రాంతంనుంచి రెండు బుల్లెట్‌క్యాట్రిడ్జ్‌లను పోలీసులు రికవరీచేసారు. కేసునమోదుచేసి నిందితులను గుర్తించేందుకు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజీలు పరిశీలన చేస్తున్నారు. దుర్గాపూజ మండపం వద్ద కాల్పులు ఎవరు ఎందుకు జరిపారన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# బాలికలకు కత్తులు పంపిణీ చేసిన బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్

**పాట్నా, అక్టోబరు 13:** అమ్మాయిలను తాకిన దుర్మార్గులచేతులు నరకాలని బిజెపి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా బాలికలకు కత్తులను ఆయన పంపిణీచేసారు. అలాగే పలు దుర్గా పూజా మండపాలవద్దకూడా కత్తులను పంచారు. బీహార్‌లోని సీతామర్హి జిల్లాలో ఈసంఘటన జరిగింది. విజయదశమి వేడుకల సందర్భంగా సీతామర్హి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ ఒకదుర్గామాతా పూజామండపం వద్ద ఆయుధలు, గన్స్, కత్తులకు ఆయుధపూజ నిర్వహించారు. కాలేజీ, స్కూలు పిల్లలకు కత్తులను పంపిణీచేసారు. ఏ దుర్మార్గులయినా మన సోదరీమణులను తాకడానికి ధైర్యంచేస్తే వారిచేతులను ఈ కత్తితో నరకాలని బిజెపిఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ పిలుపునిచ్చారు. దుర్మార్గుల చేతులు నరికే సామర్థ్యాన్ని మన సోదరీమణులు కలిగి ఉండాలి. అవసరమైతే నేను మీరంతా కూడా దీనిని చేయాలి. మన సోదరీమణులపై చెడు ఉద్దేశం ఉన్న దుర్మార్గులందరినీ నాశనం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ దిశగా తాను చేస్తున్న కార్యాచరణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. మరోవైపు నవరాత్రుల సందర్భంగా పలు దుర్గామాతా పూజా మండపాలను బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్ సందర్శించారు. రామాయణం పుస్తకం తోపాటు కత్తులను పలు వురికి పంపిణీచేసారు. ఈవిడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బిజెపి ఎమ్మెల్యే వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# ప్రపంచదేశాల్లో మార్పును తెచ్చేనేత మోడీ

## ఆయన నాకు అత్యంత సన్నిహిత స్నేహితుడు: తన తాజా పుస్తకంలో బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్





**లండన్, అక్టోబరు 13:** బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ భారత ప్రధాని నరేంద్రమోడీ గురంచి ఓ పుస్తకంలో రాసిన పలు విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ప్రపంచ దేశాల్లో మార్పును తీసుకువచ్చే ఉన్నతమైన వ్యక్తిగా మోడీని ఆయన అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి నేత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కాగా ఈ పుస్తకం త్వరలో యుకెలో విడుదల కానుంది. 'అన్‌లీష్‌డ్' పేరిట బోరిస్ జాన్సన్ రాసిన పుస్తకంలో ఆయన తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ ప్రధాని మోడీతో సమావేశమైన వివిధ సందర్భాల గురించి వివరించారు. మోడీతో తన మొదటి సమావేశం గురించి రాస్తూ ఆయనను కలిసినప్పుడు తాను అలౌకిక భావనకు గురవుతానని పేర్కొన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో మోడీ ఒకరని తెలిపారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందాలకు ఆయనే పునాది వేశారన్నారు. '2022లో నేను పలు వివాదాల్లో చిక్కుకున్నాను. వీటిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. కానీ.. రిషి సునాక్ నాకు ద్రోహం చేశారు. ఆయన కారణంగానే సొంత పార్టీ నేతలు కూడా నాకు దూరమయ్యారు' అని బోరిస్ జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన మాజీ భార్య మెరీనా వీలర్ సిక్కు వారసత్వ కుటుంబానికి సంబంధించిన వారని ఆయన వెల్లడించారు. ఇదే పుస్తకంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై బోరిస్ చేసిన సంచలన ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. నెతన్యాహు ఓసారి తన వ్యక్తిగత బాత్‌రూమ్‌ను ఉపయోగించారని ఆ తర్వాత అందులో మాటలు వినే పరికరాలు అమర్చి ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. తాను బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తలు నెలకొంటున్న వేళ ఈ విషయం కీలకంగా మారింది.

# ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే మాపై దాడి చేసినట్టే

## అమెరికా మిత్ర దేశాలకు ఇరాన్ హెచ్చరిక



**టెహ్రాన్, అక్టోబరు 13:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఎప్పుడు, ఎలాంటి ఉపద్రవం వచ్చిపడుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకున్నారు. ఈ తరుణంలో అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే ఇరాన్‌పై దాడికి పాల్పడినట్లేనని, అలాంటి పరిస్థితులే ఎదురైతే టెహ్రాన్ కూడా తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతిస్తున్న నేపథ్యంలో దాని మిత్ర దేశాలకు ఇరాన్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సాయం చేసే ముందు.. ఆ తర్వాత చోటు చేసుకోబోయే పరిణామాలను కూడా తెలుసుకోవాలని హితవు పలికింది. తమ శత్రుదేశానికి సహకరిస్తే.. తమే దాడి చేసినట్లుగానే భావిస్తామని, అందుకు ప్రతిచర్యగా టెహ్రాన్ కూడా దాడులు ఉద్ధృతం చేస్తుందని ఇరాన్ స్పష్టం చేసింది. హెజ్‌బొల్లాపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ.. ఆ సంస్థకు చెందిన కీలక నేతలను హతమార్చిన ఇజ్రాయెల్‌పై దాడికి దిగినట్లు ఇటీవల ఇరాన్ ప్రకటించింది. ఇన్నాల్లూ హమాస్, హెజ్‌బొల్లాకు పరోక్షంగా సాయం చేస్తూ వచ్చిన ఇరాన్.. ప్రత్యక్ష యుద్ధంలోకి దిగేసరికి ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న అగ్రదేశం అమెరికా, ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఆ దేశంపై ఆంక్షలు విధించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడికి ప్రతిస్పందనగా, ఇరాన్‌కు నిధులు వచ్చే మార్గాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇరాన్‌కు చెందిన పెట్రోలియం, పెట్రోకెమికల్ రంగాలపై యుఎస్ ఆంక్షలు పెంచినట్లు ట్రెజరీ డిపార్టుమెంట్ తెలిపింది. ఈ క్రమంలోనే 16 సంస్థలను, 17 నౌకలను బ్లాక్ ప్రాపర్టీగా గుర్తించినట్లు వివరించింది. ఇవి నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీకి మద్దతుగా ఇరానియన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను రవాణా చేస్తున్నట్లు ఆరోపించింది.

# 16న జమ్ముకాశ్మీర్ సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం



**శ్రీనగర్, అక్టోబరు 13:** జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఈనెల 16న ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణ స్వీకారంచేయనున్నారు. బుధవారం తానుప్రమాణం చేయనున్నట్లు స్వయంగా అయనే చెప్పారు. గడచిన ఆరేళ్లుగా రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దయిన తర్వాత జరిగిన తొలిసారిఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీనికితోడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కూడా నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వడంతో ఎన్సీకి మద్దతుపెరిగింది. గతంలో ప్రతి కార్యాచరణ కూడా ఫ్యాక్స్‌ద్వారానే అమలయ్యేదని, ప్రభుత్వం ఏర్పాటు కూడా ఫ్యాక్స్‌ద్వారానే ప్రయత్నించారని, ఫ్యాక్స్‌మెషిన్ పనిచేయనిపక్షంలో మాకు ఇతర ప్రణాళికలున్నాయని ఆయన అన్నారు. ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో మౌలికవనరులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని ముందు మనం క్రికెట్ స్టేడియంను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. దసరా, ఆదివారం శెలవులు కావడంతో సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేస్తామని అన్నారు. అన్నీ అనుకూలించి దైవానుగ్రహం ఉంటే బుధవారం ప్రమాణస్వీకారం జరుగుతుందని అన్నారు. శ్రీనగర్‌లోని క్రికెట్‌స్టేడియంలో లెజెండ్స్ లీగ్‌క్రికెట్ టోర్నీ వీక్షించిన సందర్భంగా ఒమర్ మీడియాతోమాట్లాడారు. 2018లో ప్రభుత్వం ఏర్పాటులో ఫ్యాక్స్‌మెషిన్ ప్రహసనంపై ప్రశ్నించిన మీడియాకు ఆయనవిచిత్రంగా జవాబిచ్చారు. ప్రతి అంశం కూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగేదని, ప్రభుత్వం ఏర్పాటుకూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగిపుడు ఒకవేళ ఫ్యాక్స్ పనిచేయకపోతే మాకు ఇతరత్రా ప్లాన్లు ఉన్నాయని అన్నారు.

# ఇజ్రాయెల్‌పై 9/11 తరహా దాడులకు హమాస్ కుట్రలు

**బీరూట్, అక్టోబరు13:** ఇజ్రాయెల్‌పై గత ఏడాది అక్టోబరు ఏడో తేదీనాటి దాడికి ముందే ముంబయి 9/11 తరహా భారీ దాడులుచేయాలని కుట్రలు పన్నిందని కొత్త ప్రచారం వెలుగులోకి వచ్చింది. ఈమేరకు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. హమాస్ రాజకీయ సైనిక విభాగాలు రెండేళ్లుగా వరుసగా జరిపిన సమావేశాల మినిట్స్‌లో ఈప్లాన్లు పొందుపరిచి ఉన్నాయి. ఈమేరకు ఇరాన్ అధికారులతో హమాస్ నేత యాహ్యాసిన్వార్ సంభాషణలను కూడా గుర్తించారు. వీటిని ఐడిఎఫ్ బలగాలు ఆంగ్లపత్రికలకు అందించాయి. ఒక అమెరికా పత్రిక ఈ పది సమావేశాల మినిట్స్‌ను ప్రచురించింది. సిన్వార్‌తోపాటు ఆతడి సోదరుడు వమ్మద్ డెయిఫ్, మార్వన్ ఇస్సా వీటికి హాజరయ్యారు. ఇజ్రాయెల్‌పై దాడులకు రైల్వేలు, బోట్లు, గుర్రపు బగ్గీలను వినియోగించాలని వారుప్లాన్‌చేసారు. 2021లో అలీఖమేనీ సహా ఇరాన్ కీలక నాయకులను సిన్వార్‌కలిసినట్లు తేలింది. అదనపు ఆర్థిక మద్దతుతోపాటు సైనిక సాయం కూడా కోరారు. ఖుద్స్ చీఫ్ ఇస్మాయిలీ ఖానీతో ఆతడు సంప్రదింపులు జరిపినట్లు తేలింది. హమాస్‌వద్ద ఇజ్రాయెల్‌లోని వివిధ ప్రాంతాలకు సంబంధించి 17వేల ఫోటోలు లభించాయి. వీటినిడ్రోన్లు, శాటిలైట్లు తీసినట్లు తెలుస్తోంది కొన్నింటిని సామాజిక మాధ్యమాల నుంచి సేకరించింది. టెల్ అవీవ్‌లోని 68 అంతస్తులభవనం మోషె అవివ్ ఇజ్రాయిల్ టవర్‌పై దాడులుచేసి నేలమట్టం చేయాలని హమాస్ దళాలు కుట్రలు పన్నినట్లు తేలింది.



ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు జ్ఞాపికను అందజేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, విజయలక్ష్మి

# సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం

## నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్లు బ్లాక్ లిస్ట్‌లోకే

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## డిసిఎంచే రూ.25కోట్ల విలువైన ఆర్అండ్ఆర్ పనులు

## సత్తుపల్లి బ్లాస్టింగ్ బాధిత ప్రాంతాల సందర్శన

**సత్తుపల్లి-ప్రభాతవార్త:** కిష్టారం ఓపెన్‌కాస్ట్ గనివల్ల సర్వస్వం కోల్పోయిన జగన్నాథపురం గ్రామ గిరిజనులకు మండలంలోని చెరుకుపల్లి సమీపంలో 18 ఎకరాల విస్తీర్ణంలో రూ.25 కోట్ల అంచనాలతో సింగరేణి సంస్థ 165 మందికి సకల సౌకర్యాలతో నిర్మించిన ఇళ్లు- బడి-గుడి-చర్చి-కమ్యూనిటీహాల్ తదితర పనులను సత్తుపల్లి ఎంఎల్ఎ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సింగరేణి సిఎండి బలరాంనాయక్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దసరా పర్వదినాన ప్రారంభించారు. ఓపెన్‌కాస్ట్ కోసం త్యాగం చేసి, అన్నీ వదలుకుని గ్రామం నుంచి తరలివెళ్లిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజి కింద ఒక్కొక్కరికి 2 కుంటల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.7.75 లక్షల చొప్పున సింగరేణి సమకూర్చడంతో, ఇళ్లు నిర్మించుకున్నారు. ఇట్టి నిర్మాణాల తీరును డిప్యూటి సిఎం భట్టి, సిఎండి బలరాం నాయక్, ఎంఎల్ఎ రాగమయి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్ట్ ప్రభావం మూలంగా, బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల సత్తుపల్లి లోని ఎన్‌టిఆర్‌నగర్, కిష్టారం, రేజర్ల, వెంగళరావునగర్ కాలనీల్లో దెబ్బతింటున్నాయని, ఇళ్ల పరిస్థితులను భట్టి దృష్టికి తీసుకువెళ్లడంతో, వెంగళరావునగర్ బాధితులను ఎంఎల్ఎ, సిఎండిలతో కలిసి భట్టి పరిశీలించారు. ఈ ఇళ్ల పక్కనే జెవిఆర్ ఓసి ఉండటంవల్ల గత పదేళ్లకుపైగా బాంబ్ బ్లాస్టింగ్స్ వల్ల ఇళ్లు దెబ్బతినడంతో, నానా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో డి సిఎం భట్టి మాట్లాడుతూ, బొగ్గుకోసం గనుల్లో వాడుతున్న బాంబుల వల్ల దెబ్బతిన్న ఇళ్ల వాళ్లందరికీ న్యాయం చేస్తామన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాం తాలను ఆదుకోవాలని గతంలో సింగరేణి వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి వల్ల ఇబ్బందులు పడుతున్నామని, ఎంఎల్ఎ రాగమయి తన దృష్టికి తీసుకువచ్చారని, భట్టి వివరించారు. తాను ఈ బాధలన్నీ ఈరోజున స్వయంగా చూసి నొచ్చుకున్నానన్నారు. మళ్లీ సింగరేణి వారికి ఇప్పుడే ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తున్నానని చెప్పారు.

**కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి**

సింగరేణిలో పనులు చేసి అసంతృప్తిగా వదిలేసిన వారిని నాణ్యతలేని పనులు చేసిన కాంట్రా క్టర్లను, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని అవసరమైతే అరెస్ట్‌లకు కూడా సిద్ధపడాలని భట్టి విక్రమార్క సింగరేని యాజమాన్యానికి సూచించారు. ఆర్ఓ ప్లాంట్ నిర్మించి, పట్టించుకోని వారిపైనా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజి పనులు ప్రారంభించి వస్తున్న భట్టిని మార్గమధ్యంలో కిష్టారం గ్రామంలో టిప్పర్అండ్‌లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి నాగేశ్వరరావు బృందం ఆపి, తమ లారీలకు బొగ్గు లోడింగ్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి వారికి చెప్పి తగిన న్యాయం చేస్తానని భట్టి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్ఎ రాందాస్‌నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టాదయానంద్ విజయ్‌కుమార్, ఎఎంసి ఛైర్మెన్ దోమా ఆనంద్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ళ అప్పారావు, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ తోట సుజనారాణి, ఎజిఎం సివిల్ రామకృష్ణ, ఎస్‌సి సివిల్ రవికుమార్, ప్రాజెక్ట్ అధికారులు ఎంవి నరసింహారావు, ప్రహ్లోద్, అధికారులు అనధికారులు ఇందులో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదు

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం ఇచ్చిన తీర్పులో చాలాఅంశాలు ఉన్నాయని, తీర్పు పట్ల చాలా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదని,పశ్నించుకుంటే భవిష్యత్తులో రిజర్వేషన్లకే ప్రమాం పొంచి ఉందని అన్నారు. ఆదిలాబాద్‌లో మాలల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలు అందరూ ఐక్యంగా పని చేయాలని,. మాలల్లో ఉన్న సంఘాలన్నీ ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అందరు కలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని అన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే మాలల సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఎస్సీల పట్ల ఇంకా వివక్ష ఎందుకు ఉందో అర్థం కాదని, ఈ వివక్ష పోవాలంటే ఎస్సీల పిల్లలంతా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఎస్సీ కాలనీలు ఊళ్లకు చివరన ఉంటాయని, అక్కడ రోడ్లు కానీ,డ్రైనేజీలు కానీ సక్రమంగా ఉండవని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీల లభివృద్ధికి ఎవరూ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నానని, తన సొంత నిధుల్లో 25శాతం వరకు ఎస్సీ కాలనీల అభివృద్ధికే కేటాయిస్తున్నామని వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం.. ఇద్దరు మృతి



**కరకగూడెం, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని మద్దెలగూడెం డబుల్ బెడ్స్ సమీపంలో మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మృతులు మడకం భద్రు(60) హిమ్లాదేవ (27)స్థానిక ఎస్సై ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మాదనగూడెం గ్రామానికి చెందిన మడకం భద్రు, దంతెవాడ జిల్లా పరా కాకడి గ్రామానికి చెందిన హిమ్లా దేవ శనివారం ద్విచక్ర వాహనంపై రేగళ్ల గ్రామం నుండి వీరాపురం క్రాస్‌రోడ్డు వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కేసు నమెదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# నెహ్రూ ఆలోచనలను దెబ్బతీయాలని చూస్తోన్న బిజెపి

## ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** బిజెపి నెహ్రూ ఆలోచలను చంపేయాలని చూస్తుందని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నెహ్రూ సైంటిఫిక్ ఆలోచనలను దెబ్బకొట్టాలని బిజెపి భావిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నిశ్శబ్ద విప్లవ నాయకుడు అన్నారు. తమిళనాడులో కరుణానిధి, జయలలితను విప్లవనాయకులు అంటారు. సిఎం రేవంత్‌రెడ్డిని కూడా విప్లవ నాయకుడు అని పిలవాలన్నారు. ప్రక్షాళన, ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ చేయడం సాధనయం కాదని మాకు తెలుసునన్నారు. ప్రతిపక్షాల దగ్గర మేము పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బిజెపి నాయకులు ఏడు లక్షల కోట్లు అప్పులు తెచ్చి తెలంగాణాకు ఏమి చేశారని చెప్పాలి. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను అభివృద్ధి చేయడం కోసం పగలు, రాత్రి కష్టపడుతున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలబెట్టాలని కంకణం కట్టుకున్నారు అన్నారు. యువకుల కోసం స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చింది. రాజ్యాంగ విలువల్ని కాపాడింది సిఎం రేవంత్ అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాయాలని చేసేది బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అన్నారు. హైడ్రా, మూసి వలన ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు ఉంటాయి.బిఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. 10 సంవత్సరాలలో ఐదు వేల పాఠశాలలు మూతపడ్డాయన్నారు. రాష్ట్రంలో 28 నియోజకవర్గలలో అంతర్జాతీయంగా ప్రమాణాలతో ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

# ప్రైవేటు వర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రైవేటు యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్నారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. కేజీ టూ పిజి ఉచిత విద్య అందిస్తామని గత ప్రభుత్వం ప్రజల చెవులలో పువ్వులు పెట్టింది. గత పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయింది. విద్యావ్యవస్థ రూ.21,292 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు స్వాగతిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాలలో స్కూల్, హాస్టళ్లలో కనీస వస్తువులు లేకుండా అధ్వాన్నంగా మురికి కూపాలుగా మారాయన్నారు.తొమ్మిది నెలల్లో ఆ మురికి కుపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కడిగేసిందన్నారు

# పదేళ్లలో పాశవిక పాలన కొనసాగింది

## బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10 సంవత్సరాలు పాశవిక పాలన కొనసాగిందని బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి నిర్లక్ష్య ధోరణికి సిఎం రేవంత్‌రెడ్డి చరమగీతం పాడుతున్నాడు అన్నారు.ఉన్నత కుటుంబాలతో సమానంగా పేద, విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా గురుకులాల స్థాపన జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్‌రెడ్డి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యా, వైద్య రంగం గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయ్యాయి. 10 సంవత్సరాలలో ఐదు వేల పాఠశాలలు మూతపడాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని నియోజకవర్గాలలో గురుకులాలను నిర్మిస్తాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

## ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదు..

# ఎక్కడా ఉల్లంఘనలు జరగలేదు

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ సహా, ఇతర నియామకాలు రాజ్యాంగ బద్ధంగానే జరిగాయని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఎక్కడా ఉల్లంఘనలు జరగలేదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదన్నారు.

కాగా బిఆర్ఎస్ ఎమెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అతనికి ఇటీవల ప్రభుత్వ చీఫ్ విప్ పదవి ఇచ్చారు. దీనిపై హరీశ్‌రావు స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయితే హరీశ్‌రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. కెసిఆర్ హయాంలో హరీశ్‌రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్న సమయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, అప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారని విమర్శిం చారు.అన్ని అంశాలనను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే మండలి చైర్మన్,స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. సంప్రదాయ ప్రకారమే ప్రతిపక్ష సభ్యుడికి పిఏసీ చైర్మన్ పదవి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. వ్యవస్థలను అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని, హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లోకి ఎలా చేర్చుకున్నారని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. అనర్హత పిటీషన్ల అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ప్రభుత్వ చీఫ్‌విప్‌గా మహేందర్‌రెడ్డి నియామకం రాజ్యాంగ విరుద్ధం

## మీడియాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని, శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి నియామకం ఇందుకు మరో ఉదాహరణ అని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. బిఆర్ఎస్ నుంచి ఎన్నికైన మహేందర్‌రెడ్డిని ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమించడ రాజ్యాంగ విరుద్ధమని, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందని ఆక్షేపించారు. ఆదివారం ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. మండలిలో బిల్‌పాస్ చేయించడం, ప్రభుత్వ బిజినెస్ జరిగేలా చూడటం చీఫ్ విప్ బాధ్యత అని, మహేందర్‌రెడ్డి ఇప్పుడు ఎవరికి విప్ ఇస్తారని ప్రశ్నించారు. ఆయన అధికార పార్టీ సభ్యులకు విప్ ఇస్తారా? లేక ప్రతిపక్ష పార్టీ సభ్యులకు విప్ ఇస్తారా? అని అడిగారు. బిఆర్ఎస్‌కు కూడా మండలిలో విప్ ఉంటారని, సభకు హాజరు,బిల్లుపై ఓటింగ్ సమయంలో బిఆర్ఎస్ విప్ కూడా పార్టీ సభ్యులకు విప్ ఇస్తారని హరీశ్‌రావు వివరించారు. ఇప్పుడు బిఆర్ఎస్ విప్ ప్రభుత్వ చీఫ్ విప్‌కు కూడా విప్ ఇస్తారని పేర్కొన్నారు.

చీఫ్ విప్ ఇప్పుడు బిఆర్ఎస్ విప్ ప్రకారం నడుచుకుంటారా? అని ఆయన ప్రశ్నించారు. పిఏసీ చైర్మన్ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారని గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు సంబంధం లేదు అన్నారని, ఇప్పుడు బిఆర్ఎస్‌కు చెందిన మహేందర్‌రెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మహేందర్‌రెడ్డిపై చైర్మన్ వద్ద ఇప్పటికే అనర్హత పిటీషన్ పెండింగ్‌లో ఉందని, పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే ప్రభుత్వ చీఫ్ విప్‌గా చైర్మన్ బులెటిన్ ఇచ్చారని తెలిపారు. మహేందర్‌రెడ్డిపై అనర్హత పిటీషన్‌కు ఇంతకు మించిన ఆధారం ఇంకా ఏం ఉంటుందని ప్రశ్నించారు. చైర్మన్ ఇచ్చిన బులెటిన్ అనర్హత పిటీషన్‌కు మరింత బలం చేకూర్చిందని, ఆ బులెటిన్‌ను కూడా అనర్హత పిటీషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని హరీశ్‌రావు చెప్పారు. ఎమ్మెల్సీ హోదాలోనే ఆగస్టు 15, సెప్టెంబర్ 17న మహేందర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారని పేర్కొన్నారు. ఇతర పార్టీల వారిని మంత్రివర్గం లోకి తీసుకోరాదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని హరీశ్‌రావు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# కొడంగల్‌పై సిఎం రేవంత్‌రెడ్డి సవతితల్లి ప్రేమ

## ఫార్మా కంపెనీలపై పోరాటం ఆగదు

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డికి తన స్వంత గ్రామంపై ఉన్న మమకారం తనకు ఓట్లేసి గెలిపించిన కొడంగల్ ప్రజలపై లేదని, కొడంగల్‌పై సవతితల్లి ప్రేమ చూపిస్తు న్నాడని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన కొడంగల్‌లో పర్యటించి ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్దానిక మున్సిపల్ కౌన్సిలర్ మధు సూదన్‌యాదవ్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తన స్వంత గ్రామం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లిలో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు మం జూరీతో పాటు రూ.350 కోట్లు మంజూరీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎందుకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టును మంజూరీ చేయ లేదని ప్రశ్నించారు. స్వంత గ్రామంపై ఉన్న శ్రద్ధ కొడంగల్‌పై ఎందుకు చూపడం లేదన్నారు. సోలార్ విద్యుత్ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఆశతో ఉన్న కొడంగల్ ప్రజల ఆశలపై సీఎం నీళ్ళు జల్లాడని ఆరోపించారు. సీఎం ఇప్పటికైనా కొడంగల్ నియోజకవర్గంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టును మంజూరు చేసి ఉచిత విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు.మరోపక్క ఫార్మ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులకు మద్దతుగా తాను పాదయాత్ర చేపడితే తనను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఫార్మ కంపెనీల కోసం ఇబ్రహీంపట్నం,మహేశ్వరంలో 14వేల ఎకరాలను గత ప్రభుత్వం తీసుకోగా వాటిని మరుగున పడేసి దుద్యాల మండలంలో ఫార్మ కంపెనీల ఏర్పాటుకు సంసిద్ధం కావడం సరికాదన్నారు.ఫార్మ కంపెనీలతో పోల్యూషన్ కారణంగా రైతుల పంటలు దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాద ముందని, కొత్తూర్ సమీపంలో గల న్యాట్ ఫార్మ కంపెనీతో జరుగుతున్న ఇబ్బందులే నిదర్శనమన్నారు. ఫార్మా కంపెనీలకు బదులుగా ఐటీ, టెక్స్‌టైల్స్ కంపెనీలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత యవతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి ఉసే ఎత్తడం లేదని అన్నారు.రైతుభరోసా ఎందుకు ఇవ్వడం లేదని,రూ.4వేల పింఛన్, కళ్యాణలక్ష్మీ తులం బంగారం ఏమైందని,రైతులకు పూరి స్దాయిలో రుణామాఫీ కాలేదని,దీపావళిలోపు రైతు భరోసా,రైతులందరికి రుణమాఫీ చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ అధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రావు, కుర్వ మధు, మధు సూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,డాక్టర్ నవాజ్

# సనాతన ధర్మంతో కుటుంబ వ్యవస్థ బలోపేతం

## రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్ జ్యోతి

## రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి కన్నయ్యలాల్

**ములుగు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సనాతన ధర్మం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తుందని, శ్రీరాముని చరిత్ర అన్నదమ్ములు, తల్లి బిడ్డలు, భార్య భర్తల బంధం తెలుపుతుందని రాష్ట్రీయ సేవికా సమితి జిల్లా ప్రముఖ్, ఉపాధ్యాయురాలు వాంకుడోతు జ్యోతి అన్నారు. ప్రపంచ దేశాలకు భారత దేశం ఓ ప్రయోగశాల అని, విదేశీ సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న దేశాల్లో భారత సంస్కృతి, సంప్రదాయాలు చుక్కానిగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు లోని సాధన స్కూల్ సమీపంలో ధర్మజాగరణ సమితి ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసుర వధ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వాంకుడోతు జ్యోతితో పాటు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా సీనియర్ జడ్జి టి. కన్నయ్యలాల్ హాజరై రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఆమె మాట్లాడుతూ, దేశ సంస్కృతిని కాపాడుకోవడం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న దేశంలో పాశ్చాత్య సంస్కృతి ఆనవాళ్ళతో నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. హైందవ ధర్మం, శాస్త్రీయ తను మేలవించుకొని ఉంటుందని, ప్రతి విషయంలో సైన్స్ కనిపిస్తుందని తెలిపారు. సమాజంలో స్త్రీలను గౌవరించడం నేర్చుకోవాలని, చిన్ననాటి నుంచి పిల్లలకు నేర్పాలన్నారు. తల్లి. చెల్లి, భార్య, కూతురు ఇలా వారి మధ్య బేధాలను తెలియజేస్తూ సోదర భావంతో మెలిగేలా చూడాలన్నారు. ములుగు జిల్లాకు చెందిన బీట్ బాక్సర్ పొన్నం రాణా ప్రతాప్, బొమ్మతో మిమిక్రీ చేసిన ప్రతీక్, మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణాచారి, రేలా విజయ్‌తో పాటు, కూచిపూడి నృత్యాలు ఆటాపాటా భక్తులను అలరించాయి. కార్యక్రమంలో సిఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, శాశ్వత కమిటీ సభ్యులు బండారి రఘు, కన్నోజు సునీల్, కొండి రవీందర్ 70 మంది శాశ్వత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# నేడు సచివాలయంలో దివ్యాంగుల ప్రత్యేక పోర్టల్‌ను ఆవిష్కరించనున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** వికలాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లను తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని రానుంది. vikalangulajobportal. telangana.gov.in పోర్టల్‌లో నిరుద్యోగ వికలాంగులు నమోదు చేసుకుంటే ప్రైవేటు కంపెనీలలో వారికి తగిన ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. యూత్4జాబ్స్ స్వచ్ఛంద సంస్థలో కలిసి ఆన్‌లైన్‌పోర్టర్‌లోను ప్రభుత్వం రూపొందించింది.


# జలవిద్యుత్ డైరెక్టర్‌గా సచ్చిదానందం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ జల విద్యుత్ (హైడల్) డైరక్టర్‌ను రాష్ట్ర సర్కార్ నియమించింది. జల విద్యుత్ డైరక్టర్‌గా ఎం సచ్చిదానందానికి బాధ్యతలను కట్టబెడుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిజి జెన్కో సిఎండి రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సచ్చిదానందం జెన్కో డైరక్టర్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో జల విద్యుత్‌కు కొత్త డైరక్టర్ నియమితులయ్యేంత వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేవీ రాడార్‌కు రేపే భూమిపూజ

## ఆ నిర్మాణం పర్యావరణానికి చేటు తెస్తుందంటున్న స్థానికులు

**పూడూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** జనజీవన స్రవంతిని దిగమింగే నేవీ రాడార్ స్టేషన్ మాకొద్దంటూ వికారాబాద్ జిల్లా పూడూరు దామగుండం అడవిలో వివిధ రాజకీయ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇటీవల నిరసనలు వ్యక్తపరిచినా ప్రభుత్వం మాత్రం తన పని తాను చేసుకుపోతోంది. దేశరక్షణ కోసం ఇక్కడ నేవీరాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు గతంలో కేంద్రం ప్రకటించగా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ రాడార్‌స్టేషన్ ఇక్కడ నిర్మిం చడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు అడవికి ఎలాంటి ప్రమాదం లేదని వాదిస్తూ నిర్మాణానికి టేకులబీడు తాండ సమీపంలో భూమి పూజ చేసేందుకు అధికార యంత్రాంగం ఈ నెల 15న మూహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను ఆదివారం నేవీ అధికా రులతో కలిసి పరిశీలించేందుకు ఇక్కడికి వచ్చిన డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పనులను ప్రారంభించేందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తోపాటు సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు వస్తున్నట్లు తెలి పారు. అయితే ఈ రాడార్ స్టేషన్ రేడియేషన్ వల్ల ఈ ప్రాంతంలోని చుట్టు ప్రక్కల గ్రామాల్లోని జనాలతోపాటు మూగజీవాల మనుగడ కష్టమేనని పలు ప్రజాసంఘాలు భయాందోళనలు వ్యక్తపరుస్తున్నాయి. దీనితోపాటు 2900 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుచేసే నేవీరాడార్ స్టేషన్ వల్ల అడవిలోని 12 లక్షల చెట్లను నరకడంతో ఇక్కడ నివసించే వేలాది పక్షులు, జంతువులు నశించి పోయే ప్రమాదం ఉందని అటవీ సంరక్షణ, జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు.



# గీసుకొండ పోలీస్‌స్టేషన్‌లో పరకాల పంచాయితీ!

## ఏకంగా సిఐ కుర్చీలోనే బైఠాయించిన మంత్రి కొండా సురేఖ

## మళ్లీ రచ్చకెక్కిన కొండా-రేవూరి మధ్య వర్గపోరు

## కొండా వర్గీయులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇలాకాలో మంత్రి కొండా సురేఖ ఏకంగా గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో పంచాయితీ చేసిన సంఘటన ఇది. పోలీస్‌స్టేషన్‌లో మంత్రి పంచాయితీ ఏమిటని అసంతృప్తి వ్యక్తమైంది. మంత్రి అయితే ఏకంగా పోలీస్‌స్టేషన్‌లో పంచాయితీ పెట్టడంపై రాజకీయ వర్గాల్లో తీవ్రచర్చకు దారితీసింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ మధ్య వర్గపోరు రోజురోజుకు అగ్గి రాజేసు కుంటుంది. గతంలో తమ కార్యకర్తలకు పదవులు అప్పగించడం లేదని, తమ ప్రమేయం లేకుండానే వేరే వ్యక్తులను నియమిస్తున్నారని కొండా సురేఖ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగానే మరోసారి పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో తమ వర్గానికి సంబంధించిన వ్యక్తులపై దాడిచేసి పోలీసులతో వేధింపులకు గురిచేశారని కొండా వర్గీయులు ఆందోళన బాటపట్టారు. ఈ సందర్భంగా గీసుకొండలోని ధర్మారం గేటువద్ద గంటకుపైగా ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఫొటో లేదని ఆ వర్గీయులు మంత్రి కొండా వర్గంపై దాడి చేసినట్టుగా పోలీసులు చెబుతున్నప్పటికీ ఇదంతా ఆ పథకం ప్రకారం నేను చేశానంటూ కొండా వర్గీయులు చెబుతున్నారు. భవానీ మాల వేసుకున్న కొంతమంది కొండా వర్గీయులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చితక బాదారని పోలీసులపై ఆరోపణలు రావడంతో విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ హుటాహుటిన గీసుకొండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిసిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గీసుకొండ ఎసిపిని, సిఐని రిలీవ్ చేయాలని పోలీస్‌స్టేషన్‌కు తన వర్గీయులతో కొండా సురేఖ ఆందోళన బాటపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో బైఠాయించారు. దీంతో కొండా వర్గీయులు భారీ సంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. గీసుకొండలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## సామాన్య భక్తులకు పెద్ద పీట

## సౌకర్యవంతంగా శ్రీవారి మూలమూర్తి, వాహన సేవల దర్శనం

### దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల సంతృప్తి : టిటిడి ఇఒ జె. శ్యామలరావు



**తిరుమల, అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడిలోని అన్ని విభా గాలు సమన్వయంతో సేవలందించినట్లు టిటిడి ఈవో జె.శ్యామల రావు చెప్పారు. టిటిడి సిబ్బంది సంయమనంతో ప్రణాళిక బద్ధంగా, సీనియర్ అధికారులు పర్యవేక్షణలో సేవలందిం చారని తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన సౌకర్యంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంచయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో అక్టోబర్ 4 నుండి 11వ తేదీ వరకు శ్రీ వారి బ్రహ్మోత్స వాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 4వ తేదిన శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అక్టోబర్ 5వ తేది పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున రూ. 13.45 కోట్లతో నూతనంగా నిర్మిం చిన వకుళమాత వంటశాలను ప్రారంభించారు. ఆరు లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శిం చుకున్నారు. 15 లక్షల మంది భక్తులు శ్రీవారి వాహన సేవలు వీక్షించారన్నారు. గరుడ సేవలో 82043 మంది దర్శించుకున్నారు. గరుడసే వలో దాదాపు 3.5లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. ఏడు లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ విక్రయించిన మొత్తం లడ్డూలు 30 లక్షలు, హుండీ కానుకలు 26 కోట్ల రూపాయిలు, తలనీలాలు సమర్పించుకున్న భక్తుల సంఖ్య 2.6 లక్షల మంది, భక్తులకు 32713 గదులు కేటాయించామన్నారు. బ్రహ్మోత్సవాల్లో 475 లక్షల గ్యాలన్ల నీటి వినియోగం చేసామన్నారు. కల్యాణవేదిక వద్ద వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శన నాడు నేడు కాన్సెప్ట్‌తో ఫోటో ఎగ్జిబీషన్, అటవీ, శిల్ప కళాశాలలచే ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. తిరుమలలో పలు ప్రాంతాల్లో దేవతామూర్తులు విద్యుత్ కటౌట్లతో పాటు 32 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో నాలుగు మాడ వీధు లలో 23, ప్రధాన కూడళ్ళలో 9 ప్రత్యేకంగా తిరుపతిలో 7 డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల 8 రోజుల్లో 26 లక్షల భోజనాలు, అల్పాహారం అందించడమైం దన్నారు. గరుడసేవ రోజు 8.71 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం, 3.47 లక్షల మందికి టి, కాఫి, పాలు, బాదం పాలు, 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 4 లక్షల తాగునీరు బాటిళ్ళు, స్నాక్స్‌గా సున్నుండలు, బిస్కెట్లు అందించారు. సుమారు 45 మంది డాక్టర్లు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 13 అంబులెన్సులు వినియోగించడమైంది. 68 వేల మందికి పైగా భక్తులు వైద్య సేవలు నిర్వహించారు. తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్యం కోసం 1365 మంది సిబ్బంది గరుడ సేవ రోజు అదనంగా 600 మంది సిబ్బంది ఏర్పాటు చేసామన్నారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 18 రాష్ట్రాల నుండి వచ్చిన 261 కళాబృందాల్లో 6884 మంది కళాకారులు కళారూపాలను ప్రదర్శించారు. వాహన సేవలతో పాటు తిరుమల తిరుపతిలో ప్రదర్శించిన కళాకృతులు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో సంతోషించారు. శ్రీవారి ఆలయంతో పాటు పలు కూడళ్ళు, అతిథి గృహాల వద్ద శోభాయమానంగా పుష్పాల అలంకరణలు, పుష్ప ప్రదర్శన నిర్వహించారు.

## రాష్ట్రంలో 3 రోజులు తేలికపాటి వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** తెలంగాణలో రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు,మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేసింది. ప్రధానంగా ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబా బాద్, వరంగల్, హనమకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

## అలయ్ బలయ్ కార్యక్రమాన్ని బహిష్కరించిన సిపిఐ నేత నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** అలయ్ బలయ్ కార్యక్రమాన్ని సిపిఐ సీనియర్ నేత నారాయణ బహిష్కరించారు. ప్రొ.సాయిబాబా మరణానికి నిరసనగా ఈ కార్యక్రమానికి హాజరు కావడంలేదని సిపిఐ సీనియర్ నేత నారాయణ తెలిపారు. అలయ్‌బలయ్ కార్యక్రమానికి రాకపోవడానికి గల కారణాలు తెలుపుతూ ఆదివారం లేఖ విడుదల చేశారు. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అయిన జిఎన్ సాయిబాబా 90 శాతం ఆర్థోపెడికల్ ఛాలెంజ్‌తో ఉన్నప్పటికీ భారత ప్రభుత్వం అరెస్ట్ చేసిందని తెలిపారు. విచారణలో హక్కు అయిన బెయిల్‌ను కూడా కోర్టు తిరస్కరించిందని దర్యాప్తు సంస్థలు సాయిబాబాను అక్రమంగా 10 ఏళ్ల పాటు నిర్బంధించిన తర్వాత న్యాయస్థానం అతన్ని నిర్దోషిగా నిర్ధారించిందని గుర్తు చేశారు. తాను,తన పార్టీ ప్రొఫెసర్ సాయిబాబా రాజకీయాలను అంగీకరించకపోవచ్చునని, కానీ ఆయన విషయంలో మానవ హక్కుల ఉల్లంఘణ జరిగిందని పేర్కొన్నారు.

# హైడ్రా, మూసీ ప్రక్షాళన, ఫోర్త్ సిటీపై ఎంపిలతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** ఫార్మా డెవలప్‌మెంట్ కోసం తీసుకున్న భూములను ఫోర్త్ సిటీ కోసం వినియోగించడంపై ప్రభు త్వాన్ని ప్రశ్నించాలని రాష్ట్ర బిజెపి నిర్ణయం తీసుకుంది. దీనిపై ఉధృతంగా పోరాడాలని, ఫోర్త్ సిటీ కోసమే అయితే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేయాలని బిజెపి భావిస్తోంది. బిజెపి ఎంపీలతో కేంద్ర మంత్రి,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. అలయ్ బలయ్ అనంతరం దిల్ ఖుషా గెస్ట్ హౌస్‌లో ఆదివారం సమావేశమయ్యారు. తొలుత హర్యానా,జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ఇన్‌చార్జీగా వ్యవహరించిన జమ్ము కశ్మీర్‌లో బిజెపికి మంచి ఫలితాలు రావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీలు కిషన్‌రెడ్డిని అభినందించారు. శాలువతో సన్మానించారు. కాగా, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చ కొనసాగింది. హైడ్రా,మూసీ, ప్రక్షాళన,ఫోర్త్ సిటీ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్,కేంద్ర హోమ్‌న శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, సీనియర్ నేతలు సుధాకర్‌రెడ్డి, రామచందర్‌రావు తదిత రులు హాజరయ్యారు.

# శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం

## విశ్వగురు స్థానంలో భారత్ కోసం మోడీ కృషి ఫలించాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం ఆవరణలో బండి సంజయ్ కుమార్, పార్టీ నేతలు, భక్తులతో కలిసి శమీ పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ పవిత్రమైన శక్తివంతమైన విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ విజయాలు అందించాలి, స్వార్థం, కల్మషం వీడి శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని, కష్టసుఖాలను పంచుకుందాం, గతంలో జరిగిన మంచి చెడులను బేరీజు వేసుకుని మంచి జరిగేలా అమ్మవారిని వేడుకుందామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో శక్తివంతమైన భారతదేశం నిర్మాణం కోసం చేస్తున్న కార్యక్రమాల్లో ఎలాంటి అవరోధాలు లేకుండా విజయం చేకుర్చాలని, భారతమాతను విశ్వగురు స్థానంలో ఉంచేదుకు మోదీ చేస్తున్న కృషి సహకారమయ్యేలా అమ్మవారి ఆశీస్సులందించాలని అన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ తోపాటు తెలంగాణ అభివృద్ధి చెందేలా అందరం కలిసి భాగస్వాములు కావాలన్నారు.

# అత్త, కోడలిపై భర్తల ముందే గ్యాంగ్‌రేప్

## దసరా రోజున నల్లబొమ్మనపల్లిలో దారుణం

## ఎపిసిఎం, హోంమంత్రి సీరియస్

## పోలీసుల అదుపులో నిందితులు

**హిందూపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లోని చిలమత్తూరు మండలంలోని నల్లబొమ్మన పల్లిలో అత్తాకోడలిపై సామూహిక అత్యాచారం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత వెంటనే స్పందిస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ రేంజ్ డిఐజి, ఎస్పిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పి రత్న నేతృత్వంలో నాలుగు స్పెషల్ టీంలు రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో సిసి పుటేజి ఆధారంగా నేరం జరిగిన 24 గంటల్లోపే ఐదుగురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నగరానికి చెందిన కౌలుబజార్ నుండి కొన్ని నెలల క్రితం చిలమత్తూరు మండలంలో నిర్మాణంలో వున్న ఫ్యాక్టరీలో వాచ్‌మెన్‌గా పొట్టకూటి కోసం వలస వచ్చి చేరారు. ఈ నేపథ్యంలో హిందూపురం పట్టణానికి చెందిన నేర చరిత్ర కలిగిన దుండగులు, ముగ్గురు మైనర్లు ద్విచక్రవాహనాల్లో ఫ్యాక్టరీ ప్రాంతానికి వెళ్లి అత్తాకోడలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. తండ్రి, కొడుకుని చితకబాది చంపుతామని ఇద్దరు వ్యక్తులు బెదిరిస్తుండగా నలుగురు నిందితులు అత్తాకోడలిపై అత్యాచారం జరిపారు. ఈ దుర్ఘటన దసరా పండుగ రోజు తెల్లవారుజామున చోటు చేసుకోవడం ప్రజల్లో విషాదాన్ని రేకెత్తించింది. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి నేరస్తులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశాలిచ్చారు. సమాచారం అందుకున్న ఎస్పి రత్న హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురు నిందితులు ఘటనలో పాల్గొనగా ఐదుగురు పోలీసుల అదుపులో వున్నారు. మరొక నిందితుని కోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సోమవారం హిందూపురంలో జిల్లా ఎస్పి మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితులను అరెస్ట్ వివరాలు వెల్లడించనున్నట్లు తెలిసింది.

కాగా టిడిపి, వైసిపి మధ్య గ్యాంగ్‌రేప్ ఘటన విమర్శలు, ప్రతి విమర్శలకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డిఎ కూటమి హయాంలో ఆడవాళ్లకు రక్షణ లేదని గ్యాంగ్‌రేప్‌లు, హత్యలు పెచ్చరిల్లి పోయాయని జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషాశ్రీ, నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డిలు విమర్శించారు. దీనికి కౌంటర్‌గా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేరాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ఘాటుగా విమర్శించారు. కాగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించేందుకు వైఎస్సార్సీ నాయకులకు పోలీసులు ఎంట్రీ ఇవ్వలేదు. మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్పలు మాత్రమే పరామర్శించారు. మహిళలైన తమకు బాధితుల పరామర్శకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషశ్రీ, దీపిక వేణురెడ్డిలు డిఎస్పి మహేష్‌తో వాగ్వివాదానికి దిగారు. తదుపరి మీడియాతో మాట్లాడి వెళ్లిపోయారు.

## మాజీ మంత్రి కెటిఆర్

# కాంగ్రెస్ నేతలను ఇడి నుంచి రక్షిస్తున్న పెద్దన్న ఎవరు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** కాంగ్రెస్,బిజెపి బంధంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులపై ఈడీ దాడులు జరుగుతున్నా ఎవరు నోరు మెదపడం లేదని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకులను ఈడీ నుంచి రక్షిస్తున్న పెద్దన్న ఎవరు అని ప్రశ్నించారు. ఫిక్షన్ కంటే వాస్తవం వింతగా ఉంటుందని అంటుంటారని, రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తుంటే దాన్ని నమ్మక తప్పడం లేదని కెటిఆర్ అన్నారు. అందుకు సంబంధించిన రెండు ఘటనలను ట్విట్టర్(ఎక్స్) ద్వారా వివరించారు. తెలంగాణలో ఒక సంపన్నమైన కాంగ్రెస్ మంత్రి నివాసంలో రెండు వారాల కిందట ఈడీ దాడి చేసిందని తెలిపారు. ఆ దాడిలో వందల కోట్ల నగదు దొరికిందని మీడియాలో కథనాలు వస్తున్నాయని అన్నారు. అయితే ఇప్పటికీ కాంగ్రెస్‌గానీ,బిజెపి నుంచి గానీ.. ఈడీ నుంచి గానీ దానిపై నోరు మెదపలేదని పేర్కొన్నారు. కర్ణాటకలోజరిగిన వాల్మీకి కుంభకోణం ద్వారా వచ్చిన రూ.40 కోట్ల అక్రమ ధనాన్ని పార్లమెంట్ ఎన్నికల సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ఉపయోగించిందని ఈడీ వెల్లడించిందని కెటిఆర్ గుర్తు చేశారు. అయితే ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టులు ఏమీ జరగలేదని తెలిపారు. వీటన్నింటి బట్టి ఈడీ నుంచి తెలంగాణలో కాంగ్రెస్ నాయకులను రక్షిస్తున్న పెద్ద అన్న ఎవరై ఉంటారని ప్రశ్నిస్తున్నారు.

# రెవెన్యూలో 5 వేల కొత్త కొలువులు!

>> ప్రభుత్వం గ్రామ స్థాయిలో వీఆర్వో వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో మండల రెవెన్యూ అధికారులు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్ని రకాల ధృవీకరణ పత్రాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన ఎంక్వైరీ చేసే బాధ్యతను కొత్తగా ఏర్పాటు చేయనున్న పోస్టుల డ్యూటీ చార్ట్‌లో చేర్చనున్నట్లు తెలిసింది. గ్రామానికో రెవెన్యూ అధికారి ఉంటే క్యాస్ట్, ఇన్‌కం వంటి సర్టిఫికెట్లతో పాటు పంచనామా, భూముల రికార్డులు, చెట్ల పరిరక్షణ సహా భూ సంబంధిత వ్యవహారాల్లో క్షేత్రస్థాయి విచారణ వంటి బాధ్యతలు కూడా అప్పగించనున్నట్లు సమాచారం. ల్యాండ్ సర్వే రిలేటెడ్ వర్క్స్‌లో అసిస్టెన్స్ చేయడంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు, భూ సర్వేకు సహాయకారిగా ఉండటం, విపత్తులు, ఇతర అత్యవసర సర్వీసుల్లో తోడ్పాటు అందించడం వంటి విధులు కూడా ఈ పోస్టుల్లోనే వారికే అప్పగించేలా డ్యూటీ చార్ట్ రూపొందిస్తున్నట్లు సమాచారం. 2020 అక్టోబర్‌కు ముందు గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయక వ్యవస్థలు ఉండేవి. ఈ సేవలు అందించేందుకు గాను రాష్ట్రంలో 25,750 పోస్టులు ఉండేవి. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థలను పూర్తిగా రద్దు చేసింది. వారిని ఇతర శాఖలకు బదలాయించింది. ఫలితంగా గ్రామ స్థాయిలో అనేక సమస్యలు ఎదురైనట్లు ప్రభుత్వం గుర్తించింది. మరోవైపు, క్షేత్రస్థాయిలో పాలనాపరంగా యంత్రాంగానికి వీఆర్వో, వీఆర్ఏలు కీలకంగా వ్యవహరించేవారు. విపత్తుల్లఉ, పంట నష్టం అంచనాలు మొదలు ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు సమాచారం చేరవేతకు మాధ్యమంగా ఉండటం వంటి పనులు చేసే వారు. ప్రధానంగా వీరు ప్రభుత్వ భూములు, చెరువుల రక్షణకు తోడ్పడేవారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా కొత్తగా సిబ్బంది నియామకానికి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. డిగ్రీ అర్హత కలిగిన వారిని కొత్తగా క్రియేట్ చేసే పోస్టుల్లో తీసుకోవాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ సిసిఎల్ఏ నుంచి రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు అందినట్లు తెలిసింది. రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం కొత్త ఆర్ఓఆర్ 2024 ను చట్టం రూపంలో తీసుకురావాలని భావిస్తున్నది. అప్పుడే గ్రామాలకు రెవెన్యూ ఆఫీసర్లను ఎలా నియమించబోతున్నారనే విషయాన్ని ప్రకటించనున్నట్లు సమాచారం.



ఆదివారం యాదాద్రిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జమ్మిచెట్టు వద్ద భక్తజనుల సందోహం

## పంటల పర్యవేక్షణకు కమిటీ నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మార్కెట్లలోకి ధాన్యం, పత్తి, కందులు, మినుములు, పెసలు, సోయా, మొక్కజొన్న తదితర పంటల ఉత్పత్తులు రావడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) తరపున తెలంగాణలో రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) ఆధ్వర్యంలో కొనుగోలు చేసే పంటలకు సంబంధించి పర్యవేక్షణ చేసేందుకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. మొత్తం 7 గురితో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ఛైర్మన్, 6 గురు సభ్యులతో కూడిన పర్యవేక్షణ కమిటీని నియమిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పర్యవేక్షణ కమిటీకి వ్యవసాయ శాఖ డైరక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా మార్క్‌ఫెడ్ ఎండి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండి, వ్యవసాయ శాఖ ఎడి, నాఫెడ్ తెలంగాణ రీజియన్ అధికారి, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ రీజనల్ మేనేజర్ ఉంటారు.

## ఆఫ్రికా దేశాల్లో రాష్ట్రపతి పర్యటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం అల్జీరియా, మారిటేనియా, మలావి దేశాల్లో అధికార పర్యటనకు బయలుదేరారు. దేశాధినేత ఒకేసారి మూడు ఆఫ్రికా దేశాలకు వెళ్లడం ఇదే తొలిసారి. అల్జీరియా అద్యక్షుడు అబ్దెల్ మాడ్‌జిద్ టెబౌన్ ఆహ్వానం మేరకు రాష్ట్రపతి ఈనెల 13న అల్జీరియాకు చేరుకున్నారు. 15వరకూ ఆమె ఈ దేశంలోనే ఉంటారు. భారత విదేశాంగశాఖ ఈ వివరాలనుప్రకటించింది. భారత్ అల్జీరియా మధ్యసత్సవంబంధాలను మరింత బోలపేతంచేస్తుందని, చమురు గ్యాస్ రక్షణ అంతరిక్ష సహకారం వంటి వ్యూహాత్మకరంగాల్లో ఇరుదేశాలు మరింత దగ్గరవుతాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపర్యటనలో ఇరువురు అధ్యక్షులమధ్య ద్వైపాక్షిక చర్చలుజరుగుతాయి. కౌన్సిల్ ఆఫ్‌నేషన్; నేషనల్ పీపుల్స్ అసెంబ్లీ ఉభయసభల అధ్యక్షులతో సహా పలువురు అల్జీరియన్‌ప్రముఖులు ఈ సమావేశానికి వస్తారు. అల్జీరియా భారత్‌మధ్య ఆర్థిక ఫోరమ్, సిడి అబ్దెల్లా సైన్స్ అండ్‌టెక్నాలజీ పోల్‌లోప్రసంగిస్తారు. జార్దిన్ డిఎస్సే హమ్మా గార్డెన్స్‌లోని ఇండియా కార్నర్‌ఞు కూడా ఆమె ప్రారంభిస్తారు. దీని తర్వాత భారత రాష్ట్రపతి అక్టోబరు 16న ఉత్తరాఫ్రికాదేశంనుంచి పొరుగుననే ఉన్న మారిటేనియాను సందర్శిస్తారు. మారిటేనియా అధ్యక్షుడు ప్రస్తుతం ఆఫ్రికన్ యూనియన్ ఛైర్మన్‌గా ఉన్నారు. మారుటేనియాలో రాష్ట్రపతి ఆదేశ అధ్యక్షుడు మహ్మద్ ఔల్ద్ చీక్ అల్‌ఘజౌనీతో మాట్లాడతారు. మారిటేనియా ప్రధానమంత్రి మొఖ్తర్ ఔల్ దజయ్ విదేశాంగమంత్రి మహ్మద్ సలీం ఔల్ మర్జౌక్‌ను కలుస్తారు. ఆదేశంలోనే భారతీయ సంతతికి చెందిన వారితోకూడా సంభాషిస్తారు. విదేశాంగ మంత్రిత్వశాఖప్రకారం అధ్యక్షురాలి పర్యటన భారత దేశం మౌరిటానియా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేస్తుంది. అటుపిమ్మట మలావి అగ్రనేతలతో సమావేశం అవుతారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరా ఆహ్వానంమేరకు అధ్యక్షురాలు ముర్ము 17 నుంచి 19 వరకూ మలావిలో ఉంటారు. ఆదేశంలో వ్యాపారపరిశ్రమలు, ప్రముఖులు భారతీయ ప్రవాసులతో సంభాషిస్తారు. దేశంలోని సాంస్కృతిక చారిత్రక ప్రదేశాలు కూడా సందర్శిస్తారు.

## విద్యుత్ శాఖలో 261 మందికి ప్రమోషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** విద్యుత్ శాఖలో జెన్కో పరిధిలో ఉద్యోగులకు భారీ స్థాయిలో పదోన్నతులు లభించాయి. మొత్తం 261 మందికి ప్రమోషన్లను కల్పించారు. ఈ మేరకు జెన్కో సిఎండీ రోనాల్డ్ రోస్ అదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లుగా పనిచేసిన 34 మందిని డివిజనల్ ఇంజనీర్లుగా ప్రమోషన్ కల్పించారు.

## ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొ. జిఎన్ సాయిబాబా కన్నుమూత

>> ఆరోపణలతో 2014లో ఆయన్ను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. 2017లో గడ్చిరోలి సెషన్స్‌కోర్టు జీవతఖైదు విధించింది. సుమారు 9ఏళ్లు నాగపూర్ జైలులోనే శిక్ష అనుభవించి ఇటీవలే మార్చి 5న ముంబయ్ హైకోర్టు తీర్పుమేరకు నిర్దోషిగా విడుదలయ్యారు. జైలులో ఉన్న సమయంలోనే అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా గుర్తింపు పొందదిన సాయిబాబా స్వస్థలం ఏపిలోని అమలాపురం. 1967లో ఒక పేద రైతు కుటుంబంలో జన్మించిన ఆయనకు చిన్నవయస్సులోనే పోలియోసోకి రెండుకాళ్లూ పూర్తిగా దెబ్బతిన్నాయి. వీల్‌ఛైర్‌కే పరిమితమైన సాయిబాబా ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆంగ్ల ప్రొఫెసర్‌గా పనిచేశారు.

**సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

మానవహక్కుల ఉద్యమనాయకుడు ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు అన్నారు. సాంబశివరావు, రాష్ట్రసమితి సభ్యులు కలకొండ కాంతయ్య, అనిల్, టిపిఎఫ్ నాయకుడు రవిచంద్రలు ఆదివారం సాయంత్రం ఆయన సతీమణి వసంతను, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. సాయిబాబా మరణించినా ఆయన స్ఫూర్తి సమాజాన్ని తట్టిలేపుతుందని, సమాజంపట్ల పూర్తి అవగాహన కలిగి చాలామందిని రాజకీయంగా చైతన్యపరిచారన్నారు. సాయిబాబాపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమని, ఆయన మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు.

**ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదు : తమిళనాడు సిఎం స్టాలిన్**

సాయిబాబా ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించారని, తన స్వేచ్ఛకు, ఆరోగ్యానికి ముప్పువాటిల్లినా అవిశ్రాంతం పోరాడారని, పౌరహక్కుల పోరాటానికి తీరనిలోటని, హక్కులను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ప్రజాఉద్యమాలకు తీరనిలోటు : సిపిఎం**

సాయిబాబా మృతిపట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈమేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటన విడుదల చేసూత కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా దేశద్రోహం నేరంమోపి 90శాతం అంగవైకల్యంతో ఉన్న సాయిబాబాను ఉపా చట్టంకింద సుదీర్ఘకాలం జైలులో నిర్భందించిందని మండిపడ్డారు. భాజాపా విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయిబాబా దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల నేతగా, విద్యావేత్తగా పేరొందారని, ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని పేర్కొన్నారు.

**సాయిబాబా అకాల మరణం బాధాకరం : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

ప్రజాహక్కుల ఉద్యమకారుడు జీఎన్.సాయిబాబా అకాల మరణం చాలా బాధాకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు సాయిబాబా మరణం తీరనిలోటని ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దావూద్ బాటలో విస్తరిస్తున్న మరో నేర సామ్రాజ్యం!

## వందల సంఖ్యలో అనుచరులతో వివిధ రాష్ట్రాల పోలీసులను గడగడలాడిస్తున్న లారెన్స్ బిష్ణోయ్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేశంలో గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాలకు కేరాఫ్‌గా వున్న లారెన్స్ బిష్ణోయ్, గోల్డీబ్రార్ ముఠాలు పలు రాష్ట్రాల పోలీసు విభాగా లకు సవాల్‌గా మారుతున్నాయి. పంజాబ్‌లో పంజాబ్‌కు చెందిన ప్రముఖ సింగర్ సిద్దు మూసేవాల హత్య సహా పలు రాష్ట్రాలలో పలువురి హత్య, అనేక నేరాలు మొ దలుకుని బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హత్యకు పలుమార్లు యత్నించిన ఘటనలు ఈ ముఠాలు నేర సామ్రాజ్య విస్తరణను సూచిస్తున్నాయి. తాజాగా ముంబాయిలో ఎన్సీపి అజిత్ పవార్ వర్గం నేత బాబా సిద్దిఖి హత్యకు తామే కారణమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించిన దరిమిలా బిష్ణోయ్ ముఠా నేరకలాపాల గురించి దేశ వ్యాప్తం గా మరోసారి చర్చకు వచ్చింది. ముంబాయి అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ఒకప్పుడు చిన్న నేరగాడి నుంచి మాఫియా డాన్‌గా ఎదిగిన క్రమాన్ని పరిశీలించిన విశ్రాంత అధికారులు బిష్ణోయ్‌తో పాటు గోల్డీ బ్రార్‌ల విషయంలో అన్ని రాష్ట్రాలు సమన్వయంతో మెలిగి కట్టడి చేయకుంటే భవిష్యత్తులో ఈ ముఠాలు దేశ వ్యాప్తంగా ప్రమాద కరంగా మారే అవకాశాలున్నాయని హెచ్చరించసాగారు.

లారెన్స్ బిష్ణోయ్ (31) మాఫియా కార్యకలాపాలు పలు రాష్ట్రాల పోలీసులను కలవర పరుస్తున్నాయి. దావూద్ ఇబ్రహీం 1990 దశకంలో ముంబాయిలో బ్లాక్ టికెట్ల అమ్మకాలు మొదలుకుని చిన్నపాటి నేరాల నుంచి తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నట్లుగానే ప్రస్తుతం బిష్ణోయ్ ముఠా కూడా నేర కలాపాలను పెంచుకుంటూ పో తోందని నిపుణులు చెబుతున్నారు. అప్పట్లో దావూద్ ఇబ్రహీం బంగారం స్మగ్లింగ్, దొంగ నోట్ల చలామణి, ప్రముఖుల కిడ్నాప్, బలవంతపు వసూళ్లు చేయడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ సమయంలో ముంబయిలో అప్పట్లో మాఫియా డాన్‌గా వున్న వరదరాజన్ మొదలియార్‌ను దాటి పైచేయి సాధించి ఆ తరువాత ముంబాయి 1993 వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితుడుగా మారి పాక్‌కు పారిపోయి అక్కడి నుంచి నేర సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం దావూద్ వయస్సు 70 ఏళ్ల దరిదాపులో వుండడం, ఆరోగ్య సమస్యలు తీవ్రంగా వుండడంతో ఇదివరకటిలా పనిచేయలేక పోతున్నాడని ముంబాయి అండర్ వరల్డ్ నేరగాళ్లు సైతం చెబుతునా న్నరని పోలీసుల కథనం. దావూద్ ఇబ్రహీం స్థానాన్ని ఆక్రమించేందుకు పలువురు నేరగాళ్లు ప్రయత్నించినా సఫలం కాలేక పోతున్న తరుణంలో పంజాబ్‌కు చెందిన లా రెన్స్ బిష్ణోయ్ పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా తనకంటూ వందల సంఖ్యలో అనుచరులను ఏర్పాటు చేసుకుని సరికొత్త నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకు పో తున్నతీరు పోలీసులకు సైతం ఆశ్చర్య సరుస్తోంది. బిష్ణోయ్ గ్యాంగ్‌లో 700 మంది వరకు షార్ప్ షూటర్లు వుండగా ఇందులో 300 మంది పంజాబ్‌కు చెందిన వార ని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని బిష్ణోయ్ నేరకలాపాలపై విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సైతం చెబుతున్నారు. తాజాగా బి ష్ణోయ్ గ్యాంగ్‌తో గోల్డీ బ్రార్ గ్యాంగ్ జత కట్టి సోషల్ మీడియా ద్వారా యువకులను ఆకర్షిస్తున్న తీరు పోలీసులను విస్మయపరుస్తున్నాయి. బిష్ణోయ్ ముఠా 2020 ను ంచి 2022 మధ్య కాలంలో దోపిడీలు, బలవంతపు వసూళ్ళు, ప్రత్యర్థులను చంపడం వంటి నేరాల వల్ల 300 కోట్ల రూపాయల వరకు సంపాదించినట్లు అనధికార సమాచారం. ఇలా సంపాదించిన డబ్బులను హవాలా ద్వారా విదేశాలకు తరలించారు. ఒకప్పుడు పంజాబ్‌కే పరిమితమైన బి ష్ణోయ్ గ్యాంగ్ ఇప్పుడు హరియాణా, రా జస్తాన్, ఢిల్లీ, యుపి, బిహార్, బెంగాల్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో నేరకలాపాలను భారీగా విస్తరించి అక్కడి పోలీసులకు సవాల్‌గా మారింది. ఇందుకుగానూ ఆయా రాష్ట్రాలలో గల లోకల్ నేరగాళ్లతో బిష్ణోయ్ గ్యాంగ్ చేతులు కలిపింది. ఈ ముఠాకు మధ్యప్రదేశ్‌లోని మాల్వా, మీరట్, ముజఫర్‌నగర్, యుపిలోని అలీఘడ్, బిహార్ లోని ముంగేర్, ఖగారియాల నుంచి అనేక రకాల ఆయుధాలు అందుతున్నాయి. దీంతో పాటు పాకిస్తాన్, కెనడా, అమెరికాల నుంచి కూడా బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులకు ఆయుధాలు అందుతున్నాయి. ఈ ముఠా కార్యకలాపాలు తాజాగా కెనడాతో పాటు అమెరికా, అజర్‌బైజాన్, పోర్చుగల్, రష్యా, అరబ్ దేశాలకు విస్తరించిందని ఎన్ఐఎ అధికారులకు సమాచారం అందింది. ఎన్ఐఎ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం లారెన్స్ బిష్ణోయ్, గోల్డా బ్రార్ సహా 16 మంది గ్యాంగ్‌స్టర్లు భారత్‌తో పాటు కె నడా, అమెరికా సహా పలు విదేశాల్లో నేరకలాపాలు సాగిస్తున్నారు. బిష్ణోయ్, గోల్డీబ్రార్ ముఠాలు మాఫియా కార్యకలాపాలు విస్తరిస్తున్న తీరుపై పోలీసు విభాగాలు ఉ క్కుపాదం మోపాలని విశ్రాంత పోలీసు అధికారులు అంటున్నారు.

# 'హరిహర వీరమల్లు' మొదటి గీతం విడుదల తేదీ ఖరారు



**ప్రాంతీయ భాషా** చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్దిమంది కథానాయకులలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరిహర వీరమల్లు పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ ' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రజా సేవకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిత్రీకరణకు విరామం ఇచ్చిన పవన్‌కళ్యాణ్, ఇటీవలే తిరిగి చిత్రీకరణలో పాల్గొన్నారు. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్ర బృందం చిత్రీకరించింది. పవన్‌కళ్యాణ్‌తో పాటు 400-500 మంది ఆర్టిస్టులు పాల్గొంటే ఈ భారీ యుద్ధ సన్నివేశానికి యాక్షన్ దర్శకుని ప్రత్యేకంగా నియమించారు.

ఇప్పుడు, దసరా శుభ సందర్భంగా నిర్మాతలు చాలా ప్రత్యేకమైన వార్తను ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమా నుంచి గీతం విడుదల కానుంది. పవన్‌కళ్యాణ్ అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులు ఆనందపడే మరో విషయం ఏంటంటే తెలుగులో ఈ పాట స్వయంగా పవన్ పాడారు. ఈ గీతాన్ని ఇతర భాషల్లో ఇతర గాయకులుపాడారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాతలు విడుదల చేసిన ఆసక్తికరమైన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ తన ప్రత్యర్థులపై శక్తి త్రిశూలాన్ని ప్రయోగించినట్లు మూడు బాణాలను గురిపెట్టారు. ఈ పోస్టర్ చూశాక, ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద ట్రిపుల్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలనే లక్ష్యంతో తన అభిమాన నటుడు ఉన్నాడని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక అక్టోబరు 14 నుంచి మళ్లీ చిత్రీకరణ మొదలవుతుందని, నవంబర్ 10 నాటికి మొత్తం చిత్రీకరణ పూర్తి అవుతుందని నిర్మాతలు తెలిపారు. సామ్రాజ్యవాదులు, అణచివేతదారులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఒకయోధుని అలుపెరగని పోరాటమే ఈ సినిమా అని నిర్మాత వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యూనిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. లెజెండ్ నటుడు అనుపమ్ ఖేర్, సచిన్‌ఖేడ్ ఖర్, కోట శ్రీనివాస్, తనికెళ్ల భరణి, మురళీశర్మ, అయ్యప్పశర్మ, సునీల్, నీహార్‌కపూర్, సుబ్బరాయ శర్మ, సుబ్బరాజు, కబీర్ దుహన్ సింగ్, నాజర్ రఘుబాబు, నర్రా శ్రీను, దలీప్ తాహిల్, అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ తదితరులు ఈచిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని యువదర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌తో పాటు, పవన్ అభిమానులు ఆనందించేలా ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లు ఇస్తూ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష్ణ కీలకపాత్ర పోషించారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్‌పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళాదర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్ బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# ప్రేక్షకుల అంచనాలు మించేలా 'విశ్వంభర'

**మెగాస్టార్ చిరంజీవి**, వశిష్ట, యువి క్రియేషన్స్ 'విశ్వంభర' ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్‌లోకి తీసుకెళ్లిన విజువల్లీ స్టన్నింగ్ టీజర్. మెగాస్టార్ చిరంజీవి హూలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో ఫాంటసీ ఎంటర్ టైనర్ 'విశ్వంభర'. తన డెబ్యూ మూవీ బింబిసారతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర'ను అత్యంత ప్రతిస్టాత్మక ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ యువ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. మేకర్స్ ప్రామిస్ చేసినట్లుగా, దసరా సందర్భంగా మోస్ట్ అవైటెడ్ విశ్వంభర టీజర్ లాంచ్ చేశారు.

విజువల్ స్టన్నింగ్ టీజర్, మూవీ ప్రిమైజ్‌ని ప్రజెంట్ చేస్తూ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్‌లోకి తీసుకెళ్లింది. మిస్టికల్ ల్యాండ్ స్కేప్‌లో చేపల ఆకారంలో ఉన్న పక్షులు ఆకాశంలో ఎగురుతూ, గర్జించే ఖడ్గమృగాలు, ఎగిరే గుర్రాలని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేస్తూ టీజర్ ఓపెన్ అయింది. ఒక దుష్ట శక్తి ఈ రాజ్యంలో అరాచకం సృష్టిస్తుంది. విశ్వాన్ని అలుముకొన్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని సృష్టిస్తుంది. విర్రవీగుతున్న ఈ అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధాన్ని తీసుకొస్తుంది. అనే పవర్‌ఫుల్ వాయితో టీజర్ నెక్స్ట్ లెవల్‌లోకి వెళ్లింది. ఈ చీకటి అంతం చేయడానికి మునుపెన్నడూ లేని విధంగా ఒక లెజెండ్ వస్తారు. మెగాస్టార్ చిరంజీవి ఎగిరే గుర్రన్ని స్వారీ చేస్తూ సూపర్ హీరోలా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం అద్భుతమనిపించింది. టీజర్ చిరంజీవి బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్రజెంట్ చేసింది. హనుమంతుని విగ్రహం తనికి మార్గనిర్దేశం చేసే డివైన్ పవర్‌ని సూచించింది.



డైరెక్టర్ వశిష్ట మునుపెన్నడూ చూడని అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించాడు. చివరి పార్ట్, లార్డ్ హనుమాన్ విగ్రహం, చిరంజీవి పవర్‌ఫుల్ యాక్షన్ గ్రిప్పింగ్‌గా కట్ చేసిన టీజర్ పర్ఫెక్ట్ ఎండింగ్ ఇచ్చింది.

చిరంజీవి యంగ్ అండ్ చార్మింగ్ గా కనిపించారు. రీసెంట్ టైమ్స్‌లో మెగా స్టార్ బెస్ట్ ట్రాన్స్ ఫర్మేషన్ ఇది. ఫాంటసీ అడ్వెంటచర్‌కి తిరిగి వచ్చినప్పుడు స్రింగ్ స్కీన్ ప్రజెన్స్ కట్టిపడేసింది. యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టారు. యాంటి ముఖం చూపించనప్పటిక ఈ క్యారెక్టర్ బలమైన ఇంపాక్ట్ క్రియేటివ్ చేసింది ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ ప్రధాన కథానాయికలుగా నటిస్తుండగా, కునాల్ కపూర్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారు. చోటానాయుడుబ్రెత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఒక కొత్త స్టాండర్ట్‌ని సెట్ చేసింది. ఇమాజరీ యూనివర్స్‌ని విజువల్ వండర్ గా చూపించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎమ్ఎమ్ కీరవాణి అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. యువి క్రియేషన్ నిర్మాతలు వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పల పాటి ప్రొడక్షన్ వాల్యూస్ గ్లోబల్ సినిమాని మ్యాచ్ చేశాయి. విక్రమ్ రెడ్డి సమర్పిస్తున్నారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ, టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా వుంది. సినిమా అల్మోస్ట్ కంప్లీట్ అయిపోయింది. ఒక సాంగ్ బ్యాలెన్స్ వుంది. అది త్వరలోనే చేస్తాం. చాలా బిగ్ స్కేల్ ఉన్న సినిమా ఇది. ప్రీ ప్రొడక్షన్ చాలా సమయం తీసుకొని చేశాం. చిరంజీవితో వర్క్ చేయడం చాలా ఎక్సైటింగ్ ఫీలింగ్. ఆ ఫీలింగ్‌తోనే వర్క్ చేశాను. విశ్వంభర ప్రేక్షకులు, అభిమాను అంచనాలు మించేలా ఉంటుంది అన్నారు. నిర్మాత విక్రమ్ మాట్లాడుతూ, విశ్వంభర ఎప్పుడూ వస్తే అప్పుడే పండగ. రామ్‌చరణ్ కోసం దిల్‌రాజు అడగడంతో 'విశ్వంభర' విడుదల వాయిదా వేశాం. సినిమా షూటింగ్ కూడా అనుకున్న ప్రకారమే పూర్తయిందని అన్నారు

# 'దో కమీనే' సినిమా ప్రారంభం

టాలీవుడ్‌లో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకుడు సముద్ర వారసులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్ హీరోలుగా 'దో కమీనే' సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. 'షోలే', 'ఆర్‌ఆర్‌ఆర్' కలిపితే ఎలా ఉంటుందో అలాంటి స్క్రిప్ట్‌తో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రాన్ని హారిక సమర్పణలో చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ చంద్ర పులుగుజ్జు నిర్మిస్తున్నారు. సముద్ర దర్శకత్వం వహిస్తున్నారు. తన్మయి, శ్రీరాధ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో యాక్టర్స్ శ్రీకాంత్,సుమన్, దర్శకులు బిగోపాల్, ఎఎస్ రవికుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ముహుర్తపు సన్నివేశానికి సుమన్ క్లాప్ నివ్వగా బి.గోపాల్ ఫస్ట్‌షాట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ..

డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దో కమినే సినిమాను రూపొందిస్తున్నాం. నా మిత్రుడు చంద్ర ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. నవంబర్ 3వ వారం నుంచి దో కమీనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. మా మూవీ రిలీజ్ అయ్యాక దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు.

నిర్మాత చంద్ర పులుగుజ్జు మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. మా చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో దో కమీనే సినిమాను ఘనంగా లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. సముద్ర దర్శకత్వంలో ఒక మంచి మూవీతోమీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుతున్నామని అన్నారు.



హీరోయిన్ తన్మయ మాట్లాడుతూ, దో కమీనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నాను. చాలా మంచి క్యారెక్టర్‌తో హీరోయిన్‌గా పరిచయం కావడం సంతోషంగా వుంది. అరుణ్, రామ్‌తో కలిసి నటించడం హ్యాపీగా వుంది. మీ అందరి సపోర్ట్ మా మూవీకి ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

హీరో అరుణ్ మహాశివ మాట్లాడుతూ, హీరోగా నేను ఇండస్ట్రీకి రాగలనా అని అనుకునే వాడిని. చంద్రగారి ప్రొడక్షన్‌తో దో కమీనే సినిమా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. చంద్రతోపాటు నాన్న సముద్రకి థాంక్స్ చెబుతున్నా. ప్రేక్షకులకుప అన్ని ఎలిమెంట్స్ అందించే సినిమా అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

నటి భవ్య మాట్లాడుతూ, దోకమినే సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా వుది. అరుణ్,రామన, గీత, తస్మయి మేమంతా మంచి టీమ్‌లా వర్క్ చేయాలని అనుకుంటున్నాం.మీ బ్లెసింగ్స్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# '8వసంతాలు' నుంచి క్యారెక్టర్ టీజర్ రిలీజ్



**మోస్ట్** సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై- బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ -రిచ్ మూవీలను రూపొందిస్తోంది. గోవా, ఖాట్మండు మోఫిల్మ్ ఫెస్టివల్స్‌లో రెండు సార్లు ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మను'తో దర్శకుడిగా డెబ్యు చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బెస్ట్ మూవీ'8 వసంతాలు' నిర్మిస్తున్నారు. ఎమ్ఎడి ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమెశుద్ధి అయోధ్య పాత్రలో కనిపించునుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచిన మేకర్స్ ఈ రోజు శుద్ధి అయోధ్య క్యారెక్టర్ టీజర్‌ను విడుదల చేశారు. ట్రైనింగ్ సెంటర్‌లో ఒక అమ్మాయి మార్షల్ ఆర్ట్ ట్రైనర్‌ని సవాలుగా చేయడంతో టీజర్ ప్రారంభమైంది.

ఆమె శుద్ధి అయోధ్య మార్షల్ ఆర్ట్ నైపుణ్యాల గురించి కాన్ఫిడెంట్‌గా చెబుతుంది. అతనికి ధైర్యం ఉంటే తనతో ఫైట్ చేయమని ఛాలెంజ్ చేస్తుంది. శుద్ధి అయోధ్య ఒక మార్షల్ ఆర్ట్ నిపుణురాలుగా పరిచయం అయ్యింది. సంతోషాలు, కన్నీళ్లు, విలువైన పాఠాలతో నిండిన మహిళ యొక్క ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ ఈ కథ ఉండబోతోంది.

ఫణీంద్ర నర్సెట్టి ఈ పాత్రను అద్భుతంగా రూపొందించారు. ఆమె ఎనిమిదేళ్ల కీలక దశలను హైలెట్ చేస్తూ ఆమె ప్రయాణాన్ని హార్ట్‌ఫుల్‌గా అందించారు. 19 ఏళ్ల నుంచి 27 ఏళ్ల వరకు ట్రాన్స్ఫర్ చెందే జర్నీ క్యాప్చర్ చేస్తూ అనంతిక సనీల్‌కుమార్ పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఈ జర్నీ వ్యక్తులు, భావోద్వేగాలు, అనుభవాలను ఎక్స్‌ప్లోర్ చేస్తోంది. షీ ఈజ్ పొయెట్రి ఇన్‌ఎమోషన్ అనే ట్యాగ్‌లైన్‌కు టీజర్ యాప్ట్ అనిపించింది.

విశ్వనాథ్ రెడ్డి తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ ద్వారా సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సోల్ కదిలించే స్కోర్ నెరెటివ్‌కి డెప్త్‌ని యాడ్ చేసింది.

నవీన్ యెర్నేని, వై. రవిశంకర్‌లు నిర్మిస్తున్నఈ సినిమా నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌గా వున్నాయి. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్, శశాంక్ మాలి ఎడిటర్, బాబాసాయికుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

8 వసంతాలు షూటింగ్ పూర్తి కావస్తున్నందున మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో రాబోతున్నారు.

# 'డియర్ కృష్ణ' మూవీ పోస్టర్ లాంచ్



**పీఎన్‌బీ** సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ, పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథకు దినేష్ బాబు డైలాగ్స్, స్కీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రియల్ ఇన్సిడెంట్స్‌ను ప్రేరణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే నమ్మే ఒక భక్తుడు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఒక మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతి వృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు. ఎవరూ ఊహించినలేని స్కీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీ కృష్ణుని దయతో ఈ సినిమా నిర్మించినట్లు పీఎన్ బలరామ్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో ఎంతోమందికి స్ఫూర్తి ఉంటుంది అని, ఇదే సమయంలో యూత్ ఆకట్టుకునే అన్ని కమర్షియాల్ హంగులు ఈ సినిమాలో ఉన్నాయని, నేటితరం అభిరుచికి తగ్గట్టుగానే ఈ కథను తెరకెక్కించినట్లు డైరెక్టర్ దినేష్ బాబు తెలిపారు. ఈ దసరా సందర్భంగా డియర్ కృష్ణ పోస్టర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉందని మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే మంచి ఆప్డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ఎపి సిఎం చంద్రబాబుకు కోటి రూపాయల చెక్‌లను అందజేసిన మెగాస్టార్ చిరంజీవి



**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా ఈ రోజు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలతో వరదలు సంభవించి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ తమ వంతుగా ప్రభుత్వానికి మద్దతుని ప్రకటిస్తూ విరాళాలను అందజేసింది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న ప్రతీ సారి సినీ పరిశ్రమ నుంచి తనవంతు మద్దతుగా చిరంజీవి అండ్ ఫ్యామిలీ తెలియజేస్తుందనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు రామ్‌చరణ్ కలిసి తెలుగు రాష్ట్రాలకు తలో కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా చంద్రబాబుని కలిసి చిరంజీవి తన యాభై లక్షల రూపాయల చెక్‌తో పాటు, రామ్‌చరణ్ యాభైలక్షల రూపాయచెక్‌ను .. మొత్తం కోటి రూపాయల చెక్‌లను అందజేశారు.

# నందమూరి బాలకృష్ణ, బోయపాటి బిబి4 అక్టోబర్ 16న గ్రాండ్ ఓపెనింగ్

**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను పూర్తి చేసి ఇండియన్ సినిమా కాంబినేషన్‌లతో ఒకటిగా నిలిచారు. అత్యధిక వసూళ్ల రాబట్టి సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన తర్వాత ఈ మ్యాసీవ్ ఎపిక్ కాంబో మళ్లీ చేతులు కలిపింది.

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో బిబి4 చిత్రం ఎన్‌బికె పుట్టిన రోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. 'లెజెండ్' నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట 14 రీల్స్ బ్యానర్‌పై బిబి4 ప్లస్ బ్యానర్‌పై బిబి4ని భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

అక్టోబర్ 16న బిబి4 గ్రాండ్ లాంచ్ ఈవెంట్ జరగనున్నట్లు దసరా శుభ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. లాంచింగ్ రోజు సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

బిబి4 అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో, హై బడ్జెట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తెరకెక్కనుంది. బిబి4 ఇప్పటి వరకు బాలకృష్ణ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ.

నటీనటులు : గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : బోయపాటి శ్రీను, నిర్మాతలు : రామ్ ఆచంట, గోపీ ఆచంట, బ్యానర్ : 14 రీల్స్ ప్లస్, ప్రజెంట్స్ : ఎం తేజస్విని నందమూరి, పీఆర్వో : వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్‌షో .

# లాంఛనంగా ప్రారంభమైన 'నా నిరీక్షణ'

**పికాక్ మూవీ మేకర్స్** మీద పి. సంతోష్ రెడ్డి నిర్మాణంలో అమర్ దీప్ హీరోగా, లిపి గణేష్ కల్లపు హీరోయిన్‌గా సాయి వర్మ దాట్ల దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం 'నా నిరీక్షణ'. దసరా సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. నా నిరీక్షణ మూవీ పూజా కార్యక్రమాలకు దిల్‌రాజు, సురేష్‌బాబు, రాజా రవీంద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

సురేష్ బాబు ఆశీస్సులతో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. ముహుర్తపు సన్నివేశానికి దిల్‌రాజు క్లాప్ కొట్టగా.. రాజా రవీంద్ర స్కిప్ట్ అందజేశారు. నిర్మాత గణపతి రెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ.. నా నిరీక్షణ చిత్రానికి ఆల్‌ది బెస్ట్ తెలిపారు.

డైరెక్టర్ సాయి వర్మ దాట్ల మాట్లాడుతూ, 'దసరా పండగ అయినా మా టీంను ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. సినిమా కథ గురించి ఇప్పుడే చెప్పలేను కానీ ఓ మంచి చిత్రాన్ని అయితే తీస్తున్నాను' అని అన్నారు.


అమర్ దీప్ మాట్లాడుతూ, హీరోగా ఇది నా రెండో చిత్రం. బిగ్ బాస్ తరువాత సెలెక్ట్ చేసుకున్న ఫస్ట్ స్క్రిప్ట్ ఇది. దర్శక, నిర్మాతలు ఈ మూవీ మీదే ఏడు నెలలు పనిచేశారు. వారి వల్లే ఈ మూవీ ఇక్కడి వరకు వచ్చింది. నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చిన వారికి థాంక్స్' అని అన్నారు.



లిపి గణేష్ కల్లపు మాట్లాడుతూ, ఇది నా రెండో చిత్రం ఇంత మంచి పాత్రను తనకు ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్. అడియెన్స్ మా సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

చైతన్య వర్మ మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. ఇదివరకు నేను హిట్, ఝూన్సీ, సరెండర్ వంటి సినిమాల్లో చూశారు. ఈ చిత్రంలో నాకు మంచి పాత్ర లభించింది. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ చిత్రానికి తిరుమలేష్ బండారు మాటలు అందిస్తుండగా.. వి. రవికుమార్ కెమెరామెన్‌గా పని చేయనున్నారు. శేఖర్ చంద్ర సంగీత సారథ్యంలో ఈ మూవీ రానుంది.

నటీనటులు : అమర్‌దీప్ చౌదరి, చైతన్య వర్మ, లిపి గణేష్ కల్లపు, రమ్య ప్రియ తదితరులు.



తమన్న

# మెరిసే సీతమ్మ పువ్వులు



పూలు మన సంస్కృతిలో ఓ భాగం. అవి లేనిదే ఏ పూజ, పండగా పూర్తి కాదు. అందులోనూ బతుకమ్మ అంటేనే పూల సంబరం. దీన్ని పేరేనచందుకు వాడే పూలలో సీతమ్మ జడ గంటలు ముందు వరుసలో ఉంటాయి. వీటికే కోడిజుట్టు పువ్వులు, సీతమ్మ జడ బంతులు, ముఖమల్ పువ్వులు, మహారాణీ పువ్వులు..అనే చాల పేర్లు ఉన్నాయి. ఆంగ్లంలో సెలోలసియా అని పిలిచే ఈ మొక్క ప్రతి కొమ్మకూ సన్నాయి ఆకృతిలో పూలు వికసిస్తాయి. వర్షాకాలంలో మొదలైన ఈ పూల సందడి..చలికాలం దాటేవరకూ ఉంటుంది. ఇక, సూర్య కాంతి వీటిపై ప్రసరించినప్పుడు ఈ పూలు మెరిసిపోతూ ఆకట్టుకకుంటాయి. వీటిల్లో ఎక్కువగా రాణీరంగు పుష్పాలే ఎక్కువగా కనిపించినా ఎరుపు, పసుపు, ఉదా.. వంటి మరెన్నో వర్ణాల్లోనూ దొరుకుతున్నాయి. సెలోసియా మొక్కను పాశ్చాత్య దేశాల్లో ఎండబెట్టి పూల అలంకరణల్లో వాడతారు. సంప్రదాయ ఆయుర్వే వైద్యంలో రక్తసావ సమస్యలకు, గ్యాస్ సంబంధిత ఇన్ఫెక్షన్ల నివారణకు, అతిసారం, తల నొప్పి చికిత్సల్లోనూ వాడతారు.

# బెస్ట్ ఓల్డ్ ఏజ్ హోమ్‌గా అవార్డు..

**వృద్ధాప్యం శాపం కాదు.. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే అద్భుత సమయం. కానీ అది కొందరికి తీరని కలే. అందుకే వృద్ధాశ్రమాల అవసరం పెరుగుతోంది. అలా మూడు దశాబ్దాల క్రితమే దాతల సహకారంతో ఏర్పాటైందే సంగారెడ్డి జిల్లా అన్నారంలోని 'సేవాశ్రమం'. ప్రారంభించినప్పటి నుంచి నేటివరకూ అక్కడ చేరిన వృద్ధుల సంరక్షణ బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తున్నారు మొవ్వా దుర్గాలక్ష్మి. ఆమె ఆశ్రమ జీవనం గురించి తెలుసుకుందాం..**



వృద్ధాశ్రమంలో పిల్లలు పట్టించుకోని వాళ్లే ఉంటారని అనుకుంటారు. కానీ అది సరికాదు. చాలా మంది వాళ్లంతట వాళ్లే వస్తున్నారు. పిల్లలు వేరేచోట ఉండటం, ఉద్యోగాలూ వ్యాపారాలతో బిజీగా అవ్వడమే ప్రధాన కారణం. అసలే ఇది పోటీ ప్రపంచం. పరుగు తప్పదు. కాబట్టి వాళ్లనీ తప్పుపట్టలేం. అమ్మానాన్నలకోసం సౌకర్యాలన్నీ ఏర్పాటుచేస్తున్నారు. కానీ తీరికే లేదు. పైగా



భార్యాభర్తల్లో ఒకరు చనిపోతే మరీ ఒంటరిగా అనిపిస్తుంది. ఆశ్రమంలో అయితే పెద్ద వయసువాళ్లే ఉంటారు. అందుకే హోమ్‌ల దారి పడుతున్నారు. ముప్పై ఏళ్ల నుంచీ నేను వృద్ధుల సేవలోనేఉన్నా. వాళ్లకి ఇక్కడ ఉండటం ఇష్టమా కాదా అన్నది తెలుసుకోగలను. అయిష్టంగా చేరేవాళ్లకు ముందే కౌన్సెలింగ్ ఇస్తాం. పెద్దవాళ్లయ్యాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి. పిల్లల అభిరుచుల్ని గౌరవిస్తూ వాళ్లతో కలిసి ఉండగలిగితే అంతకన్నా ఆనందం లేదు అని చెబితే కొందరు తిరిగి వెళతారు. కానీ కొంతమంది మనసు మార్చుకుని హోమ్‌లో ఉండటానికి ఇష్టపడతారు. అదీగాక, ఈ తరం పెద్దలు సైతం స్వేచ్ఛ కోరుకుంటున్నారు. ఇక్కడైతే వాళ్లమీద పిల్లల ఆంక్షలు ఉండవు. నచ్చిన ప్రదేశానికో బంధువుల దగ్గరకో వెళ్లి వస్తుంటారు. గూళ్లూ, పర్యటనలకూ వెళుతుంటారు. దూరంగా ఉండి మధ్యమధ్యలో ఇంటికి వెళ్లడంవల్ల పిల్లలూ వాళ్లపట్ల ప్రేమగా గౌరవంగా ఉంటున్నారు.

**చిన్న పిల్లల్లానే....** మా హోమ్‌లో ఉన్న వాళ్లు ఆరోగ్యంగా ఉండేందుకునెలకోసారి డాక్టర్ విజిట్ ఉంటుంది. వారానికోసారి నర్సు వచ్చి బిపి షుగర్ వంటివి చెక్ చేస్తుంటారు. ఓపిక ఉన్నవాళ్లు తమకు తోచిన పని చేస్తారు. లేదంటే టివి చూడటం, పత్రికలూ పుస్తకాలూ చదవడం చేస్తుంటారు. వీడియోకాల్స్ మాట్లాడుకుంటారు. సాయంత్రం చెస్, క్యారమ్స్ ఆడుకుంటారు. పండుగలతోపాటు మదర్స్, ఫాదర్స్, డాటర్స్ డే వంటివీ సెలబ్రేట్ చేసుకుంటాం. కాబట్టి ఇంటిని మిస్ అవుతున్నామన్న ఫీల్ ఉండదు. అదీగాక ఫంక్షన్లనీ మనవలు వచ్చారనీ వెళ్లి వస్తుంటారు. కుటుంబం అన్నాక సమస్యల్లేకుండా ఉంటాయా.. ఇక్కడా ఉంటాయి. ఒక్కొక్కరిదీ ఒక్కో తీరు అలకలూ సర్దుబాట్లూ మామూలే. వయసు పెరిగేకొద్దీ చిన్నపిల్లల్లా ప్రవర్తించడం సహజమే. అది అర్థం చేసుకుని వాళ్ల మనస్తత్వాన్ని బట్టి మాట్లాడుతుంటాం. నన్ను అమ్మా అని కొందరంటే, కూతురులా భావించి పిలిచేవాళ్లు ఇంకొందరు. ఎవరెలా పిలిచినా పలుకుతా. నా ప్రపంచం వాళ్లే. మా నిర్వాహకులూ సిబ్బందీ అంతాసేవే లక్ష్యంగా పని చేస్తున్నాం. అందుకే ఉమ్మడి రాష్ట్రంలో బెస్ట్ ఓల్డ్ ఏజ్ హోమ్ అవార్డునీ అందుకుందీ సేవాశ్రమం. తెనాలికి చెందిన ముమ్మనేని వీరభద్రం.. అమెరికా వెళ్లినప్పుడు అక్కడి హోమ్స్‌ని చూసి, తన ఆలోచనను స్నేహితులతో పంచుకోవడంతో 1994లో ప్రారంభమైంది ఆశ్రమం. మొదట అద్దె ఇంట్లో దీప్తి శ్రీనగర్‌లో ఉండేది. అక్కడినుంచి 2001లో బాబ్బా మోహనరావు అన్నారంలో ఇచ్చిన ఎకరా స్థలంలో మరికొందరు దాతల విరాళాలతో ఈ భవనాన్ని నిర్మించారు. చుట్టూ పచ్చని పరిసరాలూ పూలమొక్కలూ పండ్లచెట్లతో ఉండే ఆహ్లాదకరమైన వాతావరణమే ఈ ఆశ్రమ వాసుల్లోని ఆనందానికి సగం కారణం. ఇరుకిరుకు అపార్ట్‌మెంట్లతో పోలిస్తే మాకిక్కడే హాయి అంటూ ఇంటికెళ్లిన రెండ్రోజులకే తిరిగొచ్చేస్తారు. అవునుమరి, ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాల్ని కల్పించడంతోపాటు వాళ్లని ఎంతో ప్రేమగా చూస్తుంటాం. ఆ బంధం వల్లే వాళ్లూ ఇక్కడి నుంచి వెళ్లడానికి ఇష్టపడరు. అందుకే నాకనిపిస్తోంది. వృద్ధులు ఆనందంకోసం వెతుక్కునే ఉమ్మడి కుటుంబాలే ఓల్డ్ ఏజ్ హోమ్'లని. మన చిన్నతనం తల్లిదండ్రులు ఓపిగ్గా ఉన్నారు.. ప్రస్తుతం వాళ్లు వృద్ధాప్యంలో ఉన్నారు. ఓపిగ్గా ఉండడం ఇప్పుడిక మన వంతు పెద్దవాళ్లను ప్రేమించండి. గౌరవించండి. ఎందుకంటే మీరు కూడా పెద్దవాళ్లు అయిపోతున్నారన్న విషయం గుర్తుంచుకోండి.

# వారిని ప్రోత్సహించండి..



పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..

పరిచయం.. హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖం లోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు. పడేయొద్దు.. పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దాన్ని పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. వాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది.

# నాభిలో నూనె వేస్తే..

నాభి భాగంలో రాత్రి సమయంలో నూనె రాసి మర్దన చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. సంప్రదాయ భారతదేశంలో ఈ పద్ధతిని చిన్నారి పుట్టినప్పటినుంచి మన అమ్మలు, అమ్మమ్మలు అనుసరించారు. దీనికి కొబ్బరి, బాదం, అవనూనెలను ఉపయోగించ వచ్చు. రోజూ స్నానం చేసేటప్పుడు నాభిలో కొద్దిగా నూనె వేసి కాసేపాగి శుభ్రం చేయాలి. ఇంకా అల్లం, ఆవ నూనెల మిశ్రమాన్ని నాభి భాగంలో వేసి చుట్టూ ఉండే ప్రాంతాన్ని మర్దన చేయడం వల్ల కడుపునొప్పి, ఉబ్బరం, వికారం తగ్గుతాయి. రాత్రి నిద్రించే ముందు నాభి భాగంలో రెండు చుక్కలు ఏదైనా నూనెను వేయడం వల్ల నెమ్మదిగా పిగ్మెంటేషన్ సమస్య తగ్గుతుంది. మారుతున్న జీవనశైలీ, ఆమారపు అలవాట్లూ అనేక అనారోగ్యానికి దారితీసున్నాయి. వాటిలో ఒకటి చిన్న వయసులో కాళ్లనొప్పులు రావడం. కానీ ఈ బెల్లీ బటన్ ఆయిలింగ్ ద్వారా వీటిని నయం చేయవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.



# వీనుల విందుగా..

**నవరాత్రుల్లో అందర్నీ ఆకట్టుకునే నృత్యం..** కోలాటం, బతుకమ్మ దుర్గమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవాళ్లకి కన్నులపండగే. ఇక ఆడేవాళ్లకొచ్చే జోష్ని మాటల్లో చెప్పలేం. సాయంత్రం ఆరుగంటలకి మొదలైన ఆట.. ఓ పట్టాన ఆపాలనిపించదు. అందుకే ఒకప్పటితో పోలిస్తే.. కోలాటానికి ఆదరణ పెరిగిందనే చెప్పాలి. విజయనగర



రాజుల కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చిన ఈ ఆట.. పూర్వం జానపదుల్లోనే ఎక్కువ కనిపించేది కానీ ఇప్పుడిది అందరి నృత్యం కోల అంటే కర్రపుల్ల, ఆట అంటే నృత్యం అని అర్థం. పల్లె, పట్టణం, చిన్నాపెద్దా భేదం లేకుండా పండుగల వేళ.. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో మహిళలంతా ఒకచోట చేరి సాయంత్రాలు ఒకే రంగు దుస్తులేసుకుని మరీ కోలాటమాడుతున్నారు. పైగా ఈ మధ్య అన్ని రకాల పాటల్నీ కోలాటంలో చేరుస్తున్నాం. కానీ, కోలు కోలన్న చెలియ మేలుకోలన్న.. ఆకువక్క గన్నేరు చెక్క.. అందరాల అడగనేరదు మా పెళ్లికూతురు 'కొందరాల కసరనేరదు' మా పెళ్లి కూతురు.. ఇలా కోలాటానికి ప్రత్యేకమైన పాటలూ ఉన్నాయి. చేతుల్ని పైకీ కిందకీ కదుపుతూ ఒకరి కర్రల్ని ఒకరు కొడుతూ ఒకే తీరులో అడుగులేయడం శరీరానికి మంచి వ్యాయామం, గుండెకి ఆరోగ్యం. ఇది కండరాల బలాన్ని పెంచి ఒత్తిడి, ఆందోళనల్ని తగ్గిస్తుంది. పిల్లలకి దీనివల్ల ఏకాగ్రత, మోటార్‌స్కిల్స్, సమన్వయం వంటివి పెరుగుతాయి. ఒకరి చేతి కర్రల్ని ఒకరు కొడుతూ ఒకే తీరులో అడుగులేయడం శరీరానికి మంచి వ్యాయామం, గుండెకి ఆరోగనయమం. ఇది కండరాల బలానినన పెంచి, ఒత్తిడి, ఆందోళనలినన తగ్గిస్తుంది. పిల్లలకి దీనివల్ల ఏకాగ్రత, మోటార్‌సినకల్స్, సమన్వయం.. వంటివి పెరుగుతాయి. ఒక చేతి కర్రల్ని మరొకరి కర్రలకి తగిలిస్తుంటే వచ్చే శబ్దానికి గాజుల గల గలలు, అందెల రవం, బృంద గానం తోడై వీనుల విందుని కలిగిస్తాయి. మనసు ఆనందం తో నిండి పోతుంది. ఇంకెందుకు ఆలోచన.. ఆడటం రాదనో సిగ్గనో ఓ మూలకి చేరకుండా అందరితో కలిసి పోండి.. ఆడి పాడండి!

## జల్లించడం ఇక సులువు..

బియ్యం, గోధుమ, మైదా పిండిలతో రకరకాల వంటలు చేస్తుంటాం. ముఖ్యంగా కేక్‌లు, బిస్కెట్లు, కొన్ని రకాల స్వీట్ల తయారీకి పిండి బాగా మెత్తగా ఉండాలి. అలాంటప్పుడు పిండిని తప్పనిసరిగా జల్లించు కోవాల్సిందే. కానీ అప్పుడు ప్లేటు చుట్టుపక్కల కూడా పిండి పడిపోతుంది. దాంతో దాన్ని శుభ్రం చేసుకోవాల్సిన అదనపు పనీ పడుతుంది. అలాకాకుండా చేస్తుందీ కొత్తరకం జల్లెడ, దీంట్లో పిండి వేసి జల్లిస్తే.. బాగా మెత్తగా ఉండటంతోపాటు చుట్టుపక్కల



# మొబైల్‌తో బరువు తగ్గిద్దాం ..

**ఉదయం లేచిన దగ్గర్నుంచి.. రాత్రి పడుకునే దాకా మనలో చేతిలో ఎక్కువ సమయం ఉండేది మొబైలే. ఆఫీస్ పనులు, కాల్స్, సందేశాలు, కాలక్షేపం కోసం.. ఇలా అన్నింటికీ స్మార్ట్ ఫోనే ఆధారమైంది. అయితే మొబైల్‌ను ఇలా మనం ఒక వినోద వస్తువుగానే చూస్తాం.** కానీ దీనితో సమాజ బరువు కూడా తగ్గచ్చంటు న్నారు నిపుణులు. తీసుకునే ఆహారం దగ్గర్నుంచి చేసే వ్యాయామాల దాకా..ఇలా ప్రతి విషయంలోనూ స్మార్ట్ ఫోన్ మనకు గైడ్ చేస్తుందంటున్నారు.

బరువు తగ్గాలంటే చాలామందికి ఆహార, వ్యాయామ నియమాలే గుర్తొస్తాయి. అయితే ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ సహాయం తీసుకుంటే నిర్దేశిత లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చంటున్నారు నిపుణులు. మొబైల్‌లో మనం ఇన్‌స్టాల్ చేసుకొనే కొన్ని యాప్స్ /ట్రాకర్స్ ఇందుకు దోహదం చేస్తాయంటున్నారు.

**క్యాలరీలు.. కచ్చితంగా...** బరువు తగ్గే క్రమంలో కచ్చితమైన ఆహార నియమాలు పాటించడం చాలామందికి అలవాటే! ఈ క్రమంలో క్యాలరీలు తగ్గించి తీసుకోమంటారు నిపుణులు. అయితే మనం తీసుకునే ఆహారంలో ఎన్ని క్యాలరీలుంటాయో, బరువుకు తగ్గట్లుగా మనం ఎన్ని క్యాలరీలు తీసుకోవాలో కచ్చితంగా లెక్కించడం కష్టమే! కానీ 'క్యాలరీ ట్రాకింగ్ యాప్స్' ఈ పనిని సులభతరం చేస్తాయి. వాటిని ఇన్‌స్టాల్ చేసుకొని.. అందులో మీ బరువుకు సంబంధించిన సమాచారమంతా పొందుపరిస్తే.. మీ ఎత్తుకు తగ్గ బరువుండాలంటే అసలు మీరేం తినాలి? రోజూ ఎన్నిక్యాలరీలు తీసుకోవాలి? పోషకాలు మిస్సవకుండా ఏయే పదార్థాలు మెనూలో భాగం చేసుకోవాలి? వంటివనీనన యాప్ చెప్పేస్తుంది. ఈ సూచనల్ని ఫాలో అయ్యారంటే సులభంగా బరువు తగ్గేయచ్చు. అయితే మీరు డౌన్‌లోడ్ చేసుకొనే ముందు యాప్ రేటింగ్, రివ్యూలను ఓసారి పరిశీలిస్తే.. ఏది అత్యుత్తమమైందో మీకు అర్థమవుతుంది. ప్రస్తుతం ప్రజాదరణ పొందిన అలాంటి క్యాలరీ ట్రాకింగ్ యాప్స్‌లో మై ఫిట్‌నెస్ పాల్ ఒకటి. ఇందులో



క్యాలరీ కౌంటర్, ఫిట్‌నెస్ ట్రాకర్, డైట్ ప్లానింగ్, పోషకాహారానికి సంబంధించిన సమాచారం.. వంటి ఎన్నో అంశాల్ని పొందుపరిచారు.

# అంబ పండ్లు, కూరగాయలతో..

**అమ్మవారి మహిమ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందేముంది? ఆ తల్లి దర్శించుకుంటే.. ఎలాంటి అలజడులు, ఆందోళనలైనా ఇట్టే తొలగిపోతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. దేవీనవరాత్రులలో పండ్లు, కూరగాయలతో అలంకరించిన దుర్గామాతను చూసి తరించండి.**




















# కైలాసంలో సమాధానం

పార్వతీదేవి సమేతమై ఉన్న పరమేశ్వరుడికి నమస్కరించి వెనువెంటనే జరిగిన ఘోరం గురించి తెలిపారు. కుంభీపాక నరకం ఉన్నట్లుండి స్వర్గధామంగా మారి పోయిందని, దానికి కారణమేమిటో తెలియడం లేదని, పాపులంతా అలా స్వర్గసుఖాలను అనుభవించటం ధర్మ విరుద్ధం కదా అని తెలిపారు. శివుడు వారి మాటలను విని..చిరునవ్వు నవ్వి.. దీనిలో వింత ఏమీ లేదు. నరకకూపం దగ్గరకు దూర్వాసుడు వెళ్లి లోనికి తొంగి చూసిన సమయంలో ముని నుదటి మీద ఉన్న మూడు విభూతి రేఖల్లోని కొన్ని అణువులు కెళ్లి ఆ కూపంలో పడ్డాయి. ఆ పవిత్ర అనువుల ప్రభావమే ఇది అని చెప్పారు. ఆ సమయం లోనే కుంభీపాక కూపం లో పడి ఉన్న ప్రాణి కోటి అంతా ద్వి విమానం అధిరోహించి కైలాసం చేరుకున్నారు. మంచి గణాలు అనే పేరుతో ఇప్పటికీ వారక్కడే ఉంటున్నారు. పరమేశ్వరుడు ఆ కుంభీపాక కూపాన్ని పితృదేవతలకు పనికివచ్చే ఉత్తమ తీర్థంగా మార్చారు. ఆ తీర్థం పక్కనే శివపర్వతుల మూర్తులను ప్రతిష్ఠించమని చెప్పి ఆ మూర్తులు పూజలందు కుంటారని, ఆ ప్రాంతం పితృతీర్థంగా మారిపోతుందని చెప్పాడు. యముడు చేసేదిలేక పితృలోకానికి చాలా దూరంగా మళ్లీ ఒక కొత్త కుంభీపాక నరక కూపాన్ని నిర్మించి పరిసరాలకు విభూతి ధరించిన శివభక్తులెవరూ రాకుండా కట్టడి చేశాడు. విభూతిలోని కొన్ని కణాలకే అంతటి మహత్తర శక్తి ఉందని ఈ కథ తెలుపుతోంది. అందుకే విభూతిని ధరించటం మనతో పాటు ఇతరులకు శుభాన్ని అందిస్తుంది.

ఆధ్యాత్మికం

## చెలి చిట్కా

పుదీనా ఆకులను మెత్తగానూరి ప్రతీరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుటే గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల మొటిమలు మచ్చలు తగ్గుతాయి.

# గుండె సంరక్షణలో ఈ అలవాట్లు వద్దు



✦ నిద్రపోయే సమయంలో గురక పెట్టే అలవాటు చాలామందికి ఉంటుంది. అయితే కొన్ని సందర్భాలలో ఇది హృదయ సబంధిత సమస్యలకు సంకేతం కూడా కావచ్చట. అందుకే సుదీర్ఘకాలం పాటు ఈ సమస్యతో బాధపడుతున్నట్లయితే వెంటనే సంబంధత వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరం.

✦ మూత్రం వచ్చినప్పుడు వెంటనే టాయ్‌లెట్‌కి వెళ్లకుండా ఆపుకొనే అలవాటు కొందరికి ఉంటుంది. అయితే ఇలా చేయడం వల్ల మూత్రాశయంపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా గుండె నిమిషానికి కొట్టుకునే సాధారణ స్థాయి కంటే ఎక్కువగా కొట్టుకుంటుంది. ఇది రక్తపోటు పైన ప్రభావం చూపించి, దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేసే అవకాశముంది. కాబట్టి మూత్రం వచ్చినప్పుడు ఆపుకొనే అలవాటును క్రమంగా మార్చుకోవాలి.

✦ ఎలాంటి దురలవాట్లు లేకుండా, మంచి ఆహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో కూడా కొన్ని సందర్భాల్లో గుండె సంబంధిత సమస్యలు కనిపించవచ్చు. ఈ క్రమంలో రక్తపోటులో వచ్చే హెచ్చు తగ్గులు, శరీరంలోని కొవ్వుస్థాయిలు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడం ద్వారా గుండె సమస్యల ముప్పుని ముందే పసిగట్టే అవకాశాలు ఉంటాయి. కానీ చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఉంటారు. ఆ పద్ధతి సరైంది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

✦ ఎక్కువగా ఒత్తిడికి గురైనప్పుడు లేదా బాధలో ఉన్నప్పుడు మన శరీరంలో విడుదలయ్యే కొన్ని హార్మోన్లు కూడా గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే యోగా, ప్రాణాయామం, ఇతర వ్యాయామాల ద్వారా ఒత్తిడిని తగ్గించు కోవాలి. ఒత్తిడిని కలిగించే పనులకు సంఘటనలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలి. వీటితో పాటు శరీరానికి తగిన శ్రమ కల్పించడం, అంతరాయం లేని ప్రశాంతమైన నిద్ర ఉండేలా జాగ్రత్తపడడం, పోషకాహారం తీసుకోవడం మొదలైన వాటి ద్వారా గుండె ఆరోగ్యాన్ని చక్కగా సంరక్షించుకోవచ్చు.




## ఐటిఎఫ్ ఓపెన్‌లో సెమీస్‌కు రష్మిక

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మైసూర్ ఓపెన్‌లో తెలంగాన యువ టెన్నిస్ ప్లేయర్ శ్రీవల్లి రష్మిక సెమీ ఫైల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగగిల్స్ క్వార్టర్స్‌లో రష్మిక 6-2, 6-3తో నిట్టూరు ఆకాంక్షపై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన జోరు కనపరచిన రష్మిక ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మిగిలిని మ్యాచ్‌ల్లో రియా భాటియ 0-6, 6-3, 7-5 తో స్మృతి బాసిన్‌పైన, జెస్సీ అనె 6-4, 6-0తో పూన ఇంగ్లేపైన, లక్ష్మి ప్రభ 6-4, 2-1తో ఎలెనాపై గెలిచి ముందంజ వేశారు.

# శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ







**ఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో భాగంగా శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. షార్జా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 115 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు పొదుపుగా బౌలిండగ్ చేసి లంకేయులను కట్టడి చేశారు. దీంతో శ్రీలంక బ్యాటర్లలతో చమారీ ఆటపట్టు 35 పరుగులతో టాస్ స్కోరర్‌గా నిలువగా, విష్మి గుణరత్నే 15 బంతుల్లో 8 పరుగులు, హర్షిత సమర విక్రమ 29 పరుగుల్లో 18 పరుగులు, కవిష దిల్హారి 9 బంతుల్లో 10 పరుగులు, అనుష్క సంజీవని 7 బంతుల్లో 5 పరుగులు, నిలాక్షి డిసిల్వ 11 బంతుల్లో 14 పరుగులు, అమా కాంచన 9 బంతుల్లో 10 పరుగులు చేసి ఘోరంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 2 వికెట్లు, లీగ్ క్యాస్పెరెక్ 2 వికెట్లు పడగొట్టగా, ఏడెన్ కార్సన్ 1 వికెట్ దక్కించుకుంది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ బ్యాటర్లు జార్జియా ప్లిమ్మర్ 44 బంతుల్లో 53 పరుగులు, 4 ఫోర్లుతో అర్ధ సెంచరీ చేయగా, అమేలియా కెర్ 31 బంతుల్లో 34 పరుగులుచేసి నాటౌట్‌గాను, 3ఫోర్లతో ఇరువురు చెలరేగడంతో17.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి న్యూజిలాంట్‌జట్టు విజయ తీరాకు చేరింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో సుజీ బేట్స్ 22 బంతుల్లో 17 పరుగులు చేయగా, సోఫీ డివైన్ 8 బంతుల్లో 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. దీంతో న్యూజిలాండ్ జట్టు 17.3 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 118 పరుగులు చేసి శ్రీలంకపై విజయం సాధించింది.

## రంజీ ట్రోఫీలో.. 663 పరుగులతో హిమాచల్

### తొలి ఇన్నింగ్స్‌లో భారీగా వెనుకబడిన ఉత్తరాఖండ్

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీలో హిమాచల్‌ప్రదేశ్ దూసుకుపోతోంది. ఉత్తరాఖండ్‌తో జరుతున్న మ్యాచ్‌లో హిమాచల్‌ప్రదేశ్ జట్టులోని టాప్-4 బ్యాటర్లు సెంచరీలతో కదం తొక్కారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన హిమాచల్‌ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్ల నష్టానికి 663 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హిమాచల్ బ్యాటర్లు ప్రశాంత్ చోప్రా 383 బంతుల్లో 171 పరుగులు, 19 ఫోర్లుతోను, అంకిత్ కల్సి 270 బంతుల్లో 205 పరుగులు, 20 ఫోర్లుతో డబుల్ సెంచరీలు కొట్టగా, శుభమ్ అరోరా 178 బంతుల్లో 118 పరుగులు, 17 ఫోర్లు, 1 సిక్స్‌తోను, ఏకాంత్ సేన్ 124 పరుగుల్లో 101 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో సెంచరీలు చేసిన ఈ నలుగురు బ్యాటర్లు ధన్నాధన్ బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించారు. డబుల్ సెంచరీ చేసిన అంకిత్ కల్సి తో పాటు, మయాంక్ డాగర్ 32 బంతుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో క్రీజులో ఉన్నారు. ఉత్తరాఖండ్ బౌలర్లలో మయాంక్ మిశ్రా, స్వప్నిల్ సింగ్, యువరాజ్ చౌదరి తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఉత్తరాఖండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. కెప్టెన్ రవికుమార్ సమర్థ్ 21 పరుగులు చేసి ఔట్ కాగా, అవనీశ్ సుధా 24 పరుగులు, వైభవ్ బట్ 1 పరుగుతో క్రీజ్‌లో ఉన్నారు. రవికుమార్ వికెట్ వైభవ్ అరోరాకు దక్కింది. హిమాచల్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఉత్తరాఘండ్ ఇంకా 613 పరుగులు వెనకబడి ఉంది. కాగా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందని టాప్-4 బ్యాటర్లు సెంచరీలు,డబుల్ సెంచరీలు చేశారు. రంజీ ట్రోఫీ చరిత్రలో ఇలా జరగడం ఇదే రెండోసారి మాత్రమే. 2019 ఎడిషన్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోగోవా టాప్-4 ఆగటాళ్లు సెంచరీలు చేశారు. నాడు అమోస్కర్ 160 పరుగులు, గోవెకర్ 160 పరుగులు, స్మిత్ పటేల్ 137 పరుగులతో నాటౌట్‌గా, అమిత్ వర్మ 122 పరుగులస్కోరును చేశారు. ఇప్పుడు అంతకన్నా ఎక్కువ పరుగులు చేసిన హిమాచల్‌ప్రదేశ్ బ్యాటర్లు చరిత్రలో రికార్డు క్రియేట్ చేశారు.



## మహిళల వరల్డ్ కప్ నుండి బంగ్లా ఔట్

### దక్షిణాఫ్రికా చేతిలో ఓటమితో ఇంటిదారి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్-2024 నుండి మరో జట్టు నిష్క్రమించింది, గ్రూప్-బి నుండి బాంగ్లాదేశ్ మహిళా జట్టు ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో బంగ్లాదేశ్ ఇంటిదారి పట్టింది. ఈ గ్రూప్ నుండి ఇప్పటికే స్కాట్లాండ్ ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. శోభన మోస్తరి 38 పరుగులు, నిగార్ సుల్తానా 32 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్, డెర్క్‌సెన్, మ్లాబా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్పలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా తంజిమ్ బ్రిట్స్ 42 పరుగులతో రాణించడంతో 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. అన్నెకె బెష్ 25 పరుగులతో ఒక మోస్తరు స్కోరు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టగా, రితే మ ఓనీ 1 వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో గెలుపు సాధించడంతో గ్రూప్-బి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్ర స్థానానికి చేరుకుంది. ఇదే గ్రూప్‌లోని వెస్టిండీస్, ఇంగ్లండ్ మహిళా జట్లు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

# పాక్ చేతిలో భారత్ టీమ్ ఫ్యూచర్

### న్యూజిలాండ్‌పై దాయాది గెలిస్తేనే సెమీస్‌కు

### టి20 వరల్డ్ కప్‌లో హర్మన్ టీమ్‌కు క్లిష్ట పరిస్థితి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా క్లిష్ట పరిస్థితిలో పడింది. ఈ వర్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తమ చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ తప్పనిసరిగా గెలిచి తీరాల్సి ఉంటుంది. రెండు రోజుల క్రితం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో పాక్ జట్టు నెట్ రన్ రేట్ దారుణంగా పడిపోయింది. ఇది కాస్తా టీమిండియాకు ప్లస్ పాయింట్ అయింది. సెమీ ఫైనల్స్ రేసులో భాగంగా పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియాపై ఓడిపోయి ప్రస్తుతం వరల్న కప్ పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేట్ -0.488తో నిలిచింది. ఇక చివరి మ్యాచ్ గెలిచినా కూడా పాకిస్థాన్ సెమీ ఫైనల్స్‌కు చేరడం కష్టమే. కానీ ఇదే సమయంలో భారత్ మహిళా జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తన చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ విధిగా విజయం సాధిస్తేనే ఆ అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ జట్టు తమ చివరి మ్యాచ్‌ను ఈ నెల 14వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది. న్యూజిలాండ్ జట్టుకు కూడా ఈ మ్యాచ్చే కీలకం కానుంది. ఎందుకంటే శ్రీలంకపై న్యూజిలాండ్ గెలిస్తే మొత్తం 4 పాయింట్లతో టీమిండియాను అధిగమించి టీ20 ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానాని వచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. ఇక భారత్ మహిళా జట్లు ఆదివారం నాడు జరిగిన తమ చివరి మ్యాచ్ ఆస్ట్రేలియాపై భారీ విజయం సాధిస్తే 6 పాయింట్లతో తిరిగి రెండో స్థానంలో కొనసాగుతుంది. ఇక ఓడడం వల్ల ఆస్ట్రేలియాకు వచ్చిన లాభం ఏమీ లేదు. ఇప్పటికే పాయింట్ల పట్టికలో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు పాయింట్లు పెరుగడం మినహా దాని వల్ల ఉపయోగం ఏదీ లేదు. అయితే ఇది గెలిచినా టీమిండియా సెమీ ఫైనల్స్‌కు వెళ్లడం ఖాయమని చెప్పే పరిస్థితీ లేదు. ఎందు కంటే ప్రస్తుతం జరుగుతున్న లీగ్ దశ చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా అది సెమీస్‌కు చేరే చాన్స్ లేదు. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం పాకిస్థాన్ (మైనస్) -0.488 నెట్ రన్ రేటుతో 4వ స్థానంలో ఉంది. కానీ న్యూజిలాండ్ మాత్రం తన చివరిదైన ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అది రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటి వరకూ పాయిట్ల పట్టికలో న్యూజిలాండ్ (మైనస్) -0.050 నెట్ రన్ రేటుతో మూడవ స్థానంలో ఉండగా, తాజాగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ విజయం సాధించడంతో దాని నెట్ రన్ రేట్‌ను మైనస్ నుండి ప్లస్‌లోకి భారీగా పెంచుకుంది. ప్రస్తుతం న్యూజిలాండ్ నెట్ రన్ రేట్ 0.282కు చేరి మూడో స్థానంలోనే కొనసాగుతున్నా, భారత్ నెట్ రన్ రేట్‌కు దగ్గరగా చేరుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిచినట్లయితే పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేటు ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న టీమిండియా నెటర్ రన్ రేటు కంటే పెరిగి ఆ స్థానానికి చేరుకునే ఛాన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆస్ట్రేలియాపై టీమిండియా భారీ విజయం సాధించి తన నెట్ రన్ రేటును పెంచుకోవడంతో పాటు, ఇదే సమయంలో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ తప్పనిసరిగా ఓడిపోవాల్సి ఉంది.

# ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఫండ్స్ కీలకం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** భారతదేశం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ 1963లో పార్లమెంట్ చట్టం ద్వారా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా (యుటిఐ) ఏర్పాటుతో ప్రారంభమైంది. యుటిఐ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ పర్యవేక్షణలో పని చేస్తుంది. 1978లో యుటిఐ ఆర్‌బిఐ నియంత్రణ నుంచి వేరు చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ, పరిపాలనా బాధ్యతలను చేపట్టింది. యుటిఐ ప్రారంభించిన మొదటి పథకం యూనిట్ స్కీమ్ 1964. 1988 చివరి నాటికి యుటిఐ నిర్వహణలో ఆస్తులు మొత్తం రూ.6,700 కోట్లుగా ఉన్నాయి. 1987లో ప్రభుత్వ రంగ బ్యాంకులు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు మార్కెట్‌లోకి ప్రవేశించడంతో ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్‌లు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్ యుటిఐ ఎక్స్‌టెర్నల్ మొదటి మ్యూచువల్ ఫండ్. ఇది జూన్ 1987లో స్థాపించారు. తర్వాత కాన్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్, పంజాబ్ నేషనల్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్ 1989, ఎల్ఐసి కూడా తన మ్యూచువల్ ఫండ్‌ను జూన్ 1989లో ప్రారంభించింది. జిఐసి డిసెంబర్ 1990లో ప్రారంభించింది. 1993 చివరి నాటికి మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఎయుఎం రూ.47,004 కోట్లకు పెరిగింది. 1992లో సెబి ఏర్పడడం భారతీయ సెక్యూరిటీల మార్కెట్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిగా మారింది. ఇది పెట్టుబడిదారులకు నియంత్రణ, రక్షణను అందిస్తుంది. 1993లో సెబి తన మొదటి మ్యూచువల్‌ఫండ్ నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇది ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్‌లను మార్కెట్లోకి ప్రవేశించడానికి అనుమతించింది. కొఠారి పయనీర్, తర్వాత ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌తో విలీనమైంది. ఇది జులై 1993లో నమోదు చేసిన మొదటి ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్. ఇది భారతీయ పెట్టుబడిదారులకు మరింత విభిన్నమైన మ్యూచువల్ ఫండ్ ఆఫర్‌లను అందించింది. జనవరి 2003 నాటికి పరిశ్రమలో రూ.1,21,805 కోట్ల ఎయుఎం నిర్వహించే 33 మ్యూచువల్ ఫండ్‌లున్నాయి. యుటిఐ మాత్రమే రూ.44,541 కోట్లను నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 2003లో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా చట్టం రద్దుచేశారు. యుటిఐ రెండు సంస్థలుగా విభజించారు. సెబి నిబంధనల కిందకు వచ్చిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యుటిఐ మ్యూచువల్ ఫండ్ నిర్దిష్ట అండర్ టేకింగ్‌గా మారింది. ఈ దశలో అనేక ప్రైవేట్ సెక్టార్ ఫండ్స్ విలీనం కావడంతో పరిశ్రమలో గణనీయ మైన ఏకీకరణ జరిగింది. 2008-09 ప్రపంచ ఆర్థిక సంక్షోభం పరిశ్రమను ప్రతికూలంగా ప్రభావితం చేసింది. పెట్టుబడిదారుల నష్టాలకు దారితీసింది. 2009లో సెబి ప్రవేశ భారాన్ని రద్దు చేయడం పరిశ్రమను మరింత కష్టతరం చేసింది.




## రూ.58,711 కోట్లను ఉపసంహరించుకున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, అక్టోబరు 13:** దేశీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులను క్రమంగా తగ్గించుకుంటున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల ఒత్తిళ్ల మధ్య ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. అక్టోబర్ ప్రారంభం నుంచి విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు ఏకంగా రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్లో అనిశ్చితిని పెంచాయి. దీంతో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ పట్ల అప్రమత్తతో వ్యవహరిస్తున్నారు. మరోవైపు భౌగోళిక రాజకీయ సంక్షోభం మధ్య బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర అక్టోబర్ 10 నాటికి 79 డాలర్లకు చేరింది. ఇక చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. అలా అక్టోబర్ 1 నుంచి 11 మధ్య విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీంతో పెట్టుబడుల ఉపసంహరణ ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికిచేరింది. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి.



# వాణిజ్యం


## సెకండ్ హ్యాండ్ కార్లకు పెరుగుతున్న డిమాండ్..

**ముంబై, అక్టోబరు 13:** దేశంలో కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు చిన్న నగరాల్లో ఉపయోగించిన సెకండ్ హ్యాండ్ కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ కార్లకు 100శాతం లోన్, వారంటీ, సర్వీసింగ్ వంటి సౌకర్యాలతో వస్తాయి. సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను పర్యవేక్షించే సంస్థ మోర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, భారతదేశంలో ఉపయోగించిన కార్ల మార్కెట్ దాదాపు రూ.2.64 లక్షల కోట్లుగా ఉంది. ఇది రాబోయే సంవత్సరాల్లో 16శాతం వృద్ధితో దాదాపు రూ.5.34కు చేరుకుంటుంది. హ్యుండాయ్,మారుతి సుజుకి, రెనాల్ట్ కార్లు యూజ్డ్ కార్ మార్కెట్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ మోడల్స్ అన్నీ హ్యాచ్‌బ్యాక్ కార్లు. చాలా మంది వినియోగదారులు హ్యుండాయ్ గ్రాండ్ ఐ10, మారుతి స్విఫ్ట్, బాలెనోలను కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. అయితే రెనాల్ట్ క్విడ్ కారుకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉపయోగించిన కార్ల కోసం పెరిగిన డిమాండ్ కారణంగా కొత్త కార్ల అమ్మకాలు మందగించాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఉపయోగించిన కార్ల డిమాండ్‌ను చూసి ట్రెండ్ నిపుణులు ఆశ్చర్యపోయారు. కార్స్ 24 నివేదిక ప్రకారం, ఆగ్రా, కోయంబత్తూరు, నాగ్‌పూర్, వడోదర వంటి నగరాల్లో వాడిన కార్ల డిమాండ్ గత యేడాదితో పోలిస్తే 25 శాతం పెరిగింది. కారు డాక్యుమెంట్లు, కండిషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. ఛాసిస్, ఇంజిన్ నంబర్‌లు సరిపోతున్నాయో లేదో కూడా తనిఖీ చేయండి. మీరు బీమా పత్రాలు మొదలైన వాటిని కూడా తనిఖీ చేయవచ్చు. వీలైతే కారు ఫిల్టర్‌లను కూడా తనిఖీ చేయాలి. కారు పరిస్థితిని బాగా అర్థం చేసుకోవడానికి దాని పెయింట్, కండిషన్‌ను మాత్రమే తనిఖీ చేయడమే కాదు, కారు ఇంజిన్ మొదలైన వాటిని కూడా తనిఖీ చేయాలి. కారు ఇంజిన్ తనిఖీ చాలా ముఖ్యం. దీని కోసం మీరు మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసే ముందు అది పాత కారు అని గుర్తుంచుకోవాలి. దాని ఇంజిన్‌లో కూడా సమస్యలు ఉండవచ్చు. అందుకే కొన్ని కిలోమీటర్లు డ్రైవింగ్ చేయడం ద్వారా కారును పరీక్షించడం అవసరం.




## ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 13:** ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు నియమాలలో గణనీయమైన మార్పులు చేసింది. వివిధ కార్డ్ కేటగిరీల్లో రివార్డు పాయింట్‌లు, లావాదేవీల రుసుములు, ప్రయోజనాల్లో ఈ మార్పులు ఉన్నాయి. కొత్త నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. బీమా, యుటిలిటీ బిల్లులు, ఇంధన సర్‌ఛార్జ్‌లు, కిరాణా కొనుగోళ్లపై ప్రయోజనాలను తగ్గించడమే కాకుండా విమానాశ్రయ లాంజ్‌లను ఉపయోగించడం కోసం ఖర్చు పరిమితిని కూడా ఐసిఐసిఐ బ్యాంకు రెట్టింపు చేసింది. కొత్త మార్పుల గురించి తెలియచేస్తూ ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు కష్టమర్లను మెసేజ్‌లు పంపింది. క్రెడిట్ కార్డు వినియోగానికి సంబంధించి బ్యాంకు అనేక నిబంధనలను మార్చింది. క్రెడిట్ కార్డుల ద్వారా స్కూల్, కాలేజీ ఫీజులు చెల్లించే లావాదేవీల రుసుమును కూడా పెంచింది. కొత్త నిబంధనలు బ్యాంకు క్రెడిట్ కార్డులన్నింటికీ వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, క్రెడ్, పేటిఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ చెల్లింపు యాప్‌ల ద్వారా ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డులను ఉపయోగించి పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లించినట్లయితే, ఒకశాతం లావాదేవీ రుసుము వసూలు చేస్తారు. ఈ రుసుమును నివారించాలనుకుంటే నేరుగా పాఠశాల/కళాశాల వెబ్‌సైట్‌లో, పిఒఎస్ మెషీన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. బ్యాంకు లావాదేవీల రుసుములను పెంచడమేకాకుండా అనేక ప్రయోజనాలను తొలగించింది.




## ఉద్యోగులకు కార్లు..బైక్‌లు గిఫ్టులు

**చెన్నై, అక్టోబరు 13:** చెన్నైకి చెందిన ఓ సంస్థ ఉద్యోగులకు దసరా ధమాకా దక్కింది. కంపెనీ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులకు ఆ సంస్థ యాజమాన్యం ఏకంగా కార్లు, బైకులు బహుమతిగా అందచేసింది. చెన్నైకి చెందిన టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఈ కీలక నిర్ణయాన్ని అమలు చేసింది. కంపెనీని మరింత విజయపథంలోకి నడిపించేలా ఉద్యోగులను ప్రోత్సహించేందుకు వారికి ఈ గిఫ్ట్‌లను అందించినట్లు టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ తెలిపింది. 28 మందికి కార్లు, 29మంది ఉద్యోగులకు మోటార్ సైకిళ్లు అందించింది. కార్లలో హ్యుండాయ్, టాటా, మారుతి సుజుకి, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలకు చెందినవి ఉన్నాయి. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ కన్నన్ మాట్లాడుతూ, కంపెనీని అభివృద్ధిలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ గిఫ్ట్‌లను అందించినట్లు తెలిపారు. ఉద్యోగులే తమకు విలువైన ఆస్తి అని చెప్పిన ఆయన, కంపెనీలో మొత్తం 180 మంది పని చేస్తున్నారని వెల్లడించారు. వారిలో చాలా మందికి కార్లు, బైక్ కొనుగోలు చేయాలన్న ఆశ ఉంటుందని, ఆ కల నెరవేర్చేందుకు వీటిని బహుమానంగా అందించినట్లు చెప్పారు. కంపెనీ అందించిన కార్లు, బైక్ కంటే ఇంకా మంచి వాహనం కొనుగోలు చేయాలని ఉద్యోగికి అనిపిస్తే మిగిలిన మొత్తం చెల్లించి కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కూడా ఉద్యోగులకు కల్పించినట్లు తెలిపారు. వివాహ వేడుకకు సాయం కింద రూ.50వేలు చెల్లించే వాళ్లమని, ఈ యేడాది నుంచి ఆ మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. సాధారణంగా ఏ కంపెనీ అయినా సరే పండుగలు, వార్షికోత్సవాల కానుకగా కొంత మొత్తం బోనస్ ఇస్తుంది. మరికొన్ని కంపెనీలు అయితే స్వీట్స్‌తో సరిపెట్టే స్తాయి. అయితే చెన్నైలోని ఈ సంస్థ అందరిని ఆశ్చర్యపరుస్తూ కార్లు, బైక్‌లు అందించడాన్ని చూసిన ఇతర కంపెనీల ఉద్యోగులు తమకు కూడా ఇలాంటి భారీ బహుమతులు దక్కితే బాగుండనుకుంటూ టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ నిర్ణయన్ని అభినందిస్తున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.